తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

19-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 170 పేజీలు: 10+4 వెల: 6.50


ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ఆస్ట్రేలియాలో ఇద్దరు తెలుగు యువకులు దుర్మరణం 2లో

పరీక్ష కేంద్రాల వారీగా నీట్ ఫలితాలు: సుప్రీం కోర్టు 5లో

# ఊళ్లన్నీ చెరువులే


వేలూరుపాడువద్ద వరదనీటిలో కొట్టుకుపోతున్న కారు

- భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- పెదవాగు గేట్లు ఎత్తివేయడంతో ముంపు నీటిలో గ్రామాలు
- హెలికాప్టర్ సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- వరద ముంపుతో అన్ని జిల్లాలు అతలాకుతలం
- ప.గో.లో ప్రమాదకరస్థితిలో వేలూరుపాడు మండలం
- వరదనీటిలో కొట్టుకుపోయిన కారు, రక్షించిన స్థానికులు
- మరో మూడు రోజులు భారీ వర్ష హెచ్చరికలు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు వరదముంపునకు గురయ్యాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం ఆముదాల వలసలో 44.75 మిమీలవర్షపాతం నమోదు అయ్యింది. ఏజెన్సీ ప్రాంతంలో అతిభారీగా కురుస్తున్న వర్షాలకు వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధానంగా తెలంగాణలోని అశ్వారావుపేటలోని పెదవాగుకు వరదనీరు పొటెత్తడంతో గేట్లను ఎత్తివేశారు.

మరోపక్క వాగుకు గండి పడటంతో వరదనీరు సమీప గ్రామాలను ముంచెత్తింది. కట్టమైసమ్మ ఆలయానికి సమీపంలో 30 మంది వరద నీటిలో చిక్కుకుపోవడంతో హెలికాప్టర్ సహాయంతో వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. పెద్దవాగు నీరు పశ్చిమగోదావరి జిల్లాలో రెండు మండలాలను ముంచెత్తింది. రోడ్డుపై నుంచి నీరుప్రవహించడంతో జిల్లాలోని వేలూరుపాడు వద్ద కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. కొంతదూరం కొట్టుకుపోయిన కారు చెట్లపొదల్లో ఇరుక్కోవడం గమనించిన స్థానికులు అందులో ఉన్న 5గురిని ప్రాణాలతో రక్షించారు. వేలూరుపాడులోని >>2


భారీవర్షాలకు ఏలూరు జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు

## పోలవరం పూర్తయ్యేలోగా ఎడమ కాల్వద్వారా
# ఉత్తరాంధ్రకు నీళ్లు
### - సిఎం చంద్రబాబు



**విజయవాడ, జులై 18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం పూర్తయ్యేలోపు ఎడమ కాలువ కింద ఉత్తరాంధ్రలో ఉన్న ఆయకట్టుకు నీరందించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఎట్టి పరిస్ధితుల్లో వచ్చే ఏడాది నుంచి నీళ్ల అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలని జలవనరుల శాఖను ఆదేశించినట్లు తెలిపారు. 2025 జూన్ నాటికి యుద్ధప్రాతిపదికన ఇందుకుసంబంధించిన పనులుపూర్తిచేసి ఎత్తిపోతల >>2



## పట్టాలు తప్పిన రైలు
### ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం
### నలుగురు మృతి, 20 మందికి పైగా తీవ్రగాయాలు

**లక్నో,జులై 18:** చండీగఢ్-డిబ్రూగర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో ప్రయాణీకుల్లో నలుగురు చనిపోయారు. మరో >>2

# పుంగనూరులో కాల్పులు, ఉద్రిక్తం
## ఎంపి మిధున్‌రెడ్డి వాహనాలపై దాడులు
### రైతులు, కూటమి శ్రేణులు, వైఎస్సార్సీ వర్గాల మధ్య ఘర్షణ

**పుంగనూరు,జులై 18 ప్రభాతవార్త:** రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపి ఎన్.రెడ్డెప్పను కలవడానికి రావడంతో గురువారం ఉదయం పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హఠాత్తుగా ఎంపి మిధున్‌రెడ్డి పట్టణంలోనికి రావడంతో గోబ్యాక్ మిధున్‌రెడ్డి అంటూ రైతులు, కూటమి నేతలు నిరసన తెలిపారు. మొత్తానికి మిధున్‌రెడ్డి రాకతో ప్రశాంతంగా ఉన్న పట్టణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

ఈనేపథ్యంలో మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంట్లో ఉన్నట్లు తెలియడంతో ఆందోళనాకారులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు, ఊర్లోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ దేశం నాయకులు రెడ్డెప్ప ఇంటి వద్ద నిరసన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో >>2


తగులబడిన మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనం






వేలూరుపాడువద్ద వరదనీటిలో కొట్టుకుపోయిన కారునుంచి సురక్షితంగా బయటపడిన కుటుంబ సభ్యులు

# ఊళ్లన్నీ చెరువులే

>> మేడేపల్లె, కుమ్మరిగూడెం, ఊటగింపు, అల్లూరినగర్, రామవరం గ్రామాల్లో మోకాలి లోతు నీరు ప్రవహించింది. పశ్చిమ ఏజెన్సీలో విస్తారంగా వర్షాలు కురియడంతో జిల్లలోని అనేక మండలాల్లో వరదనీరు పరవళ్లుతొక్కుతోంది. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలూరుపాడు, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలు వరద ముంపుకు గురౌతున్నాయి. జంగారెడ్డిగూడెంలోని పట్టెన్నపాలెం వద్ద జల్లేరు వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీనితో 12 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుట్టాయిగూడెం మండలం కాపవరం అటవీప్రాంతంలో గ్రామాలను వరదనీరు ముంచెత్తింది.

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని గండిపోచమ్మ ఆలయంలోకి వరదనీరు ప్రవహిస్తోంది. అమ్మవారి విగ్రహాన్ని నడుము వరకు గోదావరకి నీరు తాకింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్ వద్ద గోదావరి నది పోటెత్తింది. ప్రాజెక్ట్ వద్ద క్రమేపీ నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. ప్రాజెక్ట్ స్పిల్ ఎగువ నీటి మట్టం 28,080 మీటర్లు కాగా స్పిల్‌వే దిగువ నీటిమట్టం 18 వేల 230 మీటర్లకు చేరింది. అదేవిధంగా కాపర్ డ్యాం నీటిమట్టం 28 వేల 230 మీటర్లు కాగా 17 వేల 570 మీటర్ల ఎత్తుకు నీరు చేరింది. వరద నేపథ్యంలో రెండు లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. వర్షాల కారణంగా గోదావరి నదిలో చేరిన లక్ష క్యూసెక్కుల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి విడుదల చేశారు. దీనితో గౌతమి గోదారి నదిపాయకు అనుకుని ఉన్న లంక గ్రామాలకు వరద తాకిడి ఎక్కువగా ఉంది. ముమ్మిడి వరం పరిధిలోని పశువులంక, పల్లెవారిపాలెం. గురజాపులంక గ్రామాల భూములు కోతకు గురౌతున్నాయి.

**రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు**

అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్రలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా తెలిపారు. ఈ నెల 19న మరో అల్పపీడనం ఏర్పడుతుందన్నారు. రాయలసీమలో తేలకపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

# ఉత్తరాంధ్రకు నీళ్లు

>> పథకాల ద్వారా నీళ్లు ఇవ్వాలనేది తమ ఆలోచనని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉత్తరాంధ్రలో పర్యటించినప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లాలో పోలవరం ఎడమ కాలువ కింద ఉన్న లక్షన్నర ఎకరాల ఆయకట్టుకు వచ్చే ఏడాదికల్లా నీళ్లు అందిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ కింద ఉమ్మడి విశాఖ జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే గోదావరి కుడివైపు పట్టిసీమ ఎత్తిపోతలతో ప్రకాశం బ్యారేజికి ఏటా 80 టిఎంసిలకు పైగా నీళ్లు మళ్లిస్తున్నారు. ఎడమ కాలువ నిర్మాణం పూర్తిచేస్తే ఆ రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా 5000 క్యూసెక్కుల నీళ్లు తీసుకోవచ్చనేది యోచన. పురుషొత్తపట్నం ఎత్తిపోతలతో 2,200 టీఎంసీల నీళ్లు వినియోగించుకునేందుకు ఆస్కారం ఉంది. ఏలేరు జలాశయం నిండిన తర్వాత పూర్తిస్థాయిలో ఆ నీటిని ఉత్తరాంధ్ర ఆయకట్టుకు మళ్లించవచ్చు. కొంత పుష్కర నీళ్లు తీసుకునే సౌలభ్యమూ ఉంది. పోలవరం ప్రధాన డ్యాం నిర్మాణానికి ఇంకా ఐదేళ్ల వరకు సమయం పట్టే పరిస్థితిల్లో ముందే ప్రయోజనాలు అందుకనే ప్రణాళికలో భాగంగా ఈ కసరత్తు సాగుతోంది. ఎడమ కాలువలో నీళ్లు ప్రవహించడానికి అవసరమైన పనులేంటి, అందుకు ఎంత ఖర్చవుతుందనేది లెక్కలు తేల్చారు. ప్రస్తుత గుత్తేదారులకు మళ్లీ అవే ధరలకు అప్పగిస్తే రూ.804 కోట్లతో పనులు పూర్తవుతాయని లెక్కించారు. చివరివరకు నీటిని ప్రవహింపజేసే స్థాయిలో ఈ పనులు పూర్తవుతాయి. కొత్త గుత్తేదారులకు అప్పజెబితే రూ.1,199 కోట్లు అవుతుందని లెక్కగట్టారు. తర్వాత మిగిలిన పనులు చేస్తారు. మొత్తం ఎడమ కాలువలో పూర్తిస్థాయిలో మిగిలిన పనులు పూర్తిచేయాలంటే రూ.2,050 కోట్లు ఖర్చవుతుందని తేల్చారు. ఇప్పటికే గోదావరి ఎడమగట్టుపై పుష్కర, పురషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వాటి నుంచి గోదావరి వరద రోజుల్లో రోజుకు 4,900 క్యూసెక్కుల నీళ్లు ఎత్తిపోయొచ్చు వెంటనే పనులు చేపట్టాలన్నది ముఖ్యమంత్రి యోచన. ఈ నేపథ్యంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో వరుస సమావేశాల ఏర్పాటుచేశారు. మూడు రోజుల క్రితం అధికారులతో సమావేశమైన మంత్రి అధికారుల నివేదికతో సంతృప్తి చెందలేదు. మరింత పకడ్బందీగా ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. ఈ క్రమంలో మంత్రివర్గ భేటీకి ముందు, ఆ తర్వాత జలవనరులశాఖ అధికారులతో రామానాయుడు సమావేశమయ్యారు. ప్లాన్ ఏ, ప్లాన్ బి అనే రెండు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటితో మంత్రి దాదాపు ఏకీభవించినా మరింత సమాచారం కోరారు. ఈ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఆయన సూచనల మేరకు పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పుంగనూరులో కాల్పులు

>> ఎంపి మిధున్‌రెడ్డి వెంట వచ్చిన వైఎస్సార్సీ నాయకులు, అక్కడ గుమికూడిన కూటమి నాయకులు కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. ఈదాడులలో పలువురు రైతులకు, కూటమి నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. టీచర్స్ కాలనీలో మాజీ ఎంపి రెడ్డెప్ప ఉన్న ప్రాంతానికి పెద్దఎత్తున పోలీసు బలగాలు చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడానికి ప్రయత్నించాయి. అయితే, ఈవిషయమై రైతు నాయకులు, కూటమి నాయకులు మాట్లాడుతూ పుంగనూరుకు ఎంపి మిధున్‌రెడ్డి వస్తున్నాడని తెలిసి, గోపిశెట్టిపల్లి వద్ద నిరి ్మస్తున్న ప్రాజెక్టు బాధిత రైతులు తమకు నష్టపరిహారం కోసం ఆయనతో మాట్లాడడా నికి ప్రయత్నించామన్నారు. ఈ సమయంలో వైఎస్సార్సీ నాయకులు తమపై రాళ్ళ దాడులు చేశారన్నారు. ఈసందర్భంగా పరస్పరం దాడులు చేసుకున్న సందర్భంగా వైఎస్సార్సీ వాహనాలలో మారణాయుధాలు ఉన్నట్లు గుర్తించిన రైతులు, పార్టీ కార్యకర్తలపై తీవ్ర దాడులు ప్రారంభమయ్యాయి. తొమ్మిదిమంది వరకు రైతులు కూటమి నాయకులు దాడులకు గురయ్యారు. ఈవిషయాలపై పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ అసలే నాయకులపై ఆగ్రహంగాఉన్న పుంగనూరులోనికి ఎటువంటి నోటీసు లేకుండా పుంగనూరులోని రావడం వల్లనే ఈ ఉద్రిక్తత ఏర్పడిందని వివరించారు. రైతులు, కూటమి నాయకులు, ప్రజలు వందలాదిగా రెడ్డప్ప ఇంటిని చుట్టుముట్టడంతో లోపల ఉన్న మిధున్ రెడ్డి, ఆయన అనుచరులకు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోయింది.

ఇరువర్గాల మధ్య జరిగిన దాడులలో పదికిపైగా వాహనాలుధ్వంసమయ్యాయి. మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనం తగులబ డింది. ఈ నేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి గన్‌మెన్ రెండు రౌండ్లు గాలి లోకి కాల్పులు జరిపారు. మిధున్‌రెడ్డిపై ఆగ్రహంతో రగిలిపోతున్న వారి సంఖ్య పెరిగిపోవడంతో వందలాదిగా చేరుకున్న ఆందోళనాకారులను అదుపుచేయలేకపోలీసులు కూడా చేతులెత్తేశారు. మాజీ ఎంపి ఇంటి నుంచి ఎంపి మిధున్‌రెడ్డి బయటకు వెళ్లడం అసాధ్యం అనుకుంటున్న తరుణంలో జిల్లా కేంద్రం నుంచి హుటాహుటిన అడిషనల్ ఎస్పీ ఆరీఫుల్లా తన బలగంతో రంగంలోనికి దిగారు. ఆయన మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంటిలో ఉన్న ఎంపి మిధున్‌రెడ్డిని సురక్షితంగా తన వాహనంలో తరలించారు.



వేలూరుపాడు ప్రాంతంలో వరద నీటిలో మునిగిన గ్రామాలు

# ఏలూరు జిల్లాలో భారీగా వరదలు

## ప్రమాదకర స్థితిలో పెదవాగు

## 15 గ్రామాలకు రాకపోకలు బంద్

## వాగులో చిక్కుకున్న స్కూల్ వ్యాన్, కారు

**ప్రభాతవార్త జులై 18: వేలేరుపాడు, ఏలూరు, కుక్కునూరు:** భారీ వర్షాలతో ఏలూరు జిల్లాలో లోతట్టు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. తెలంగాణ సరిహద్దులోని కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల్లో వాగులు పొంగి కరకట్టలు తెగిపోతున్నాయి. పెద్దవాగు ప్రమాదకర పరిస్థితికి చేరింది. వాగు గట్టు తెగిపోవడంతో దాదాపు 10 గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. అల్లూరి నగర్ వద్ద ఇండికా కారు కొట్టుకుపోయింది ఇందులో ప్రయాణిస్తున్న రామారావు, లింగవరపు జ్యోతి, జి. సాయికుమారి, ఆమె కుమారులు కుందన్‌కుమార్, జగదీష్‌కుమార్ సురక్షితంగా గట్టుకు చేరారు. దీంతో ఈ కుటుంబం ఊపిరితీసుకుంది. బుట్టాయిగూడెం వద్ద వాగుల్లో స్కూల్ బస్సు వరద నీటిలో చిక్కుకుపోయింది గ్రామస్తులు వారిని సురక్షితంగా గట్టుకు చేర్చారు. గుబ్బల మంగమ్మ గుడివద్ద పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నందున భక్తులు రావద్దని ఎమ్మెల్యే బాలరాజు విజ్ఞప్తి చేసారు. మేడిపల్లి, గుమ్మడిపల్లి ప్రాంతాల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా వరదనీరు పెరుగుతోంది. తమ్మిలేరు పొంగి ప్రవహించడంతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తమ్మిలేరును పర్యవేక్షించారు. పోలవరం వద్ద వరదనీరు పోటెత్తడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు వద్ద ఎగువ నుంచి వరద నీరు చేరడంతో ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఎగువ నీటి మట్టం 28.80కి చేరింది. ఎగువ కాఫర్ డ్యాం వద్ద 28.230 మీటర్లు ఉండగా దిగువ కాఫర్ డ్యాంవద్ద 17.570 మీటర్లుకు పెరిగింది. వరద పెరగడంతో సముద్రంలోకి 2లక్షల పైగా క్యూసెక్కుల నీరును దిగువకు వదిలారు.

# మార్కాపురం పోలీస్‌స్టేషన్ రిమాండ్ ఖైదీ పరార్

**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్టణం నుండి అనంతపురం తీసుకుకెళుతున్న రిమాండ్ ఖైదీ మార్కాపురం రైల్వే స్టేషన్‌లో తప్పించుకొని పరారయ్యాడు. రైలు ఆగి ఉన్న సమయంలో పోలీసుల కళ్లుకప్పి ఖైదీ పరార్ కావడంతో పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విశాఖపట్టణం నుండి ఓ కేసు విషయంలో రిమాండ్ ఖైదీని అనంతపురం తీసుకెళుతుండగా గురువారం ఉదయం జరిగింది. గుత్తి మండలం పి.కొత్తపల్లికి చెందిన ఖైదీ నరేష్ పలుకేసుల్లో నిందితుడిగా రిమా ండ్‌లో ఉన్నాడు. గంజాయి రవాణాను యథేచ్ఛగా సాగిస్తూ పోలీసుకేసులో చిక్కి కటకటాల్లోకి వెళ్లాడు మార్గ మధ్యంలో మార్కాపురం రైల్వే స్టేషన్‌లో రిమా ండ్ ఖైదీ పరార్‌కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రకాశంజిల్లా పోలీసులతో పాటు గుత్తి పోలీసులను కూడా అప్రమత్తం చేశారు. పరార్ అయిన నరేష్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738022
2nd Prize Rs.7000/- 29242
3rd Prize Rs.3500/-
03263 11354 27316 31384 54876
57507 60172 72000 87219 94572
4th Prize Rs.200/-
2688 4007 4169 4579 6363
6455 8402 8469 9052 9549
5th Prize Rs.100/-
0364 0469 1030 1424 1608
2936 2998 3005 4717 4759
6th Prize Rs.50/-
0288 2801 4228 6088 7194 9037
0591 2823 4322 6091 7409 9076
0665 2846 4336 6246 7551 9087
0736 2947 4370 6317 7700 9113
0741 3099 4388 6323 7723 9441
1050 3216 4402 6326 8138 9442
1178 3284 4456 6339 8162 9479
1508 3330 4787 6434 8201 9646
1538 3402 4877 6552 8221 9678
1590 3444 4940 6558 8270 9721
1686 3508 4981 6588 8378 9790
1700 3556 5026 6809 8412 9793
1817 3841 5129 6845 8546 9884
1838 3898 5496 7093 8649 9887
2249 3946 5598 7114 8659 9911
2335 3955 5825 7160 8805
2412 4152 5969 7164 8854

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 269038
2nd Prize Rs.7000/- 34089
3rd Prize Rs.3500/-
06253 11491 17301 20303 21420
24180 26202 35720 60626 80071
4th Prize Rs.200/-
1335 2361 3576 4212 6266
6375 6952 7978 8469 8871
5th Prize Rs.100/-
0564 3105 3174 3367 4553
6162 7279 7914 8785 8981
6th Prize Rs.50/-
0007 0955 2733 4538 6148 8156
0101 1090 2783 4650 6176 8193
0133 1163 2894 4784 6409 8585
0187 1180 2952 4851 6467 8934
0200 1243 3359 4939 6480 8952
0223 1306 3386 4950 6539 8976
0338 1638 3387 5010 6587 9021
0435 1718 3436 5135 6649 9405
0464 1776 3624 5192 6729 9440
0466 1924 3669 5213 6826 9729
0569 1981 3942 5215 6918 9827
0682 2222 4007 5274 7319 9848
0728 2595 4146 5310 7337 9966
0742 2619 4318 5411 7370 9975
0779 2663 4361 5718 7429 9978
0895 2667 4409 5979 7561
0920 2669 4532 6065 7643

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 526319
2nd Prize Rs.7000/- 68432
3rd Prize Rs.3500/-
11456 29941 45009 69583 81955
82907 87392 94680 98160 98687
4th Prize Rs.200/-
0283 0927 2152 3852 4170
5849 6238 7732 8982 9954
5th Prize Rs.100/-
0498 3316 3946 4932 5067
6409 7840 7987 9147 9979
6th Prize Rs.50/-
0136 2014 3386 4668 6763 8869
0195 2032 3477 4831 7212 8965
0333 2121 3611 4941 7229 9148
0726 2156 3780 5078 7441 9150
0880 2271 3813 5106 7857 9179
0899 2369 3880 5286 7900 9200
0905 2443 3936 5331 7998 9215
1141 2572 3945 5630 8020 9353
1288 2651 3954 5759 8080 9360
1352 2727 3963 5965 8106 9446
1520 2814 4019 6146 8313 9517
1620 2835 4157 6148 8458 9767
1636 2879 4338 6194 8468 9812
1650 2989 4381 6251 8528 9927
1766 3163 4465 6331 8593 9983
1811 3249 4522 6376 8695
1914 3289 4559 6544 8768

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 942401
2nd Prize Rs.7000/- 58944
3rd Prize Rs.3500/-
12335 27325 28855 34648 63498
73028 76350 88608 89905 91297
4th Prize Rs.200/-
0364 0955 2199 2616 3475
3506 3762 4764 6046 8035
5th Prize Rs.100/-
1181 2078 4048 5606 6432
6657 6970 7135 8808 9459
6th Prize Rs.50/-
0112 2178 3787 5132 6790 8512
0233 2191 3831 5362 6799 8549
0282 2329 3922 5376 6963 8832
0324 2553 3971 5409 7013 8852
0451 2624 4139 5434 7052 8868
0464 2665 4149 5552 7368 8937
0510 2673 4297 5568 7484 8967
0653 2718 4306 5579 7540 9033
0684 2953 4332 5665 7545 9369
1043 2975 4387 5750 7692 9422
1052 3062 4480 6088 7832 9708
1098 3099 4625 6108 7908 9724
1243 3172 4773 6404 8134 9777
1319 3230 4793 6419 8435 9780
1561 3347 4807 6472 8438 9875
1998 3387 4860 6678 8464
2021 3476 5019 6763 8501

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738415
2nd Prize Rs.7000/- 00144
3rd Prize Rs.3500/-
08354 22334 30036 37127 39948
45881 48053 51348 82751 84875
4th Prize Rs.200/-
0495 1114 2225 2328 4394
4830 5765 6457 6875 9255
5th Prize Rs.100/-
0435 1938 3224 4271 6458
6754 7076 7099 7943 8684
6th Prize Rs.50/-
0014 1085 3483 5431 7059 8529
0136 1104 3487 5441 7072 8580
0176 1153 3567 5454 7108 8673
0235 1287 3615 5551 7151 8727
0242 1424 3663 5558 7179 8771
0250 1682 3791 5679 7509 8772
0296 1699 3950 5753 7559 8785
0411 1754 4024 5842 7676 8975
0473 1773 4135 6288 7822 8995
0561 1990 4468 6303 7906 9234
0641 2082 4502 6314 7963 9266
0656 2672 4555 6361 8045 9417
0659 2741 4630 6572 8054 9551
0674 3098 4693 6621 8221 9940
0949 3102 4842 6642 8248 9944
1017 3242 5189 6830 8255
1051 3311 5313 6858 8428

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 453243
2nd Prize Rs.7000/- 44841
3rd Prize Rs.3500/-
07947 17922 34799 49415 50110
50865 65981 67994 80229 91290
4th Prize Rs.200/-
1533 3231 3494 5068 5232
5443 5575 5811 7584 9114
5th Prize Rs.100/-
0045 0251 1601 3925 4519
6251 6566 7336 7856 9822
6th Prize Rs.50/-
0062 1515 3755 5118 6583 8148
0149 1540 3774 5144 6658 8232
0228 1631 3809 5230 6793 8299
0274 1676 3902 5255 6879 8593
0347 1801 4036 5390 6935 8730
0428 1803 4133 5412 6944 8754
0430 1963 4149 5417 7088 8894
0545 2304 4171 5592 7172 8986
0643 2368 4286 5736 7244 9185
0705 2384 4367 5801 7309 9358
0798 2393 4385 5912 7372 9544
0925 2527 4427 6003 7693 9701
0983 2586 4554 6259 7708 9784
1133 2643 4655 6285 7735 9885
1219 2716 4692 6293 7903 9939
1333 3313 4853 6315 8039
1337 3471 4944 6332 8075

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 218517
2nd Prize Rs.7000/- 75281
3rd Prize Rs.3500/-
29144 31208 31474 42843 53336
64277 64903 75723 86389 97351
4th Prize Rs.200/-
0599 1778 3753 5804 5813
6403 7200 8003 8029 8864
5th Prize Rs.100/-
0413 0537 0777 2040 7774
8577 8632 9005 9333 9821
6th Prize Rs.50/-
0156 1387 3280 4720 6671 8316
0192 1714 3305 4769 6701 8338
0252 1765 3308 4819 6763 8351
0300 1859 3498 5105 6892 8366
0647 2295 3667 5211 7227 8396
0762 2306 3697 5224 7273 8706
0833 2578 3732 5302 7507 8711
0897 2595 3825 5498 7609 9041
0949 2749 3845 5521 7656 9145
1113 2778 3875 5921 7838 9479
1125 2858 3983 5948 8078 9631
1173 2898 4086 6005 8152 9658
1190 3003 4311 6021 8181 9748
1222 3069 4315 6274 8209 9873
1269 3089 4410 6297 8218 9889
1317 3108 4580 6352 8224
1363 3149 4694 6569 8233

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 417115
2nd Prize Rs.7000/- 85147
3rd Prize Rs.3500/-
17728 28220 28545 39894 41334
52485 63489 74877 85942 96477
4th Prize Rs.200/-
0239 0845 1607 1700 2709
3272 5703 8651 8807 9985
5th Prize Rs.100/-
0494 1511 3053 4228 4736
5385 6881 7839 7988 8386
6th Prize Rs.50/-
0053 2249 3483 4846 6327 8604
0084 2334 3522 4935 6403 8669
0098 2379 3576 5058 6414 8881
0113 2386 3586 5094 6424 8977
0495 2475 3670 5107 6428 9151
0500 2682 3699 5299 6537 9175
0786 2703 3712 5314 6538 9211
1007 2711 3816 5416 6588 9218
1239 2795 3953 5504 6714 9239
1324 2797 3956 5621 6723 9471
1328 2812 4146 5645 7018 9589
1422 2840 4225 5935 7108 9715
1453 2875 4421 5944 7303 9790
1527 3036 4442 5989 7829 9795
1596 3095 4667 6011 8275 9888
1850 3106 4751 6256 8486
2158 3336 4771 6316 8566

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 328342
2nd Prize Rs.7000/- 46306
3rd Prize Rs.3500/-
36643 38575 50613 59814 69718
74893 76818 84580 84985 90303
4th Prize Rs.200/-
0748 1917 3626 3645 4158
4324 4863 6383 7200 8505
5th Prize Rs.100/-
0417 0672 2489 3373 4494
5403 7191 8064 8750 9598
6th Prize Rs.50/-
0003 2148 3419 5557 7249 8283
0204 2252 3499 5914 7322 8370
0223 2277 3515 5939 7325 8398
0562 2288 3675 5943 7338 8794
0604 2543 3859 5991 7509 9048
0866 2571 4249 6100 7654 9194
1133 2626 4529 6238 7701 9243
1296 2637 4833 6279 7716 9272
1446 2661 4887 6463 7722 9346
1505 2742 4920 6682 7728 9395
1648 2897 5064 6723 7744 9427
1708 2975 5102 6763 7860 9827
1814 3064 5188 6779 7880 9924
1871 3153 5241 6813 8045 9941
2043 3260 5274 6838 8197 9997
2057 3274 5422 7231 8214
2145 3302 5495 7233 8237

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 751638
2nd Prize Rs.7000/- 64459
3rd Prize Rs.3500/-
03213 18409 26882 39039 45306
48186 53959 57661 89317 98794
4th Prize Rs.200/-
0286 0746 1007 1311 1874
4344 4720 5374 6060 7564
5th Prize Rs.100/-
0993 1464 3140 5176 6608
7793 8013 9006 9384 9966
6th Prize Rs.50/-
0139 1672 3573 5311 6592 7882
0547 1820 3658 5465 6631 7914
0658 1962 3706 5491 6770 8057
0858 2044 3731 5495 6837 8270
0872 2098 3942 5633 6919 8609
0887 2291 3995 5734 6920 8867
0951 2466 4036 5852 7059 8986
0974 2601 4238 5887 7153 9022
1102 2636 4472 5894 7292 9093
1130 2647 4489 5957 7430 9294
1147 3129 4568 5976 7572 9385
1236 3171 4590 5993 7625 9466
1244 3172 4970 6025 7652 9642
1255 3380 5101 6150 7707 9650
1467 3458 5217 6444 7721 9907
1528 3535 5294 6460 7821
1567 3552 5295 6474 7827

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:18/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 262740
2nd Prize Rs.1000000/- 866979
3rd Prize Rs.7000/- 33107
4th Prize Rs.3500/-
00593 08381 09054 17458 19206
40742 52666 52826 71067 75372
5th Prize Rs.200/-
1232 1515 1682 1874 2400
3558 4455 4594 5036 5966
6th Prize Rs.100/-
2821 2998 3677 3861 3875
4476 6168 6562 7362 7642
7th Prize Rs.50/-
069 108 260 348 470
534 630 710 886 943
8st Prize Rs.100000/- 262740
9st Prize Rs. 50000/- 62740
10st Prize Rs. 30000/- 2740
11st Prize Rs. 1000/- 740
12st Prize Rs. 100/- 40
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 250651
2nd Prize Rs.1000000/- 443241
3rd Prize Rs.7000/- 01647
4th Prize Rs.3500/-
16040 17240 27068 34566 39038
47429 51468 60989 62716 81950
5th Prize Rs.200/-
0495 0685 0994 2218 3988
4045 4632 4954 5232 6733
6th Prize Rs.100/-
1181 3248 3960 4234 6146
6174 8684 8780 8839 9348
7th Prize Rs.50/-
037 182 219 302 443
563 658 769 865 987
8st Prize Rs.100000/- 250651
9st Prize Rs. 50000/- 50651
10st Prize Rs. 30000/- 0651
11st Prize Rs. 1000/- 651
12st Prize Rs. 100/- 51
13st Prize Rs. 10/- 1

# ఆస్ట్రేలియాలో ఇద్దరు తెలుగు యువకులు దుర్మరణం



**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** అందమైన అనుభూతిని పంచే అనువైన జలపాత ప్రదేశాలు ఆస్ట్రేలియాలో పర్యాటకులను మరింత కనువిందు చేస్తుంటాయి. అందమైన ప్రదేశాలను తిలకించడమే కాకుండా వాటిలో మునగాలన్న ప్రయత్నం చేస్తూ ఎంతో మంది బలౌతున్నారు. కొండల నుండి జాలువారే జలపాతాలు ఆస్వాదిస్తుంటే ఓ తీయటి మధురానుభూతి కలుగుతుంది. ఆస్ట్రేలియా దేశంలోని క్రీన్‌ల్యాండ్ ప్రాంతంలో జరిగిన ఘోర విషాద సంఘటన ఇద్దరు తెలుగు యువకులను బలితీసుకుంది. జలపాతాన్ని ఆస్వాదిస్తునే ముగ్గురు యువకులు జలపాతంలోకి దిగారు. ఒకరిని రక్షించబోయి ఒకరు ఇద్దరు మృత్యువాత పడగా మరొక స్నేహితుడు కొన ఊపిరితో ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. ఇద్దరు తెలుగు యువకులు మృత్యువాత సంఘటన విషాదచాయలోకి నెట్టివేసింది. ఇద్దరు యువకులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారిగా ఆస్ట్రేలియా గుర్తించింది. సెలవుదినం కావడంతో ఆస్ట్రేలియాలో ఉన్న క్రీన్‌ల్యా ండ్ తిలకించ వెళ్లి ఆ ఇద్దరు యువకులు మృత్యువాతకు గురైనారు. మృతి చెందిన వారిలో కందుకూరికి చెందిన చైతన్య(35) గుంటూరులో బిటెక్ పూర్తి చేసి ఎంఎస్ కోసం ఆస్ట్రేలియాకువెళ్లారు. చదువు పూర్తి అయిన తరువాత వృత్తిరీత్యా అక్కడే స్థిరపడ్డారు. గుంటూరుకు చెందిన యువతిని వివాహమాడిన చైతన్య అక్కడే ఉద్యోగం చూస్తూ స్థిరపడిపోయారు. చైతన్యతో పాటు బాపట్ల జిల్లాకు చెందిన సూర్యతేజ జలపాతంలో దిగి ప్రమాదంలో చిక్కుకోవడంతో అతనిని కాపాడే ప్రయత్నంలో చైతన్యతో పాటు ఇద్దరు మునిగి కొట్టుకుపోయారు. పోలీసులు హెలికాప్టర్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ దుర్ఘటన వివరాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

# పట్టాలు తప్పిన రైలు

>> 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం23 కోచ్‌లలో 21 కోచ్‌లు పట్టాలనుంచి తప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. వీటిలో ఐదు ఎసి కోచ్‌లు ఒక జనరల్ కంపార్టుమెంట్, ప్యాంట్రీకార్‌కూడా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈప్రమాదం సంభవించింది. ప్రమాదానికి గలకారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో ఇదే రూటులో వెళుతున్న 11 రైళ్లను బదలాయించారు. రెండు రైళ్లను రద్దుచేసారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలలోని చండీగఢ్, డిబ్రూగర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గం.ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా దాదాపు 20మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగర్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వేస్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలి పారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అలాగే ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రత్యేకమొబైల్ నంబర్లు కూడా ఇచ్చారు. గోండా, లక్నో, మరియాని, సిమాల్‌గురి, టిన్సుకియా, దిబ్రూఘర్ ప్రాంతాల్లో ఈ సహాయ కేంద్రాల్లో నిరంతరం సమాచారం అందిస్తుంటారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. గోండా గోరక్‌పూర్ ప్యాసింజర్ రైలును రద్దుచేసారు. గోండా గోరక్‌పూర్ రెండో ప్యాసింజర్‌సర్వీసు కూడా రద్దయింది. న్యూఢిల్లీ వైశాలి ఎక్స్‌ప్రెస్, సప్త్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, హైరా ఖాగోడామ్‌బాగ్ ఎక్స్‌ప్రెస్, రక్సౌల్ ఆనంద్ విహార్ సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్, దర్భంగా న్యూఢిల్లీ బీహార్ సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్, గోరక్‌పూర్ భటిండా గోరక్‌దామ్ ఎక్స్‌ప్రెస్, కటిహార్ అమృత్‌సర్ ఆమ్రపాలి ఎక్స్‌ప్రెస్, జయానగర్ అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్, రక్సౌల్ ఆనంద్ విహార్ టెర్మినల్ సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్, గౌహతి జమ్ము తావి అమర్‌నాథ్ ఎక్స్‌ప్రెస్‌ల రూట్లను మార్చి నడిపించారు. ఈ ప్రమాదం కారణంగా ఈరూటులో రైళ్లరాకపోకల్లో విపరీత జాప్యం నెలకొంది. ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు.

మృతుల కుటుంబాలకు పదిలక్షల రూపాయలు, తీవ్రస్థాయి గాయాలయిన వారికి 2.5 లక్షలు, స్వల్పగాయాలపాలయినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 19-07-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా. 7.42
మూల రా. 2.54
వర్జ్యం రా. 11.14-12.48, 2) రా. 1.21-2.55
దు. ఉ. 8.27-9.19, 2) మ. 12.48-1.40
శుభసమయం : ఉ. 9.15-10.05,
సా. 6.00-6.45
రాహుకాలం - ఉ. 10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలుగుతాయి.

**వృషభం :** మానసిక ప్రశాంతత పొందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**తుల :** రుణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది.

**మకరం:** నూతన పరిచయాలు కలుగుతాయి. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**మీనం :** పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సాగునీటి పనులపై జలవనరుల శాఖ దృష్టి

## మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** సాగునీటి అత్యవసర పనులపై జలవనరుల శాఖ దృష్టి సారించిందని ఏపీ జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు తెలిపారు.గత ప్రభుత్వ రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చిచిందన్నారు.ఐదేళ్లగా జగన్ ప్రభుత్వం అనేక నిర్వహణ పనులనూ నిర్లక్ష్యం చేసింది. ఏ ప్రాజెక్టులోనూ గేట్లకు గ్రీజు కూడా పూయని పరిస్థితులు ఉన్నాయి. మంత్రి డాక్టర్ నిమ్మల మీడియాతో మాట్లాడుతూ పట్టిసీమ పథకాన్ని గత ప్రభుత్వం మూలన పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం పట్టిసీమ ద్వారానే డెల్టాకు మంచినీరు.సాగునీరు అందిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు సంబంధించి పనులు ముమ్మరం చేసే దిశలో చర్యలు జరుగుతున్నాయన్నారు.ఇందుకు సంబంధించి విదేశీనిపుణుల నివేదిక రావాల్సి ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో వర్షాలు పెరిగి వరదలు రాకముందే, కాలువలకు నీళ్లు వదలక ముందే అత్యవసర పనులు చేయాలని నిర్ణయించారు.అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినప్పుడు ఉన్న అధికారులు ఎవరు,పింఛా ప్రాజెక్టు నిండిపోయి అన్నమయ్యకు అంచనాకు మించి వరద వస్తుంటే ఎందుకు చూస్తూ కూర్చున్నారు. ప్రవాహం ఎప్పుడు వస్తుందో, డ్యాం గేట్లు ఎప్పుడు ఎత్తాలో అధికారులకు తెలుసు కదా, డ్యాం కింద ఇసుక నిల్వలు ఉన్నాయని, పొక్లెయిన్లు, వాహనాలు ఉన్నాయని తెలియదా, గేట్లు ఎత్తకపోవడం వల్ల రెండు ఊళ్లు కొట్టుకుపోయాయి 30 మందికి పైగా చనిపోయారు. బాధ్యతాయుతమైన అధికారులు ఇలా ఉంటే ఎలా అని అనే దిశలో ఆలోచన చేసామన్నారు.జలవనరుల శాఖను ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రకాశం బ్యారేజీకి అది బ్యాలెన్సింగ్ జలాశయం. మొత్తం 45 టీఎంసీల పూర్తిస్థాయి నిల్వఉండాల్సిన ప్రాజెక్టులో 0.5 టీఎంసీలే ఉన్నాయి. రాజకీయాల కోసం నీళ్లను ఇలా ఇష్టమొచ్చినట్లు వాడేయడం తప్పు కాదా, మంచి నీటికి నీళ్లు దాచుకోకుండా ఇలా ఎమ్మెల్యేలు చెప్పారని నీళ్లు ఇచ్చేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. వర్షాలు లేకపోవడం వల్ల పులిచింతల ఖాళీ అయిందని అధికారులు సమాధానం చెప్పారు. పట్టిసీమను ఉపయోగించుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అని మంత్రి రామానాయుడు నిలదీశారు. చంద్రబాబు అప్పట్లో ముందుచూపుతో పట్టిసీమ నిర్మించినందున ఇప్పుడు కృష్ణా డెల్టాకు మంచినీళ్లు ఇవ్వగలుగుతున్నామని, లేకపోతే ఎంత దారుణ పరిస్థితులు ఉండేవని ఆయన అధికారులను ప్రశ్నించారు. పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోవడం తదితర అంశాలపై అధికారులకు కీలకాదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.సాగునీటి వ్యవస్థను గాడిలో పెడతామని,పెండింగ్ ప్రాజెక్టులను సీఎం చంద్రబాబుతో చర్చించిన తరువాత ఒక క్రమపద్ధతిలో ఉపయుక్తంలోకి తీసుకుని వస్తామన్నారు.

# ఇంజినీరింగ్ కనీస ఫీజు రూ.3వేలు పెంపు

**విజయవాడ.జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:**ఇంజినీరింగ్ కళాశాలలకు కనీస ఫీజును ప్రభుత్వం రూ.43 వేలకు పెంచింది. గత ప్రభుత్వంలో ఫీజులు తగ్గించడంపై యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ గతేడాది జూన్‌లో సిఫారసు చేసిన ఫీజులను అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. కనీస ఫీజు రూ.45 వేలు ఇవ్వాలని యాజమాన్యాలు కోరగా రూ.43 వేలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ నెల 7న కనీస ఫీజు రూ.40 వేలుగా నిర్ణయిస్తూ మొదట ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారమే కౌన్సెలింగ్‌లో కళాశాలల ఫీజులను పెట్టారు. సీట్లు కేటాయించడానికి ఒక రోజు ముందు ప్రభుత్వం కనీసం ఫీజును రూ.43 వేలు చేసేందుకు అంగీకరించడంతో కౌన్సెలింగ్‌లో ఫీజులను ఈ మార్పు చేశారు. సీట్లు పొందిన అభ్యర్థులకు ఇచ్చిన లేఖల్లో కనీస ఫీజు రూ.43 వేలుగా ప్రభుత్వం పేర్కొంది.

# ఎఎన్‌యు ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ గంగాధర్‌రావు నియామకం



**ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయం, జూలై 18,ప్రభాతవార్త** : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి నూతన ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కంచర్ల గంగాధరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ మేరకు గురువారం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ జీవో ఆర్‌టి నెంబర్ 122 విడుదల చేశారు.తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ప్రొఫెసర్ గంగాధరరావు ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్‌గా విధులు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేసిననేపథ్యంలో ప్రభుత్వం వారి స్థానాల్లో తాత్కాలికంగా పలువురు సీనియర్ ప్రొఫెసర్లను ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్లుగా నియమించింది.ఈ క్రమంలో ఏఎన్యూలో సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న గంగాధర్‌రావు ఇక్కడ నియమితులయ్యారు. నూతన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగాధరరావు 1964లో జన్మించారు.1990నవంబర్ 9వ తేదిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని చేపట్టారు.2011లో ఆయన "ఎనాలసిస్ అండ్ గేమ్ థీరటికల్ అప్రోచ్ ఆఫ్ టిసిపి ఎస్‌వై ఎన్ ఫ్లూడింగ్ ఫర్ వెబ్ సర్వర్స్" అనే అంశంపై పిహెచ్‌డి పొందారు.

క్లౌడ్ కంప్యూటింగ్, కంప్యూటర్ నెట్‌వర్క్స్,సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్,మిషన్ లెర్నింగ్ వంటి అంశాలపై ఆయన విరివిగా పరిశోధనలు చేశారు.ఇప్పటికే 10మంది ఆయన నుంచి పరిశోధన డిగ్రీలను పొందగా మరో 12మంది పిహెచ్‌డిలు చేస్తున్నారు.అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలోనే శనగల ప్రమీల డిగ్రీ కళాశాల నుంచి బెస్ట్ స్టూడెంట్‌గా అవార్డును పొందారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ

## - చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తే కఠినచర్యలు :హోంమంత్రి అనిత



హోంమంత్రి వంగలపూడి అనిత

**సచివాలయం,జూలై 18,ప్రభాతవార్త** : ప్రజలు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించకుండా సంయమనం పాటించాలని హోంమంత్రి వంగలపూడి అనిత వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు (లా అండ్ అర్డర్) ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని,అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి అన్నారని హోంమంత్రి అనిత తెలిపారు. క్రిమినల్స్‌ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణనలోనికి తీసుకునే ప్రసక్తే లేదని,శాంతి భద్రతల పరిరక్షణకోసం కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం లేకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తున్నామని,ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.మహిళా, శిశు సంక్షేమ,విద్యా,పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్‌కు కమిటిని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారాలకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి అనిత తెలిపారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రాక్షస పాలన కొనసాగుతోంది

## - వినుకొండలో పార్టీ యువజన నాయకుడి హత్య కిరాతకం
## - వైఎస్సార్సీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త** రాష్ట్రంలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని అధికారంలోకి వచ్చిన రోజు నుండే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. పుంగనూరులో మాజీ పార్లమెంటు సభ్యుడు రెడ్డప్పను పరామర్శించడానికి పార్లమెంటు సభ్యుడు మిధున్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లగా ఎంపీ, మాజీ ఎంపీలపై టీడీపీ మూకలు దాడి చేయడం హేయమైన చర్యన్నారు. వినుకొండలో పట్టపగలే రోడ్డు మీద వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు రషీద్‌ను అతి కిరాతకంగా చంపడం దారుణమన్నారు. వై ఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రోజూ అనేక దాడులు జరుగుతున్నాయని రాష్ట్రంలో శాంతి భద్రతలు కనబడటం లేదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వై.విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు.

# మండపేటలో భారీవర్షం - విద్యార్థులు, ఉద్యోగుల అవస్థలు

**కోనసీమ జిల్లా బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** మండపేటలో గురువారం ఎడతెరిపి లేని వాన కురిసింది. ఈ భారీవర్షంకు లోతట్టు ప్రాంతాలు, వీధులు జలమయం అయ్యాయి. ముఖ్యంగా గాంధీనగర్, పార్థసారథి నగర్, బిక్కిన అమ్మన్న నగర్, వాటర్ వర్క్స్ ఏరియా, కొండయ్య బిటు, రైతుబజార్, సైదనిపేటలోని కొన్ని వీధులు వర్షంతో నిండిపోయాయి. డ్రైన్లో నీరు వెళ్లకపోవడంతో మురుగునీరు పొంగి రోడ్‌లు, హైవేలపై ప్రవహించింది. చెత్తాచెదారాలు, ప్లాస్టిక్ కవర్లు అడ్డుపడి నీరు కదల్లేదు. ఇక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరిగ్గా స్కూల్‌కు వెళ్లే సమయంలో జోరున వర్షం కురిసింది. పిల్లలు, వారి తల్లిదండ్రులు వర్షంలో తడిసి ముద్దవుతూ పాఠశాలలకు వెళ్లిన పరిస్థితి కనిపించింది. ఇక ఉద్యోగులు, రోజు వారీ కూలీ పనులకు వెళ్లే వారు సైతం వర్షం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొద్దిగా వర్షం తెరిపి ఇచ్చినప్పటికీ గురు, శుక్ర వారాల్లో మండపేటకు భారీ వర్షాలు ముంచెత్తే అవకాశం ఉంటుందని వాతావరణ నిపుణులు

# ఇక శ్రీవాణి బ్రేక్ దర్శనాలు పరిమితం !

## - ఆఫ్‌లైన్‌లో ఐదునెలలుగా జారీచేసిన అపరిమితానికి కోత
## - 22నుండి ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా, సంతృప్తికరంగా దర్శనం చేసుకునేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ దాతలైన భక్తులకు కల్పించిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు ఇకపై పరిమితంగానే జారీచేయనుంది. రోజువారీగా ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే జారీచేసి ఇందులో రేణిగుంట విమానాశ్రయంలో 100 టిక్కెట్లు, తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో కౌంటర్లవద్ద మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన 900 టిక్కెట్లు మాత్రమే జారీ చేయనున్నారు. ఈ పరిమితం గత ఐదునెలల తరువాత యథాథథంగా అమలు చేసేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. ప్రతిరోజూ కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని 90వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. వీరిలో ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ ,ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఇలా శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు భక్తులు పొందుతున్నారు. వీటిలో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు కోసం డబ్బున్న ధనవంతులు 10వేల రూపాయలు విరాళాల రూపంలో, 500 రూపాయలు బ్రేక్ దర్శనం టిక్కెట్ కోసం ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో చెల్లిస్తారు. అయితే గత మార్చినెలలో ఎన్నికల కోడ్ అమలుకావడంతో ,రాజ్యాంగపరిధిలోని ప్రముఖల , ప్రజాప్రతినిధులసిఫార్సు లేఖలపై ఎలాంటి విఐపి బ్రేక్ దర్శనాలు, దర్శనాలు జారీచేయబడలేదు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతితో శ్రీవాణి ట్రస్ట్‌బ్రేక్ దర్శనాలను రోజుకు కేటాయించే వెయ్యి టిక్కెట్లను అపరిమితంగా ఎంతమంది వచ్చినా రోజువారీగా 2వేల టిక్కెట్లు వరకు ప్రముఖులకు జారీచేశారు. గత ఐదునెలలుగా ఈ విధానం అమలైంది. డబ్బున్న ధనవంతులు తిరుమలకు చేరుకుని తమకు ఇష్టమైన సమయంలో శ్రీవాణి బ్రేక్ టిక్కట్లు పొంది శ్రీవారిని దర్శనం చేసుకుంటూ వచ్చారు. రోజుకు సరాసరి 2,500వేల నుండి 3వేల వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు జారీచేసి భక్తులు దర్శనం చేసుకున్నారు. ఇప్పుడు తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులసంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటం, సర్వదర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచిఉండటం, విఐపి బ్రేక్ దర్శనాల సమయం పెరుగుతుండటం వంటి కారణాలతో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్లుకోత వేయాలని భావించారు. ఇదివరకు అపరిమితంగా జారీ చేస్తూ వచ్చిన శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లను 22వతేదీ సోమవారం నుండి పరిమితంగా ఆఫ్‌లైన్‌లో రోజుకు తిరుమలలోని జెఇఒ కార్యాలయం, రేణిగుంట విమానాశ్రయంలో మాత్రమే వెయ్యి జారీచేస్తారు. ఈ టిక్కెట్లను కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో అందుబాటులో ఉన్న వరకు భక్తులు పొందే వీలుకలుగుతుంది. ఇక ఆన్‌లైన్‌లో రోజుకు 500 టిక్కెట్లు శ్రీవాణి మూడు నెలలముందుగానే జారీచేస్తున్న విషయం విదితమే. ఇప్పుడు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలను 22వతేదీ నుండి రోజుకు తిరుమలలో 900 టిక్కెట్లు మాత్రమే జారీచేస్తారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు ఆరంభం



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలు వేడుకగా ఆరంభమయ్యాయి. మూడురోజులు జరిగే ఈ పవిత్రోత్సవాల్లో తొలిరోజు గురువారం పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మ, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో సుగంధద్రవ్యాలతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం పవిత్రప్రతిష్టచేశారు. ఉత్సవాల్లో తెలిసీ తెలియక అర్చకులు, అధికారులు, భక్తులవల్ల జరిగిన దోషాల నివారణకు, ఆలయ పవిత్రతకు ఈ ఉత్సవాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణవర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# తిరుమలకొండపై కుళ్లిన కూరగాయలు, నాసిరకం ఆహారపదార్థాలు

## - బాలాజీభవన్ హోటల్ వంటగది మూసివేత



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** నాసిరకం ఆహారం...నాణ్యత లేని కూరగాయలు, పరిశుభ్రత పాటించిన హోటళ్ళు...ఇదీ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై జరుగుతున్న వ్యాపారుల అక్రమాలు. వరుసగా వీటిపై భక్తుల నుండి టిటిడి అధికారులకు ఈమెయిల్ ఫిర్యాదులు రావడంతో ఏకంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, ఫుడ్‌సేఫ్టీ విభాగం ఎఫ్‌ఎస్‌డి డైరెక్టర్ పూర్ణచంద్రరావుతో కలసి తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలోని బాలాజీ భవన్ హోటల్‌ను గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హోటల్‌లో తయారుచేస్తున్న ఆహారపదార్థాలు, ముడిసరుకుల నిల్వ, బంగాళాదుంపలు, కాలీఫ్లవర్, కొన్ని కిరాణా సామాగ్రితో సహా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు.ఈ హోటల్‌లో భోజనం చేసిన భక్తులు అస్వస్థతకు గురయ్యారని, యాత్రికుల నుండి ఫిర్యాదు రావడంతో వెంటనే హోటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. నాణ్యత, శుభ్రత పాటించడంలేదని అపరిశుభ్రత మధ్య హోటల్ నిర్వహిస్తున్నారని ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తులకు తిరుమలలోని హోటల్ యాజమాన్యం రుచికరమైన ,శుభ్రతతో కూడిన ఆహారపదార్థాలు అందించాలని, తినుబండారాల తయారీలో నిబంధనలు పాటించాలన్నారు. ఈ హోటల్‌లో పూర్తిగా ఆహారభద్రతా నిబంధనలు పాటించడంలేదని గుర్తించామన్నారు. కుళ్ళిన కూరగాయలు, ముందురోజు వండిన ఆహారం, పలుమార్లు ఉపయోగించిన వంటనూనె.ఎఫ్‌ఎస్‌డి అధికారుల నిబందనలకు విరుద్ధంగా ఉండటం గమనించారు. తదుపరి హోటల్ వంటగదిని మూసివేసినట్లు ఇఒ తెలిపారు. తిరుమలలో భద్రత నియమాలు పాటించేలా చూడటానికి 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్'ను ప్రారంభించారు. ఈ ప్రత్యేకమైన వాహనం ఆహారం, తాగునీటిని పరీక్షించేందుకు ల్యాబ్‌ను కలిగిఉంది. ఈ తనిఖీల్లో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారిణి విజయలక్ష్మి, ఎఇఒ రెవెన్యూ నారాయణచౌదరి, తిరుపతి జిల్లా ఫుడ్‌కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్‌జిల్లా ఫుడ్ కంట్రోలర్ గౌస్ మొహియుద్దీన్, పశ్చిమ గోదావరి జిల్లా ఫుడ్‌కంట్రోలర్ శ్రీనివాసరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ పాల్గొన్నారు.

# స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

## - రాష్ట్రానికి అన్ని విధాలా సాయం :కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేసి,అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని కేంద్రరోడ్లు, జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. రాష్ట్రానికి అన్ని విధాలా కేంద్రం సాయం అందిస్తుందని, రోడ్ల అభివృద్ధికి సహకారం ఇస్తామన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు గడ్కరీ తెలిపారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కేంద్రమంత్రి వెంట బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# శ్రీవారి ఆశీస్సులందుకున్నా

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్నీ మంచిపనులే

## - తెలంగాణ ప్రజాప్రతినిధులు



**తిరుమల,జులై 18ప్రభాత వార్తప్రతినిధి:** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరిన్ని సంక్షేమ పథకాలు, హామీల అమలు జరుగుతాయని ఎం ఎల్ సిలు అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా ఎంఎల్‌సి ప్రభాకర్‌రావు, మహీందర్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి చెరువుల స్థిరీకరణ ముఖ్యం

## ఐదేళ్లుగా ఒక్క రూపాయి వెచ్చించలేదా? తెలుగుగంగ సమీక్షల్లో ఎమ్మెల్యే



ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయక ప్రధాన ప్రాంతం ఉమ్మడి చిత్తూరుజిల్లాల్లో అత్యధిక పాడిపంటలు పండించేప్రాంతాలు. ఇక్కడ ఏటా రైతులు ంరెండుమూడు పంటలు పండిస్తున్నారు. ఇక్కడ వ్యవసాయం చెరువులు, బోర్ల మీద ఆధారపడి సాగుతుందని కాబట్టి రైతుల సంక్షేమానికి చెరువులను స్థిరికరణ చేయటం ఎంతో ముఖ్యమని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, తెలుగు గంగ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో అధికారులు అందించిన నివేదికలను పరిశీలించిన శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఐదేళ్ళుగా ఒక్కరూపాయి వెచ్చించలేదా? అని ప్రశ్నించారు. లేదు అని అధికారులు వివరించారు. అంతేకాక మీడియం ఇరిగేషన్ కు సంబంధించిన ంరెండు ప్రాజెక్టులకు సంబంధించి చేసిన పనులకు బిల్లులుచెల్లించకపోవటంతో కాంట్రాక్టర్లు పనులు ఆపేశారని అధికారులు వివరించారు. దాంతో శాసనసభ్యుడు అవాక్కయ్యారు. ఇంత దారుణమా? అని ఆవేదన వ్యక్తం చేసారు.ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించి స్థాయిని ప్రశ్నించారు.ఇక మల్లిమడుగు రిజర్వాయర్ పనులకు సంబంధించి వివరాలు అడిగారు. శ్రీకాళహస్తిని సస్యశ్యామలం చేయటానికి సంబంధించిన వాలగల మంద ప్రాజెక్టుకు సంబంధించి రూ.1.5కోట్లుతో పను చేపట్టారని రూ.50లక్షలు పనులు చేసారని అయితే చెల్లింపుల్లేక పోవవటంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారన్నారు. ఇక తొండమనాడు చెరువుకు సంబంధించి రూ.3కోట్లతో పనులు చేపట్టారన్నారు. రెండు సంవత్సరాలుగా చెల్లింపుల్లేకపోవటంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారన్నారు. రూ.1.5 కోట్లు బిల్లులు రావాల్సి ఉందని ఇఇ మదన గోపాల్ వివరించారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని స్వర్ణముఖి ఆనకట్ట వద్ద అభివృద్ధికి సంబంధించి గతంలో జపాన్ నిధులతో రూ.43కోట్లతో ఆధునీకరణకు టెండర్లు పిలిచి ఖరారు చేసారని ఇఇ మదనగోపాల్ ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు.అయితే ఎన్నికల తరువాత ప్రభుత్వం మారటంతో కాంట్రాక్టర్ జాప్యం చేసారని వివరించారు. ప్రస్తుతం పనులు చేపట్టటానికి కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని వివరించారు. మెగా సంస్థ చేపట్టిన మేర్లపాక లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి శాసనసభ్యుడు ప్రశ్నించగా రూ.260కోట్ల పనులు వివిధ దశల్లో ఉందని డిఇఇ విజయకుమార్ వివరించారు.

వార్త

పని చేయడం అలవాటైతే ఆ తరువాత అది లేకుండా ఉండడం కష్టమవుతుంది. ఈ ప్రపంచంలో ప్రతి విషయం పనిమీదే ఆధారపడి ఉంటుంది.

-థామస్ ఫుల్లర్

# భయపెడుతున్న వీధికుక్కలు!

వీధి కుక్కలు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఎప్పుడు, ఎక్కడ, ఎవరిమీద దాడి చేస్తాయోఊహాకందని పరిస్థితులు నెలకొన్నాయి. గత నాలుగైదు నెలలుగా దేశవ్యాప్తంగానూ, ప్రధానంగా తెలంగాణలో ఈ కుక్కలదాడులు పెరిగిపోతున్నా నియంత్రించాల్సిన అధికారగణం సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. చివరకు ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకున్నా పరిస్థితి మెరుగుపడడం లేదు. గత ఏడునెలల్లో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పదిహేను మందికిపైగా కుక్కల దాడుల్లో మరణించారు. ఇది యేడాది యేడాదికి కుక్కకాటు కేసులు పెరిగిపోతున్నాయి. 2022లో 19వేలకుపైగా కేసులు నమోదుకాగా 2023లో 26వేలకుపైగా చేరుకున్నట్లు ఈ యేడాది జరుగుతున్న సంఘటనలు పరిస్థితులను పరిశీలిస్తే అది ముప్ఫైవేలకు దాటినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. తాజాగా హైదరాబాద్ శివారులోని జవహర్‌నగర్‌లో వీధికుక్కలు ఒకబాలుడిపై దాడిచేసి చంపిన సంఘటనపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం అధికారులను ఆదేశించారు. మరోపక్క బుధవారమే హుజురాబాద్ పట్టణంలో సాయంత్రం నుంచి రాత్రివరకు వీధికుక్కలు చేసిన దాడిలో దాదాపు ఇరవైఐదు మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కుక్కకాట్లు పెరిగిపోతున్నాయి. శ్రీకాకుళం జిల్లా జి.సింగడాం మండలంలో మంచంపై నిద్రిస్తున్న ఒకటిన్నర సంవత్సర పసిపాపను గొంతుపట్టుకొని ఈడ్చికెళ్లి హతమార్చాయి. అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న ఒక గ్రామంలో పట్టపగలు అందరు చూస్తుండగానే కుక్కలు నాలుగేళ్ల బాలుడిని పొట్టన పెట్టుకున్నాయి. రెక్కాడితేకానీ డొక్కాడని దంపతులు ఇద్దరు కూలిపనికోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. ఎవరూ అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరాఅడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. ప్రాణాలు పోయాయి. చిత్తూరు జిల్లాలో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం దాటికి ఒకే రోజు నలభైమందికిపైగా క్షతగాత్రులయ్యారు. దేశవ్యాప్తంగా 2023లో ఇరవైయేడు లక్షల కుక్కకాట్లు నమోదైనట్లు కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నివేదిక వెల్లడించింది. గతయేడాది తెలంగాణలో లక్ష, ఆంధ్రప్రదేశ్‌లో లక్షాఎనభై తొమ్మిదివేలు కుక్కకాట్లు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్‌లో ఈయేడాది తొలి మూడున్నర నెలల్లోనే తొమ్మిదివేల మందికిపైగా శునకాల పంటిగాట్లకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా కుక్కకాటు వల్ల సంక్రమించే రేబీస్‌వ్యాధి వల్ల యేటా దాదాపు యాభై తొమ్మిదివేల మంది ప్రాణాలు కోల్పోతుండగా అందులో ముప్ఫైఆరు శాతంపైగా భారతీయులే ఉన్నారు. కుక్క కాటుకు గురైన సందర్భంలో సరైన వైద్యం అందక మరికొన్ని ప్రాంతాల్లో యాంటిరేబీస్ టీకాలు లేక నాటువైద్యాన్ని ఆశ్రయించి ఎందరో అభాగ్యులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. భారతదేశం నుంచి ఈ రేబీస్ వ్యాధిని 2030నాటికి పూర్తిగా నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగానిర్ణయించింది. కానీ ఆమేరకు నిధులు కేటాయించకపోవడం చర్యలు చేపట్టకపోవడంతో లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు కన్పించడంలేదు. మరొకపక్క కుక్కలకు శస్త్రచికిత్స ద్వారాపెంపుదలను నియంత్రించాలని లక్ష్యంగా కొంత మేరకు చర్యలు చేపడుతున్నా చాలావరకు రికార్డులకే పరిమితమవుతున్నాయన్న విమర్శలను కొట్టివేయలేం. జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలనుపట్టి దూరంగా వదిలివచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. రేబీస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒకమిధ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయలు వ్యయంచేసికొన్నట్లు చెప్తున్నా మందులు మాత్రం అందుబాటులో లేవు. అలాగే కుక్కల సంఖ్యపెరిగిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు కూడా నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. టీకాల ధరల విషయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయితీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడం అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రధానంగా సీజన్ మారినప్పుడు కొత్తనీరు వచ్చినప్పుడు కుక్కలకువ్యాధులుప్రబలిపోతున్నాయి. అంతేకాదు కుక్కల నియంత్రణకు సంబంధించి స్థానికసంస్థల కార్యాలయాలకు స్పష్టమైన నిబంధనలు ఏమీలేవని చెప్పొచ్చు. ఉన్నా కాలంచెల్లిన వాటిని ఏమాత్రం అమలుచేయడంలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలు త్రికరణశుద్ధిగా అమలుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నం జరగాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. ప్రధానంగా కుక్కకాటుకుగురైన వారికి తక్షణ వైద్యసహాయం అందించే ఏర్పాటుచేయాలి. రేబీస్ చికిత్సకు అవసరమైన అన్నిమందులు మండల కేంద్రాల్లోని ఆస్పత్రుల్లోఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాట్లు, తద్వారా వచ్చే రేబీస్ వ్యాధితో పాటు మరెన్నో వ్యాధులు ఎందరినో కబళించకతప్పదు.

యాచించడం నేర్పకూడదు. జీవించడం నేర్పాలి. పరులపై ఆధారపడ్డం నేర్పొద్దు. సొంత కాళ్లపై నిలబడ్డం నేర్పాలి.



మహాత్మాగాంధీ

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

# పల్లె ప్రగతితోనే అభివృద్ధి భారత్

వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు దేశ జనాభాలో సగంమందికి ఉపాధికల్పించే వ్యవసాయం, పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం ఆక్వా రంగాల రైతులకు వచ్చే బడ్జెట్లో కేంద్రఆర్థిక మంత్రి తగు ప్రోత్సాహకం కల్పించి ఆదుకోవాలి. ఐ.టి రంగంలో ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకుని మన యువత అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచి తమను తాము పోషించుకుంటూ కుటుంబాలను ఆదుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకి ఎంతో తోడ్పడుతున్నారు. సేద్యం, అనుబంధరంగాలను కేంద్రం ప్రోత్సహిస్తే, వంటనూనెలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం ఉత్పత్తిలో మన అన్నదాతలు అగ్రగాములుగా నిలిచి ఎగుమతులకు తోడ్పడి, 2047 నాటికి అభివృద్ధి భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాకారం చేస్తారని పాలకులు గుర్తించి ఆ దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి.



పతకమూరు దామోదర్ ప్రసాద్
సీనియర్ జర్నలిస్టు

భారత సేద్యపురంగం అనేక సమస్యలతో సతమతమవుతూ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశానికి స్వాతంత్ర్యం లభించి వందేళ్ల పూర్తయ్యే 2047 నాటికి అభివృద్ధి భారత్‌గా మార్చాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అయితే భారత్‌నూ అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలంటే పల్లె ప్రజల జీవితాలలో గణనీయమైన మార్పులు తేవడానికి, వారి ఆదాయాలు పెంచడానికి రహదారులు, కమ్యూనికేషన్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం విధానపరమైన చర్యలు చేపట్టవలసి ఉంది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా తమ ప్రాంతాల నిర్దిష్ట భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచడం ఉపాధి కల్పన, విద్య తదితర రంగాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఇటీవల మూడు నెలలపాటు విస్తృత ప్రచారం తర్వాత మెజారిటీ తగ్గినా తెలుగుదేశం, జెడియు వంటి మిత్రపక్షాల సహకారంతో నరేంద్రమోడీ మూడవ సారి ప్రధానిగా, ఎన్డీయే ప్రభుత్వం కొత్త ఢిల్లీలో కొలువుదీరింది. ఇప్పటివరకు వాణిజ్య పారిశ్రామిక వర్గాలు, నగరాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులు, బిసిలు, మైనారిటీలు దూరమైన వాస్తవాన్ని ఆలస్యంగా గుర్తించింది. 142కోట్ల దేశజనాభాలో ఇప్పటికీ 80 కోట్లకుపైగా ప్రజలు పల్లెల్లో సేద్యం దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భారత్ ఆత్మ పల్లెల్లో ఉందని, పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని జాతిపిత మహాత్మాగాంధీ దశాబ్దాల క్రితమే సూచించారు. అందువల్ల మన పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరచి గ్రామసీమల ప్రగతికి ప్రణాళికబద్ధ విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం అవసరం. గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుపడటం అటుంచితే ఎదుగూబొదుగూ లేని స్థితిలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 80 కోట్లకుపైగాప్రజలు సేద్యం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారి ఆదాయాలు వస్తుసేవల వినియోగాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాలి. గత వేసవి నుండి ఇప్పటివరకు వాతావరణ పెనుమార్పుల వల్ల తీవ్ర వడగాల్పులు, తాగుసాగు నీటి కొరతతో ప్రజలు తల్లడిల్లారు. అందుకే ఆహార పదార్థాల ధరలుపెరిగి టోకుధరల సూచీ గత 15 నెలల్లో ఎన్నడూ లేనంతగా పైపైకిపోయి ద్రవ్యోల్బణం పెరిగింది. ఆహార పదార్థాలు వస్తువులు ఉత్పత్తి స్థానం నుండి వినియోగదార్లకు చేరేవరకు వివిధ స్థాయిలలో వచ్చే ఖర్చులు లాభాల ఆధారంగా ఈ ఆహార ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తారు. ఇటీవల కూరగాయల ధరలు 30 నుండి 50 శాతం వరకూ పెరిగాయి. కేజి బీన్స్ ధర రూ.100కి పెరగడం గమనార్హం. 10 కేజీల బరువు ఉండే పొట్టేలు, గొర్రె హైదరాబాద్ వంటి నగరాలలో రూ.25వేలు పలుకుతోంది. మే నెలలో వీచిన వడగాల్పుల వల్ల కూరగాయల ద్రవ్యోల్బణం రేటుగత 9నెలల్లో ఎన్నడూ లేనంతగా 32.4 శాతం అత్యధికస్థాయికి పెరిగింది. పండ్ల ధరలు ఆరు నెలల్లో గరిష్టంగా 8.5 శాతానికి పెరిగాయి. రిజర్వుబ్యాంకు నిర్దేశించిన నాలుగు శాతానికి మించి చిల్లరద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉంది. టోకు ధరల సూచీ ఉత్పత్తివ్యయాల పెరుగుదలను సూచిస్తోంది. ఈ వివరాలను పరిశీలిస్తే కొన్నేళ్లక్రితం వరకూ జీవనాడికి తోడ్పడిన సేద్యం ఇంకెంతమాత్రం లాభసాటిగా లేకపోగా అన్నదాతలు పెట్టిన సాగుఖర్చులు కూడా రావడం లేదని స్పష్టం అవుతోంది. అది కనీస జీవనానికి



కూడా చాలదు. పల్లెల్లో ఉపాధిలేక వేరే మార్గం లేక పట్టణాలు, నగరాలలో నిర్మాణ తదితర రంగాలలో రోజువారి కూలీకి వెళ్లిన వారు అక్కడ పనుల్లేక మళ్లీ పల్లెబాట పట్టి కూలీపనులకు వెళుతున్నారు. శ్రామికుల తాకిడి పెరిగినా వారి జీవనానికి గ్రామీణ రంగమే ఆలంబన. మరోపక్క రైతాంగం కూడా పెరిగిన కూలీ రేట్లను భరించే స్థితిలో లేదు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరలు, ట్రాక్టర్ బాడుగలు, ఎరువులు, పురుగుమందుల ధరలు సాగుఖర్చు తడిసిమోపెడై అన్నదాతలకు భారమైనా వేరే దారిలేక సాగురంగంలో కొనసాగక తప్పడం లేదు. ఇది పల్లె ప్రజల వస్తువుల కొనుగోలు, వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రైవేట్ వినియోగం, గిరాకీ పెరిగితేనే దేశ ఆర్థికవ్యవస్థ మెరుగవుతుంది. పల్లెల్లో వినియోగం, చేసే ఖర్చులు తగ్గడం వల్ల అది జాతీయ వినియోగం, గిరాకీలపై తీవ్రప్రభావం చూపుతోంది. దేశంలో నిరుద్యోగం, పాక్షిక నిరుద్యోగం పెరుగుతున్నది. రాజకీయ పార్టీలు, నాయకులు ఏ కొందరోతప్ప ఎన్నికల వేళ తాము ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన మొక్కుబడి హామీలను అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేపట్టి అమలు చేయడం లేదు. ఆహార రంగంలో మనదేశం స్వయం సమృద్ధి సాధించడానికి అన్నదాతలు ఆరుగాలం శ్రమించి ఇబ్బడిముబ్బడిగా పంటలు పండిస్తున్నా వారి ఆర్థిక స్థాయి జీవన ప్రమాణాలు మాత్రం నానాటికీ క్షీణిస్తున్నాయి. కేంద్ర పాలకుల ఆలోచనా పరిధి కనీస మద్దతు ధర స్థాయిని దాటడం లేదు. పంటల సాగులో రాబడులు బాగా తగ్గడమేకాక, వాతావరణంలో సంభవించే ఒడిదుడుకులు, ప్రతికూల ప్రభావాల వల్ల అన్నదాతలు తరచూ పంటనష్టాలు ఎదుర్కోక తప్పడం లేదు. దేశంలో రైతుల ఆదాయాన్ని 2021 కల్లా రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ సహ కమలం పార్టీ నేతలు2015 నుండి ఊదరగొడుతూనే ఉన్నా ఆచరణలో చేసిందిశూన్యం. అందువల్లనే కడుపు మండిన అన్నదాతలు తరచూ దేశ రాజధాని ఢిల్లీ నగర శివార్లలో పంటలకు గిట్టుబాటు కనీస మద్దతు ధర కోసం ఆందోళనలకు దిగాల్సివస్తోంది. మార్కెట్ రైతులకు అనుకూలంగా లేదు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేద్యం అనుకూల విధానాలతో రైతాంగాన్ని ఆదుకోవడం అవసరం. అయితే వినియోగదారుల ధరల సూచీలు పెరగకుండా చూస్తున్న ప్రభుత్వం కొన్ని ఆహార పదార్థాల దిగుమతులకు అనుమతించి దేశంలో రైతులు పండించిన పంటలకు తగిన ధరలు రాకుండా చేస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. విదేశాలలో మన మిర్చికి మంచి గిరాకీ ఉన్నా, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశంఉన్నా ఎగుమతులపై ఆంక్షలు విధించడం వల్ల సాగుకు భారీగా ఖర్చు చేసిన వేలాది మంది రైతులు సరుకు అమ్ముకోలేక అష్టకష్టాలు పడుతున్నారు. భారత ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి, పంటల బీమా వంటి పథకాలు రూపొందించినా వాటి వల్ల రైతులకు అందేసాయం తక్కువే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 200వరకూ ఇలాంటి పథకాలు ప్రకటించినా అవి 15శాతం అన్నదాతలకు కూడా అందడం లేదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల 23న 2024-25 బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. తాజా ఆర్థిక సర్వేకు అనుగుణంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి, అన్నదాతలను గట్టెక్కించడానికి, వారికి ప్రయోజనం కలిగించే పథకాలను ప్రకటించి అమలు చేయాలి. మనదేశంలో ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనకు 1960-70 దశకాలలో అమలు చేసిన హరిత విప్లవపథకం ఉత్తరాదిలో పంజాబ్, హర్యానా, పశ్చిమ యూపికే పరిమితం. దేశంలో ఎక్కువ సాగు వర్షాధారమే. గత యేడాది దేశంలో చాలా ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు నెలకొని రైతులు వేలకోట్ల పంట నష్టపోయారు. గత రబీ సీజన్‌లోపంటలు నష్టపోయిన రైతులకు తెలుగు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు బీమా గానీ, పరిహారం గానీ చెల్లించలేదు. వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు దేశ జనాభాలో సగంమందికి ఉపాధికల్పించే వ్యవసాయం, పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం ఆక్వా రంగాల రైతులకు వచ్చే బడ్జెట్లో కేంద్రఆర్థిక మంత్రి తగు ప్రోత్సాహకం కల్పించి ఆదుకోవాలి. ఐ.టి రంగంలో ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకుని మన యువత అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచి తమను తాము పోషించుకుంటూ కుటుంబాలను ఆదుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకి ఎంతో తోడ్పడుతున్నారు. సేద్యం, అనుబంధరంగాలను కేంద్రం ప్రోత్సహిస్తే, వంటనూనెలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం ఉత్పత్తిలో మన అన్నదాతలు అగ్రగాములుగా నిలిచి ఎగుమతులకు తోడ్పడి, 2047నాటికి అభివృద్ధి భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాకారంచేస్తారని పాలకులు గుర్తించి ఆ దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి. ●

# మహిళా జనాభా తగ్గితే సమాజానికి ప్రమాదమే!

అడపా నాగదుర్గారావు

అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో మహిళల సంఖ్య తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తుంది. జనాభాకు సంబంధించి రానురాను లింగనిష్పత్తిలో వస్తున్న వ్యత్యాసం ప్రమాదఘంటికలు మోగిస్తుంది. గత దశాబ్దకాలంపైగా అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వివాహం కాని బ్రహ్మచారుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గడంపై జనాభాలో చైతన్యంరాకపోతే భవిష్యత్‌లో వివాహ వ్యవస్థేకాదు సామాజిక సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఆడపిల్ల పుడితే సహించలేని తత్వంతో భ్రూణహత్యలకు పాల్పడటం, ఒకే బిడ్డ విధానానికి తల్లిదండ్రులు మొగ్గుచూపడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో బిడ్డలు కనడంపై ఆచితూచి ముందుకువెళ్లడం లాంటి కారణాలు అమ్మాయిల కొరతకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఏవయస్సులో జరగాల్సిన ముచ్చట ఆ వయస్సులో జరగాలి అని గతంలో పెద్దలు పిల్లలు పెళ్లీడుకు వచ్చిన సమయంలో చెప్పిన మాట. కానీ ప్రస్తుత తరుణంలో అనేక దేశాల్లో పెళ్లి వయస్సు మూడు పదుల నుండి నాలుగు పదులు దాటుతున్నా అమ్మాయిల కొరతతో పెళ్లి కాని ప్రసాదుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. ప్రపంచంలోని అత్యధిక జనాభా గల చైనా లాంటి దేశంలో అమ్మాయిలు లేకపోవడంతో 30మిలియన్ల మంది బ్రహ్మచారులుగా మిగిలిపోయినట్లు 2021 మే 14న ఆ దేశ జనాభా లెక్కలు విడుదల సందర్భంగా ప్రకటించారు. సగటున ఈ దేశంలో 111 మంది పురుషులు ఉంటే కేవలం వంద మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చైనాలో తల్లిదండ్రులు ఒకే బిడ్డ విధానాన్ని అనుసరించడం, అబ్బాయిలనే ఇష్టపడే తీరు కారణంగా ఆడబిడ్డల సంఖ్య అక్కడ గణనీయంగా తగ్గుతుంది. ఆ దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడపిల్లల పట్ల విముఖత కారణంగా విపరీత పరిణామాలు జరుగుతున్నాయనే వార్తలు వెలువడుతున్నాయి. ఆడపిల్లల కొరతతో ఇతర దేశాల నుండి బాలికలను అక్రమరవాణా చేయడం, పొరుగు దేశాల నుండి అమ్మాయిలను కొనుగోలు చేసే పరిస్థితి దాపురించింది. మనదేశంలో కూడా ఆడపిల్లల పట్ల కొన్ని వర్గాల్లో ఉన్న అహేతుకమైన భావనతో నేడు లింగ నిష్పత్తిలో యువతులసంఖ్య తగ్గిపోవడానికి కారణమవుతుంది. ఒక అంచనాప్రకారం వెయ్యిమంది యువకులుంటే కేవలం 928 మంది మాత్రమే యువతులున్నారు. గుజరాత్‌లో బలమైన పటేళ్ల సామాజిక వర్గంలో ముఖ్యంగా పటేళ్లవర్గంలో స్త్రీ, పురుష నిష్పత్తిలో వ్యత్యాసం అనేక సమస్యలను సృష్టిస్తుంది. గతంలో సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు, శాఖలు అంటూ చెప్పుకొచ్చే ఆయా సామాజికవర్గాల వారు అన్నిటిని బ్రేక్ చేసి అబ్బాయిలకు అమ్మాయిలు దొరికితే చాలు పెళ్లి చేద్దాం అనే పరిస్థితికి వచ్చారు. అమ్మాయిల కొరతతో ఎదురవుతున్న పరిస్థితులపై సమాజంలో మార్పు రావలసిన అవసరం ఉంది. భ్రూణహత్యలను అరికట్టడంతోపాటు తల్లిదండ్రుల్లో అవగాహన రావాల్సిన అవసరం ఉంది. ఒకే బిడ్డ చాలు అనేభావన వీడాల్సిన అవసరం ఉంది. పరిస్థితుల్లో మార్పు రాకపోతే ప్రపంచవ్యాప్తంగా లింగనిష్పత్తిలో వచ్చే వ్యత్యాసం కారణంగా ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గి దుష్ఫలితాలు తలెత్తే అవకాశాలున్నాయి. ●

# ప్రజావాక్కు



## భద్రతా వైఫల్యం

**అత్యంత** శక్తివంతమైన దేశంగా గణతికెక్కిన అమెరికాలో మరోసారిడొల్లతనం బయటపడింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. ఈ దాడి ఖండించదగినది. ఇది ముమ్మాటికి వారిలో భద్రతా వైఫల్యాలుగా చెప్పవచ్చు. గతంలో అమెరికాలో కాల్పులలో అధ్యక్షులే ప్రాణాలు కోల్పోయారు. అయినా అమెరికా భద్రతావ్యవస్థలో మార్పురాలేదు. నాడు సెప్టెంబర్ 11న జరిగిన ఉగ్రదాడిలో ట్విన్ టవర్స్ ధ్వంసం అయ్యాయి. అప్పటి నుండి ఇప్పటివరకు అమెరికా లాంటి గొప్ప దేశంలో భద్రతడొల్లతనం కనిపిస్తోంది. మనదేశంలో విఐపిలను సామాన్యులను భద్రతా పేరుతోఅవమానించే అమెరికా. ఇప్పుడు తమదేశ పౌరుడే జరిపిన ఈ దాడిని ఎలా సమర్థిస్తుంది. ప్రపంచానికి తమ శక్తిని ఎలా ప్రకటిస్తుంది. ఇకనైనాఅమెరికా భద్రతావ్యవస్థలో మార్పులుజరగాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## వలసల కార్మికుల పట్ల అలసత్వం తగదు

**మనదేశంలో** వలస కార్మికులకు రేషన్ కార్డులు మంజూరులోప్రభుత్వాలు ఉదాసీనత వహిస్తున్నాయి. ఫలితంగా పొట్ట చేతపట్టుకుని బతుకుతెరువు కోసంఊరుగాని ఊరు, పట్నం కాని పట్టణానికి వెళ్లి పనులు చేసుకునే కూలీలకు వెళ్లిన చోటఒక్కోసారి అతివృష్టివల్లనో, ప్రకృతి వైపరీత్యాల వల్లనో పనులకు అంతరాయం ఏర్పడితే వారికి పస్తులే గతి. అన్నమోరామచంద్రా అని ఆకలితోఅల్లాడిపోవాల్సిందే. ఎనిమిది కోట్ల మంది వలస కార్మికులున్నారు. వీరికి ఈ శ్రమ పోర్టల్ ద్వారా తక్షణమే రేషన్‌కార్డులు మంజూరు చేయాలి. కేంద్రం మన రాష్ట్రప్రభుత్వాలు జాప్యం చేయకుండా వీరికి రేషన్ కార్డులు ఇచ్చినప్పుడే వలస కూలీలకు వెతలు తీరుతాయి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## డ్రైనేజీలను క్లీన్ చేయాలి

**వర్షాకాలం**మొదలైపోయింది. గ్రామీణ, నగర, మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాలలో అక్కడక్కడ డ్రైనేజీ పొంగుతుంది. డ్రైనేజీసైడ్ కాలువలు, పైప్‌లైన్‌లలో పేరుకు పోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లు కలగకుండా చూస్తూ మ్యాన్‌ఓల్స్‌ను మూసివేయాలి. అదే విధరా రోడ్లపై గుంతల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఎం. సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

## పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**జూన్** ఒకటో తేదీ నుండి బడిబాట కార్యక్రమానికి సర్కారు శ్రీకారంచుట్టింది. ప్రభుత్వపాఠశాలలవైపునకు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రణాళిక ప్రకటించింది. దీన్ని మరింత క్రియాశీలకంగా ఆచరణలో పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న తక్షణకర్తవ్యం. ఇందులో భాగంగా సమయానికి పాఠ్యపుస్తకాలు అందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుతుస్రావం మొదలైన ఆడపిల్లలు స్కూళ్లకు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. దీనికి కారణం వారి అవసరాలకు తగిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం. కనుక ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలి. ఇప్పటికీ చెట్ల కింద పాఠాలు బోధిస్తున్న పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో. ఇలా సవాలక్ష సమస్యల్లో కునారిల్లుతున్న బడులకు ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను ఏధైర్యంతో పంపిస్తారోప్రభుత్వం ఆలోచించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉక్రెయిన్ సరికొత్త ఆలోచన

**దాదాపు** రెండున్నర ఏళ్లుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందనే ఆశలు లేనేలేవు. ఇది మరింత ఉధృతంగా సాగవచ్చు. ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు పశ్చిమ దేశాలు సమకూరుస్తూనే ఉన్నాయి. యుద్ధంలో ఎవరిదిపైచేయో తేలడంలేదు. అటు రష్యా కూడా చిన్న దేశంపై ఇంతకాలం యుద్ధం చేయడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది. రెండుదేశాలలో నష్టం ఇరువురికివచ్చినారష్యాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌కు భారీ నష్టం కలిగింది. యుద్ధంలో మిలిటరీ సిబ్బందిని చాలా పోగొట్టుకుంది. సైనికుల నష్టం అపారంగా ఉంది. ఇప్పుడు రష్యాతో యుద్ధం చేయాలంటే సైనిక సిబ్బంది కొరతతో ఉక్రెయిన్ అల్లాడుతూ ఉంది. ఎవరిది గెలుపో కొద్ది రోజులలో తేలిపోతుంది. లేకపోతే యుద్ధం దీర్ఘకాలం కొనసాగుతుందో వేచి చూడాలి. యుద్ధం కొనసాగకూడదు అని శాంతి ప్రేమికులు కోరుకుంటున్నారు.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

## తొలగించాలి

**లంచాలకు** అలవాటుపడి, లంచాలు తీసుకుంటున్న ఉద్యోగుల్ని అధికారులు ఎంత మంది పట్టుకుంటున్నా, లంచాలకు అలవాటుపడ్డవాళ్లలో మార్పు ఏమాత్రం రావడం లేదు. లంచాలు తీసుకోవడం మానడం లేదు. వాళ్లని ఉద్యోగాల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. అప్పుడే మార్పు వస్తుంది. లంచం తీసుకోవాలంటే భయపడతారు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

# సమకాలీన జ్ఞానంపై 'ఫోకస్' పెట్టాలి



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య వైర్యం పాతది. అది చాలా కాలంగా కొనసాగుతోంది. తాజాగా అక్కడ యుద్ధం జరుగుతోంది. తీవ్రవాద సంస్థ 'హమాస్'పై ఇజ్రాయిల్ విరుచుకుపడుతోంది. గాజా నగరంలో తిష్టవేసిన హమాస్ తీవ్రవాదులను ఏరివేసేందుకు ఇజ్రాయిల్ భద్రతాబలగాలు కంకణం కట్టుకున్నాయి. హమాస్‌తో పాటు లెబనాన్‌కు చెందిన హెచ్‌బొల్లా తీవ్రవాదులు ఇజ్రాయిల్‌పై సాయుధ దాడులు జరుపుతూ రెచ్చగొడుతున్నారు. దాంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా కనిపిస్తున్నాయి. పరస్పర ప్రతీకారదాడులతో ఆ ప్రాంతం దద్దరిల్లుతోంది. ఇజ్రాయిల్ ప్రధానంగా యూదుల దేశం. యూదులు తెలివైన వారనే మాట వాడుకలో ఉంది. అందుకు అనేక ఉదాహరణలు కనిపిస్తాయి. అంతర్జాతీయ యవనికపై ఎందరో ప్రముఖ యూదులు కనిపిస్తారు. తాజాగా గూగుల్ వ్యవస్థాపకులు లారీపేజ్‌ను చెప్పుకోవచ్చు. ఇజ్రాయిల్ వందల మంది బిలియనీర్లను తయారు చేసిందని చెబుతారు. ప్రస్తుతం అమెరికాలోని సంపన్నుల్లో యూదులే ఎక్కువ మంది కనిపిస్తారు. సంపద సృష్టి వారికి వెన్నతో పెట్టిన విద్య. ఇది పెట్టుబడిదారుల ప్రపంచమని చాటిన కారల్‌మార్క్స్ సైతం యూదుడు కావడం గమనార్హం. వాస్తవానికి యూదుల సంప్రదాయ జీవన విధానం సమష్టితత్వం. వారి మతం జుడాయిజం. అందులోంచి వచ్చినదే 'జియోనిజం' అంటే సమష్టి జీవనం. ఇది పూర్తిగా సంప్రదాయ సోషలిస్టు విధానం. సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలను సమష్టికుటీర పరిశ్రమల క్షేత్రాలను వారు కిబూట్జ్‌లని పిలుస్తారు. ఇది గొప్ప ఆదర్శప్రాయమైన జీవన విధానం సమష్టితత్వానికి ప్రతీక. కారల్ మార్క్స్ ప్రవచించిన సోషలిజం, కమ్యూనిజం మూలాలు ఈ కిబుట్జ్‌లో కనిపిస్తాయి. పాతికేళ్ల క్రితం అప్పటి ప్రముఖ భారత కమ్యూనిస్టు నాయకుడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు ఇజ్రాయిల్ వెళ్లినప్పుడు అక్కడి ఈ సమష్టి క్షేత్రాలను సందర్శించి ముగ్దుడయ్యాడు. 'దిస్ ఈజ్ ది వర్కింగ్ మోడల్ ఆఫ్ కమ్యూనిజం' అని శ్లాఘించారు. అభినందించారు. విచిత్రమేమిటంటే ఇజ్రాయిల్‌ను కీర్తించడం, శ్లాఘించడం, అభినందించడం కమ్యూనిస్టులకు, నక్సలైట్లకు, మావోయిస్టులకు అప్పటికీ ఇప్పటికీ నచ్చదు. ఆదేశాన్ని ఆదేశ విధానాలను వీరు పూర్తిగా వ్యతిరేకిస్తారు. జ్యోతిబసు ఆ ప్రకటనను సైతం ఆరోజుల్లో ఆయన సహచరులు తీవ్రంగా తప్పుపట్టారంటే వారి అవగాహన లోతు ఆలోచనలబలిమి ఏపాటితో అర్థమవుతుంది. కిబుట్జ్‌లోని మూలతత్వాన్ని మార్క్స్ తన రచనల్లో చూపితే అవి శాస్త్రీయం, సైన్స్ అంతటి స్వచ్ఛమైనవి, ప్రపంచమంతా అనుసరించి ఆచరించ దగ్గవిగా కనిపించాయి. ఈ కిబుట్జ్‌ల ప్రభావం వివిధ రూపాల్లో యూరప్‌లోని ఆయా సమాజాల్లో కనిపిస్తోంది. బ్రిటన్, ఫ్రాన్స్, తదితర దేశాల్లో సమష్టి సహకార పద్ధతులు ఆరోజుల్లో విరివిగాకొనసాగాయి. ప్రజలు సుఖశాంతులతో జీవించారు. ఫ్రెంచి విప్లవానికి పూర్వం ఫ్రాన్స్‌లో సమష్టి సహకార వ్యవసాయక్షేత్రాలు, కుటీర పరిశ్రమలున్నాయి. కొనసాగాయి. ప్రజలు సాధికారతతో జీవించారు. బ్రిటన్‌కు చెందిన ఓ పారిశ్రామికవేత్త రాబర్ట్ ఓవెన్స్ ఈ ఆలోచనలతో అభిప్రాయాలతో మానవాభ్యుదయానికి ఎంతో కృషి చేశాడు. శ్రమించాడు. ఇదంతా కారల్ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడక ముందేనన్న విషయం విస్మరించరాదు. దీన్ని మార్క్సిస్టులు మావోయిస్టులు ప్రస్తావించరు. తొక్కిపెడతారు. భారత్‌లోనూ ఈ సహకారోద్యమ ప్రభావం కనిపిస్తోంది. ప్రముఖ ఇంగ్లీషు రచయిత రస్కిన్ రచనల ప్రభావంతో మహాత్మాగాంధీ మహారాష్ట్రలోని వార్ధా కేంద్రంగా ఈ భావజాలాన్ని భారత్‌లో ప్రముఖంగా విస్తరింపచేశారు. ఆ తరువాత జయప్రకాశ్ నారాయణ్, వినోబాభావే తదితరులు తమదైన శైలిలో ముందుకు తీసుకెళ్లారు. ఇది భారతీయ ఆత్మకు దగ్గరైంది. కాని 1917లో రష్యాలో కమ్యూనిస్టు నాయకుడు లెనిన్ నేతృత్వంలో రక్తపాత విప్లవం విజయంసాధించడంలో కమ్యూనిజాన్నిప్రపంచవ్యాప్తం చేయాలని, అంతర్జాతీయ కమ్యూనిస్టు వేదికపుట్టుకొచ్చింది. అది లగాయితు కిబుట్జ్‌తత్వం, సహకారోద్యమం, సమష్టితత్వం, సౌభ్రాతృత్వం, సాత్విక విధానం, వ్యవహారం, సామరస్యం సన్నగిల్లసాగింది. దాని స్థానంలో రాజ్యాధికార యావ, ప్రతీకారేచ్ఛ, ప్రకోపం, పరుషపదజాలం పెచ్చరిల్లసాగింది. ఈ వాతావరణానికి కమ్యూనిస్టు భావజాలం మరింత ఆజ్యంపోసింది. కలహాలు, కల్లోలం, కల్మషం, ప్రతీకార భావన పెరిగి మానవ ఆలోచనల్లో, మానవ సంబంధాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకొనసాగాయి. వర్తమానంలో అది పరాకాష్ఠకు చేరింది. ఈ పరిణామాన్ని రూపాంతరాన్ని ఎవరి దృక్కోణంలో వారు తిలకిస్తూ పరికిస్తూఉన్నారు. ముఖ్యంగా భారతదేశంలో 1904నాటి సహకార, సర్వోదయ ఉద్యమం ఊపందుకుని విస్తృతమై అనేకమంది శ్రమజీవుల ఆకాంక్షలు నెరవేరుతున్న సమయంలో1920-25ప్రాంతంలో కమ్యూనిస్టు భావజాల కెరటం ఎం.ఎస్.రాయ్ నేతృత్వంలో తాకడంతో సాత్వికత, సామరస్యం, స్నేహశీలత, సౌభాతృత్వ భావన, మానవీయ విలువల్ని కాపాడే లక్షణం క్రమంగా లుప్తమై ప్రతీకారం, సమ్మెలు, ధర్నాలు, తిరుగుబాట్లు, సంఘర్షణ, సాయుధదాడుల మనస్తత్వం పెరగసాగింది. దాని అత్యున్నత రూపం వర్తమానంలో దండకారణ్యంలో మావోయిస్టుల రూపంలోకనిపిస్తోంది. ప్రతీకార్చేతో కూడిన సోషలిస్టు ఈ వందేళ్లలో భారత్‌లో ఈభావజాలం గొప్పఆదర్శ సమాజాన్ని ఏర్పాటు చేసిందా? అని ప్రశ్నించుకుంటే లేదనే సమాధానమే వస్తోంది. మరి జరిగిందేమిటంటే విద్వేషం, విధ్వంసం, హింస, అసహనం, జ్ఞానానికి దూరంకావడం, సహేతుక దర్శనానికి మరింత దూరం జరగడం. ఇది వర్గసమాజం కాబట్టి దీన్ని ధ్వంసంచేసి వర్గరహిత సమసమాజంకోసం పాటుపడదామని ప్రతీ కార్చేతో రెచ్చిపోతే ఆ 'కల' సాకారమవుతుందా? సకారాత్మక పద్ధతిలో కదంతొక్కితే ఆ కలనెరవేరేదా? అన్న విచక్షణాజ్ఞా నాన్ని తుంగలోతొక్కి శతాబ్దానికిపైగా త్యాగాల పేర జీవితాలను బలిపెట్టడం, బలిఇవ్వడం ఏ మేరకు సమంజసం? ఈడిజిటల్ యుగంలో మరింత లోతుగా అధ్యయనం చేయాలి. వర్తమాన జ్ఞానప్రపంచాన్ని డిజిటల్ ప్రపంచాన్ని అన్వయించుకుని ముందుకుసాగితే మానవాళికి మంచి రోజులొస్తాయి. దండకారణ్యాన్ని నమ్ముకుని ప్రజలుప్రతీకారంతో రగిలిపోతేమాత్రం మిగిలేది బూడిద. దీన్ని వర్తమానతరం తిరస్కరిస్తున్న 'దృశ్యం' స్పష్టంగా కనిపిస్తోంది. వచ్చే తరాలైతే అటువైపు దృష్టి సారించేందుకు ఇష్టపడటంలేదు. మరి మావోలు తమ 'ఫోకస్' జ్ఞానంపై నిలపాలి కదా? ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వలసలతో అజిత్ శిబిరంలో కలకలం!

## మరో 20 మంది మాజీ కౌన్సిలర్లు, మేయర్లు కూడా...



**ముంబయి,జులై 18:** మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ శిబిరంలో కలకలం బయలుదేరింది. వరుసవెంబడి తమ కూటమిలోని సీనియర్లు రాజీనామాలుచేసి పార్టీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ శిబిరంలోకి చేరిపోవడంతో అజిత శిబిరంలో ఆందోళన బయలుదేరింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురయిన తర్వాత నుంచే నాయకుల వలసలు భారీగా పెరిగాయి. ఎన్సీపీకి కంచుకోటగా ఉన్న పింప్రిచించ్‌వాడ్‌ప్రాంతానికి చెందిన 20 మంది మాజీ కార్పొరేటర్లు, మేయర్లు, యూనిట్ చీఫ్‌లు సీనియర్ పవార్ శిబిరంలోకి వెళ్లిపోయారు. వచ్చినవారి నందరినీ ఆహ్వానిస్తామని, పార్టీప్రతిష్ఠను దెబ్బతీసిన వారిని మాత్రంచేర్చుకోమని, పార్టీ నేతలను సంప్రదించిన తర్వాతనే వారికి అనుమతి ఉంటుందని శరద్‌పవార్ తెగేసి చెప్పారు. అయితే నాయకుల వలసలు మాత్రం ఎక్కడా ఆగకపోవడంతో అజిత్‌శిబిరంలో అంతర్మథనం బయలుదేరింది. అక్టోబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీలు తమతమ ఓటుబ్యాంకును, పార్టీని క్షేత్రస్థాయినుంచి బలోపేతంచేసుకునే పనిలో పడ్డాయి. డిప్యూటిసిఎంగా ఉన్న అజిత్‌పవార్ పార్టీ పటిష్టతపై దృష్టిపెట్టడంలేదని ఈ వలసలు స్పష్టంచేస్తున్నాయి. ప్రత్యేకించి నలుగురు పూణెకు చెందిన నాయకులు రాజీనామాచేసి మరీ శరద్‌పవార్ శిబిరంలోకి వెళ్లిపోవడం అజిత్‌శిబిరాన్ని కలవరపాటుకు గురిచేసింది. ఎన్సీపీ మాజీ పింప్రిచీఫ్ అజిత్ దవ్‌హానే, స్థానిక నాయకులు రాహుల్ భోసాలే, పంకజ్ భాలేకర్; యష్‌సానేలు ముందురోజు పార్టీ శిబిరాన్ని వీడివెళ్లిపోయిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి పదిస్థానాల్లో ఎనిమిది సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీనితో అజిత్‌శిబిరం అసంతృప్తికి లోనయింది. కేవలం ఒకే ఒక్కస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగుస్థానాలకు పోటీచేసిన మూడింట ఓటమి చవిచూసింది. ఈ ఫలితాలు సీనియర్‌పవార్‌కు మహారాష్ట్రలో ఉన్న పట్టును స్పష్టంచేసాయి. 1999లో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన శరద్‌పవార్ గత ఏడాది తన రక్తసంబంధీకుడే అయిన అజిత్‌పవార్ ఇచ్చిన షాక్‌కు కొంతమేర పార్టీ నాశనం అయిన సంగతి తెలిసిందే. శివసేన బిజెపి ప్రభుత్వంతో కలిసి డిప్యూటి సీఎం పదవిని దక్కించుకున్నారు.

అంతేకాకుండా వృద్ధనేతకు పార్టీ పేరు, గుర్తుకూడా లేకుండా చేయడం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. అయినా కూడా శరద్‌జీ వెనక్కి తగ్గకుండా ఎన్సీపీ(ఎస్పీ)విభాగంగా పార్టీని పునర్నిర్మించారు. సార్వత్రిక ఎన్నికల్లో పదిస్థానాల్లో పోటీచేస్తే శరద్‌పవార్ వర్గం ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రాజకీయ నాయకులు పోల్‌పాస్‌లు సాధించుకునేందుకు తమతమ వంతు ప్రయత్నాలు, కసరత్తులు ఇప్పటినుంచేప్రారంభించారు. లోక్‌సభలో ఎక్కువ స్థానాలు గెలవడంతో ఇపుడు ఎన్సీపీ చీలకవర్గం నాయకులందరూ పవార్‌వైపు మొగ్గుచూపిస్తున్నారు. ఇదేపరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పునరావృతం అయితే ఇక భవిష్యత్తు ఉండదని భావించిన అజిత్‌వర్గం నాయకులు భారీ సంఖ్యలోనే శరద్‌పవార్‌వైపునకు మళ్లుతున్నారు. అంతేకాకుండా స్థానిక పరిస్థితులు కూడా కొంత కారణమని కొందరునేతలు చెపుతున్నారు. లోక్‌సభ ఎంపి పార్టీ అధ్యక్షురాలు సుప్రియా సూలే మాట్లాడుతూ శరద్‌సాబ్ 60 ఏళ్లుగా మహారాష్ట్ర అభివృద్ధికోసం పనిచేస్తున్నారని అన్నారు. పవార్‌జీ సిద్ధాంతాలు, ఆలోచనలను మేం గౌరవిస్తామని, విపక్షాల్లో ఉన్న నాయకులు కూడా శరద్‌పవార్ వ్యూహాలను గౌరవిస్తారన్నారు. అందువల్లనే ఇపుడు శరద్‌సాబ్‌తో కలిసివెళతామని నాయకులు వస్తున్నారన్నారు.

నాయకుల వలసలపై ఎన్సీపీల్లో గుసగుసలు కూడా పెరిగాయి. అయితే పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెపుతామన్నారు. అజిత్ పవార్ బిజెపి, షిండే శివసేనలతో కలిసి వెళ్లడమే లోక్‌సభ ఎన్నికల్లో ఆయనపార్టీకి విఘాతం కలిగింది. ఆయన ఇపుడు డిప్యూటి ముఖ్య మంత్రి అయినా లోక్‌సభలోమాత్రం ఒకేఒక్క స్థానంతో ఉన్నారు. ఈ సంక్షోభ సమయంలో అజిత్‌పవార్‌కు అసెంబ్లీ ఎన్నికలు నెగ్గుకురావడం ఒక పెద్ద సవాల్ వంటిదేనని చెప్పాలి.



ఉత్తరాఖండ్‌లోని చంపావత్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండ చరియలు భారీగా విరిగిపడిన దృశ్యం

# పరీక్ష కేంద్రాల వారీగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి

## ఎన్డీయేకు సుప్రీం ఆదేశాలు, తిరిగి 22కి వాయిదా




**న్యూఢిల్లీ, జులై 18:** నీట్, యుజి పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్డీఎను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. నీట్, యూజి సంబంధిత పిటిషన్లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగల మని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవలం పాట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే గుజరాత్‌లో అలాంటి దేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్‌లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా?లేదా ఇతర కేంద్రాలు, దేశ వ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించకుండా ఉంచాలని తెలిపింది.

# చాందిపుర వైరస్ బాధితుల ఆరోగ్యం విషమం

## మరో నాలుగేళ్ల బాలిక వైరస్‌బారిన పడి మృతి

**అహ్మదాబాద్,జులై 18:** గుజరాత్‌లో ప్రబలుతున్న చాందిపుర వైరస్ మరో నాలుగేళ్ల బాలికను బలితీసుకుంది. ఇప్పటికే ఆరుగురు ఈ వైరస్ బారినపడి మృతిచెందగా మరో 14 మందికి ఈ వైరస్ సోకడంతో వారంతా ఆసుపత్రుల్లోచేరి విషమపరిస్థితుల్లో ఉన్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో 29 కేసులు చాందిపుర వైరస్ సోకినట్లు నమోదయ్యాయయని, ఈ వైరస్‌కు జ్వరం, ఫ్లువంటి లక్షణాలే ఉంటాయని, తీవ్రస్థాయిలో మెదడులో మంటలు మండుతున్నట్లు అనిపిస్తుంది అంటే ఎన్‌సెఫలి టిస్ తరహా లక్షణాలు పెరుగుతాయని అన్నారు. ఆరవల్లి జిల్లాలోని మోటాకంథారియా గ్రామంలో నాలుగేళ్ల బాలికనుంచి నమూనాలు సేకరించామని సబర్‌కాంత జిల్లాలోని హింత్‌నగర్ ఆసుపత్రిలో ఈ బాలిక చనిపోయిందని జిల్లా ఆరోగ్యధికారి సిడిహెచ్‌ఒ రాజ్ సుతారియా చెప్పారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన ఒకరోగికి ఈ వైరస్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే చనిపోయినట్లు ఆయన చెప్పారు. మరో 12కేసులు తీవ్రస్థాయిలో ఉన్నాయని, సబర్‌కాంతలో రెండు, ఆరవల్లిలో రెండు, వమిసాగర్‌లో ఒకటి, మెహసానాలో ఒకటి, రాజ్‌కోట్‌లో రెండు, సురేంద్రనగర్‌లో ఒకటి, అహ్మదాబాద్‌లో ఒకటి, మోర్బిలో రెండు, జిఎంసిలో ఒకటి చొప్పున ఉన్నట్లు తేలింది. మొత్తం 29 కేసులు అనుమానంగా నమోదయితే వీటిలో 15 కేసుల్లో వైరస్ ఉన్నట్లు తేలింది. తాజాగా ఒకరు చనిపోవడంతో మృతులసంఖ్య ఏడుకుపెరిగింది.



# అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

## - జోబైడెన్ హింట్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికా అధ్యక్ష ఎన్నికల నుంచి జో బైడెన్ తప్పుకోవాలనే డిమాండ్ వస్తున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. అధ్యక్షపదవికి అర్హురాలు అంటూ బైడెన్ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో, అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకుంటున్నారనే చర్చ మొదలైంది. కాగా, తాజాగా అధ్యక్షుడు జో బైడెన్ నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్స్ (ఎన్ఎఎసిపి) అన్వాల్ కన్వేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ.. కమలాహారిస్ కేవలం గొప్ప ఉపాధ్యక్షురాలు మాత్రమే కాదు. ఆమె అమెరికా ప్రెసిడెంట్‌కూడా కావచ్చు అనిచెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు విన్న డెమోక్రాట్స్ ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారు. ఇక బైడెన్ వ్యాఖ్యలపై రాజకీయంగా చర్చ మొదలైంది.

ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్‌తో భేటీ సందర్భంగా బైడెన్ తేలిపోవాలి. దీంతో, బైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని డెమోక్రటిక్ పార్టీలోనే కొందరునేతలు వ్యాఖ్యలు చేశారు. బైడెన్ స్థానంలో కమలాహారిస్‌కు అవకాశం ఇవ్వాలని మరికొందరు వ్యాఖ్యలు చేశారు. ఇక పలు సర్వేల్లో ట్రంప్‌కు పోటీగా కమలా హారిస్ బెటర్ అనే ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. సిఎన్ఎన్ సర్వేల్లో కమలాహారిస్‌కు 45 శాతం ఓట్లు రాగా ట్రంప్‌కు మాత్రం 47 శాతం ఓటింగ్ వచ్చింది.

# ఉష చిలుకూరి మూలాలు ఉయ్యూరులోనే!


## అమెరికా వైస్ అభ్యర్థి సతీమణిపై నెటిజన్ల ఆరా..



**న్యూఢిల్లీ,జులై 18:** అమెరికా ఉపాధ్యక్షపదవికి ఓహియో సెనేటర్ జెడీవాన్స్ పేరును రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ప్రకటించగానే ఆయన భార్య ఉష చిలుకూరి వాన్స్ పేరు ఇపుడు అమెరికాలోనే కాకుండా భారత్‌లో కూడా మారుమోగుతోంది. ఆమె వంశవృక్షంపై పలువురు ఆరా తీస్తున్నారు. ఉష చిలుకూరి కృష్ణా జిల్లా ఆడపడుచు. ఆమె మూలాలు ఉయ్యూరు మండలం సాయిపురం గ్రామంలో ఉన్నాయి. ఉషకు తాతవరుసఅయిన చిలుకూరి రామ్మోహనరావు కుటుంబం ప్రస్తుతం ఇక్కడ నివసిస్తోంది. ఉష పూర్వీకులు కృష్ణా జిల్లానుంచి దశాబ్దాల కిందటే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. సాయిపురంలో 18వ శతాబ్దంలో చిలుకూరి బుచ్చిపాపయ్యశాస్త్రి నివసించారు. ఆయన సంతానమే శాఖోపశాఖలుగా మారి ఉషవరకూ విస్తరించింది. ఆమె ముత్తాత వీరావధాన్లు, ఆయనకు రామశాస్త్రి, సూర్యనారాయణశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ మూర్తి అని ఐదుగురు సంతానం. వీరిలో రామశాస్త్రి ఎప్పుడో మద్రాసు వెళ్లిపోయారు ఐఐటి మద్రాసులో ఆయన ప్రొఫెసర్. ఆయనభార్య బాలాత్రిపురసుందరి, వీరికి అవధాని, నారాయణశాస్త్రి, రాధాకృష్ణ ముగ్గురు కుమారులు. శారద కుమార్తె. ముగ్గురు కుమారులూ అమెరికాలో స్థిరపడగా శారద చెన్నైలో ఉంటున్నారు. రాధాకృష్ణ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేసారు. శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. ఆయన పామర్రుకు చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరి సంతానమే ఉష. సాయిపురానికి చెందిన రామ్మోహనరావు మాట్లాడుతూ ఉషతాత రామశాస్త్రి చిన్నసోదరుడు గోపాలకృష్ణశాస్త్రి తాను తోడల్లుళ్లం అని ఒక ఇంటి ఆడపడుచులనే వివాహాలుచేసుకున్నామని వివరించారు. ఇటీవలే తమ వంశవృక్షం రూపొందించినట్లు కూడా ఆయన చెప్పారు. ఉషకు విశాఖపట్నంలో ఇప్పటికీ బంధువులున్నారు. 90 ఏళ్లవయసులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతోపాటు పరిశోధనలుచేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరస అవుతారు. శాంతమ్మభర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి. తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన కొన్నేళ్లక్రితం మరణించారు. సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి ఆయన కుమారుడు రాధాకృష్ణ శాస్త్రి సంతానమే ఉష. చెన్నైలో వైద్యురాలిగా ఉన్న ఉష మేనత్త శారద తాము వాన్స్ ఉషల వివాహానికి కూడా వెళ్లామని గుర్తుచేసుకున్నారు. మాబంధువులు అమెరికాలో వివిధ సంస్థల్లో ఉన్నతస్థానాల్లో పనిచేస్తున్నారు. ఉష దంపతులు ఈస్థాయికి వెళ్లారని తెలియగానే సంతోషంగా గర్వంగా అనిపించింది. నా ఆశీస్సులు వారికిఎప్పుడూ ఉంటాయిఅని శాంతమ్మ అన్నారు. ఎన్నికల తర్వాత వాన్స్ దంపతులను విశాఖకు ఆహ్వానిస్తామని 98 ఏళ్లప్రొఫెసర్ శాంతమ్మ చెపుతున్నారు. గత ఏడాదివరకూ విశాఖపట్టణం నుంచి విజయనగరంలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బోధనలు చేసేందుకువెళ్లేవారు. ప్రస్తుతం పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకురాలిగా ఉన్నారు.

# ట్రంప్‌ను ఓడించడం నీవల్ల కాదు బైడెన్


## నేరుగా ఫోన్ చేసి చెప్పిన నాన్సీపెలోసీ!



**వాషింగ్టన్, జులై18:** జోబైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని సొంతపార్టీ కీలక నేతలే డిమాండ్లను తీవ్రం చేశారు. తాజాగా డెమోక్రటిక్ సీనియర్ నాన్సీ పెలోసీ ఆయనకు ఫోన్ చేసి మరీ రేసు నుంచి వైదొలగాలని కోరినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌పై సొంత పార్టీ నుంచే ముప్పేటలా ఒత్తిడి పెరిగిపోతోంది. డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నేత, మాజీ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా బైడెన్‌పై నేరుగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అమెరికా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆమె నేరుగా బైడెన్‌కే ఫోన్ చేసి.. 2024లో నువ్వు ట్రంప్‌ను ఓడించలేవని ఎన్నికల సూచనలు వెల్లడిస్తున్నాయి' అని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో పాటు 81 ఏళ్ల బైడెన్ కనుక అధ్యక్ష రేసులో కొనసాగితే .. నవంబర్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో కూడా డెమోక్రాట్ల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆంగ్ల పత్రిక సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది.

మరోవైపు బైడెన్‌మాత్రం తాను చూసిన పోలింగ్ అంచనాలు మొత్తం తనకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. ఇప్పటికే బైడెన్ అభ్యర్థిత్వంపై ఒబామాతో కలిసి గతవారం పెలోసీ ప్రైవేటుగా పలువురి వద్ద ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసందే. డెమోక్రాట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం మార్పుపై మాట్లాడిన పెద్ద నేతల్లో పెలోసీ నాలుగో వారు.

సెనేట్ నేత చాక్ స్యూమర్ కూడా బైడెన్ వైదొలగాలని గత వారం డిమాండ్ చేసినట్లు కథనాలొచ్చాయి. కాలిఫోర్నియా డెమోక్రటిక్ ప్రతినిధి ఆడమ్ షిఫ్ కూడా బైడెన్ రేసు నుంచి వెనక్కి తగ్గాలని కోరారు. ఈ ప్రకటనతో పార్టీ ప్రతినిధి తొలిసారిగా బహిరంగంగా పిలుపునిచ్చినట్లు అయింది. 'నవంబర్‌లో జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను బైడెన్ ఓడించగలరా అనేది నాకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. పోటీ నుంచి తప్పుకోవాలా .. వద్దా అనే నిర్ణయాన్ని ఆయన మాత్రమే తీసుకోగలరు' అని షిఫ్ పేర్కొన్నారు. మరోవైపు జోబైడెన్‌కు కొవిడ్ సోకినట్లు తేలింది. దీంతో ప్రస్తుతం ఏకాంతంలో ఉన్నారు.



# జ్యోతిర్మఠ్ స్వామీజీ వ్యాఖ్యలపై ఎంపి కంగనా ఫైర్!

**న్యూఢిల్లీ,జులై 18:** మహారాష్ట్రలోని ఎంవిఎ కూటమిలోని థాకరే శివసేనకు మద్దతుగా జ్యోతిర్మఠ్ స్వామీజీ స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి చేసినవ్యాఖ్యలను ఎంపి కంగనారనౌత్ తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను విశ్వాసఘాతకుడు అన్నట్లు మాట్లాడారని, ఇలాంటి వ్యాఖ్యలతో మొత్తం హిందూ సెంటిమెంట్లనుకూడా స్వామీజి అవమానించారని బిజెపి ఎంపి కంగనారనౌత్ ధ్వజమెత్తారు. షిండేనుద్దేశించి జ్యోతిర్మఠం శంకరాచార్యలు ఎవరైతే విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారో వారు హిందువులు కానేకాదని అన్నారు. మనమంతా హిందువులమని సనాతన ధర్మాన్ని పాటించేవారమని పాపపుణ్యాలను విశ్వసిస్తామని, వీటన్నింటికంటే విశ్వాసఘాతకం అనేది అతిపెద్ద పాపం వంటిదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఇపుడు అదే జరిగిందని స్వామీజీ పేర్కొన్నారు థాకరేకు విశ్వాసఘాతుకం జరిగిందని, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేంతవరకూ ఈ బాధ మనలో తగ్గదనికూడా చెప్పినట్లు స్వామీజీ అన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విశ్వాస ఘాతుకాన్ని సహించలేదని, అందుకే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి 30స్థానాలు ఇచ్చారని, అదే ఎన్డీయేకు 21స్థానాలు మాత్రమే ఇచ్చారన్నారు. రాజకీయాలతో మాకు సంబంధం లేదని, హిందూత్వంలో నమ్మకద్రోహం క్షమించరానిదని ఆమోదించలేనిదని శంకరాచార్య అన్నారు. అయితే స్వామీజీ వ్యాఖ్యలను కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ నాయకులు రాజకీయాలు చేయకపోతే గోల్‌గప్పాలు అమ్ముతారా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోనే కూటములు, ఒప్పందాలు అనేవి ఉంటాయని రాసి ఉందని, కాంగ్రెస్ పార్టీ 1907లో చీలిందని, మళ్లీ 1971లో కూడా చీలిందని ఆమె తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై గుర్తుచేసారు. స్వామి శంకరాచార్య హిందూ సెంటిమెంట్లకు విఘాతం కలిగించారని షిండేను నమ్మకద్రోహి, విశ్వాసఘాతకుడని చెప్పి హిందూయిజంపై దెబ్బకొట్టారని చెప్పిన ఆమె స్వామీజి హిందూ మతాన్ని అవమానించారని దెప్పిపొడిచారు.



# మాల్‌కు ఏడు రోజులు తాళం..

## రైతుకు అవమానంపై కర్ణాటక చర్యలు

**బెంగళూరు, జులై 18:** పంచెకట్టుతో వచ్చిన ఓ అన్నదాతను బెంగళూరులోని ఓ మాల్‌లోకి రానివ్వకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఏడు రోజుల పాటు మాల్‌ను మూసివేయాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవర్తన వ్యక్తి గౌరవానికి భంగం కలిగించడం కిందికే వస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాగడి రోడ్డు జిటి మాల్‌లోని మల్టీప్లెక్స్ లో కుమారుడితో కలిసి సినిమా చూసేందుకు వచ్చిన హవేరికి చెందిన ఫకీరప్ప అనే రైతును అక్కడి కాపలాదారు గోపాల్ అడ్డుకున్నాడు. పంచెకట్టుకుని వచ్చిన ఆయన్ను లోపలికి అనుమతించలేదు.

ఈ ఘటనపై రైతు సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. మాల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పకపోతే, పంచెకట్టుతో వేల మంది రైతులు వచ్చి మాల్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. దాంతో దిగొచ్చిన మాల్ యాజమాన్యం రైతుకు శాలువా కప్పి సత్కరించింది. అందరి ముందు క్షమాపణలు కోరింది. ఇకపై ఇటువంటి పొరపాటు చేయబోమని ప్రకటించింది.

# బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు

## పర్యటనలకు వెళ్లొద్దని భారతీయులకు సూచన



**ఢాకా,జులై 18:** ఉద్యోగాల్లో కోటాపై బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాల వద్దని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించి.. ప్రతిభకు పట్టం కట్టాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో గత కొన్ని రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవి కాస్తా హింసాత్మకంగా మారిన నేపథ్యంలో అక్కడి దేశ పౌరులకు భారత ఎంబసీ గురువారం అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించింది.'బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో భారత కమ్యూనిటీకి చెందిన పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. బయటకు వెళ్లాల్సి న పరిస్థితులు ఎదురైతే సాయం కోసం వెంటనే హైకమిషన్, అసిస్టెంట్ కమిషన్స్‌ను సంప్రదించండి' అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. 24 గంటల ఎమర్జెన్సీ నంబర్లను కూడా విడుదల చేసింది. ప్రస్తుత కోటా విధానం ప్రకారం.. 1971లో బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో అశువులు బాసిన వారి పిల్లలకు, మనవళ్లు, మనవరాళ్లకు 30 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 10 శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. ఈ పద్ధతిని సంస్కరించి.. ప్రతిభ ఆధారంగా మొదటి, రెండోశ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఆందోళనకారులకు, వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికార అవామీలీగ్ పార్టీ విద్యార్థి సంఘాల నేతలకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందగా 100 మందికి పైగా గాయపడ్డారు. దీంతో పారామిలిటరీ బలగాను రంగంలోకి దించి దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# భారత్ శక్తిమంతమైన దేశం..

## వారి ప్రజల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం: రష్యా

**న్యూయార్క్, జులై 18:** బయటి శక్తుల ప్రభావం లేకుండా దేశ ప్రయోజనాలు, తమ భాగస్వాములను స్వయంగా నిర్దేశించుకోగల శక్తిమంతమైన దేశం భారత్ అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు. మాస్కోతో ఉన్న చమురు సహకారం వల్ల భారత్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని తెలిపారు. ఇటీవల ప్రధాన మంత్రి మోడీ రష్యా పర్యటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు.

రష్యా ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి అధ్యక్ష హోదాలో ఉంది. ఈ నేపథ్యంలో వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించేందుకు లావ్రోవ్ న్యూయార్క్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మోడీ రష్యా పర్యటన, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై వస్తున్న విమర్శల గురించి విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా పైవ్యాఖ్యలు చేశారు. మోడీ ఈ నెల 8, 9 తేదీల్లో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

భారత్ చమురు అవసరాల గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ గతంలోనే స్పష్టంగా వివరించారని ఈ సందర్భంగా లావ్రోవ్ గుర్తు చేశారు. ఏయే దేశాలు రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయో.. అది కాలానుగుణంగా ఎంతమేర పెరిగిందో ఆయన గణాంకాలతో సహా వివరించినట్లు స్పష్టం చేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వర్షం,ప్రకృతి విపత్తు ఎదుర్కొనేందుకు సిద్ధం :జె. సి.ప్రవీణ్ ఆదిత్య

## - ప్రభుత్వప్రధాన కార్యదర్శి ఆదేశాలతో రంగంలోకి...యంత్రాగం



భీమవరం జూలై 18 ప్రభాతవార్త : జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య తెలిపారు.వెలగపూడి ఏపీ సెక్రటేరియట్ సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ప్రకృతి వైపరిత్యాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లాలో అధిక వర్షాలు కారణంగా చేసిన ముందస్తు ఏర్పాట్లపై వివరిస్తూ జిల్లాలోని ఐదు మండలాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. 2022లో నరసాపురంలో అవుట్ ఫాల్ స్లూయిస్ కారణంగా వరదనీరు వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. భీమవరంలో యనమదుర్రు డ్రైన్ వుందని ఏదైనా ఇబ్బంది అయితే ఇసుక బ్యాగులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు అవసరమైన సామాగ్రి సిబ్బందితో సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. లంక గ్రామాల్లో అవసరమైన నిత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. లంక గ్రామాల్లో మెడికల్ టీం లను, బోట్స్ మెన్స్ సొసైటీలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. వశిష్ట గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందని, అనుకోని ఇబ్బంది ఏర్పడితే ఎదురుకోవడానికి అన్ని విధాలుగా సన్నద్ధతగా ఉన్నట్లు వివరించారు. విద్యుత్తు కం అంతరాయం కాలకుండా విద్యుత్ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర్ రావు, డిఎంహెచ్ఓ డాక్టర్ డి. మహేశ్వరరావు, డిపిఓ విక్టర్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్ట్ కట్టకు గండి!



వేలేరుపాడు, ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు లో వున్న పెద్దవాగు ప్రాజెక్ట్ కట్ట భారీ వర్షాలకు తెగింది. ప్రాజెక్ట్ గేట్ లు సకాలంలో తెరుచుకు పోవడం వల్ల కట్టకు గండి పడింది. ప్రజలందరూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని డాబాలపై తల దాచుకున్నారు. కట్ట తెగడం తో లోతట్టు ప్రాంతలైన పది గ్రామాలు జల సమాధిలో వున్నాయి. అల్లూరి నగర్, మాదారం, మేడేపల్లి, గుల్లవాయి, వసంతవాడ, కమ్మరిగూడెం, గొల్లగూడెం, వుంటావుంపు పూర్తిగా రహదారులు మూసుకుపోయాయి.ప్రజలందరూ చంటి పిల్లల్ని తీసుకుని ప్రాణభయంతో పరిగెత్తుతున్నారు.

# మహోగ్రరూపం దాల్చిన పెద్దవాగు


- పెద్దవాగు జల ప్రళయంలో కొట్టుకుపోయిన కారు.
- ప్రాణాలకు తెగించి కాపాడిన అల్లూరినగర్ గ్రామస్థులు.
- రంగంలోకి దిగిన ఎంపి పుట్టా మహేష్ యాదవ్,ఎంఎల్ఏ చిర్రి బాలరాజు.





వేలేరుపాడు, జులై 18 ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో గురువారం ఉదయం నుండి ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ప్రాజెక్ట్ మహెూగ్రరూపం దాల్చింది.అల్లూరి నగర్ నుండి గుల్లవాయి గ్రామాల మధ్యలో రహదారుల పై పెద్దవాగు వరద ప్రమాదపు రీతిలో ప్రవహించింది. ఇటు వైపుగా కారులో వెళ్తున్న రుద్రంకోటకు చెందిన ఐదుగురు కుటుంభ సభ్యులు అల్లూరినగర్ మాధవరం గ్రామం మధ్య వంతెన పై కార్ తో దాటుతోండగా కారు అదుపుతప్పి వాగులోనికి కొట్టుకుపోయింది.ధీంతో కారులో వున్న వారు కేకలు వేస్తూ ప్రాణాలు అరిచేతిలో పట్టుకుని రక్షించండి అని ఒక చెట్టుపై వున్నారు.విషయం తెలుసుకున్న మాధవరం, అల్లూరినగర్ గ్రామస్థులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని తాడు సహాయంతో అతి కష్టంతో ఎట్టకేలకు కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడారు.ఈ విషయం తెలుసుకున్న ఏలూరు ఎంపి పుట్టా మహేష్ యాదవ్ హెలికాప్టర్లను పెద్దవాగు ప్రాజెక్ట్ సమీపంలోకి పంపారు.పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు సంఘటన స్థలానికి బయలుదేరారు కానీ రావటానికి మార్గం లేకపోవడంతో నారాయణపురంలోనే ఉండి సమస్యను పరిష్కరించారు. విషయం తెలుసుకున్న రుద్రంకోట గ్రామస్థులు ఎంతో శ్రమ చేసి కుటుంబ సభ్యులను కాపాడిన అల్లూరినగర్, మాధవరం గ్రామస్థులకు ధన్యవాదాలు తెలియజేసారు.

## జంగారెడ్డిగూడెంలో భారీ వర్షం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలోనూ, మండలంలోనూ గురువారం తెల్లవారు జాము నుంచి భారీ వర్షం కురిసింది. పట్టణంలోని పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. స్థానిక ఊర చెరువులోని మునసబు వీధిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వీధిలో వరద నీరు నిలిచిపోవడంతో పలువురు వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. కొంగువారిగూడెం కరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ జలాశయానికి వరద పెరుగుతుంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 83.50 మీటర్లు కాగా, ప్రస్తుతం 81.60 మీటర్లకు వరద నీరు చేరుకుంది. ప్రాజెక్టులోకి ప్రస్తుతం 140.11 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు రెండు గేట్ల ద్వారా 440 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 4.428 టీఎంసీలు. ఇదిలా ఉండగా, పట్టెన్నపాలెం వద్ద గల జల్లేరు వాగు ఉధృతంగా రావడంతో ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుట్టాయగూడెం మండలం గుబ్బల



మంగమ్మ గుడి వద్ద అమ్మవారి దర్శనం కోసం వెళ్ళిన వంద మంది భక్తులు, 30 మంది దుకాణదారులు రావడానికి వాగులు పొంగడంతో అక్కడే సురక్షితంగా ఉన్నారు. ఏజెన్సీలోని పలు ప్రాంతాల్లో కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అధికారులు తగు రక్షణ చర్యలు చేపట్టారు.

## వరదముంపు గ్రామాల్లో పర్యటించిన ఐటిడిఏ పివో

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త :ఐటడిఎ పివో యం. సూర్యతేజ గురువారం బి.టి.డి.వి., కె.ఆర్.పురం వారు పోలవరం మండలంలో వివిధ గ్రామాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లెళ్లగూడెం మరియు మనుగోపుల గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలోని గ్రామ ప్రజలతో ముచ్చటించడం జరిగినది. గ్రామ ప్రజలతో రాగల 48 గంటలు విస్తృతంగా వర్షాలు పడే అవకాశం వున్నది మరియు వాగులు పొంగే అవకాశం ఉన్నది. కావున ప్రజలందరు అప్రమతంగా ఉండాలని సుచించినారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లెళ్లగూడెం గ్రామం నందు గల అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. ఏజెన్సీ ఏరియా లోని 5 మండలలో రాగల 48 గంటలు అనగా (2 రోజులు) అల్పపీడనం కారణంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏజెన్సీ లోని అన్ని వాగులు, చెరువులు మరియు ప్రాజెక్ట్ లు అన్ని నిండి ప్రవహిస్తున్న కారణంగా ఏజెన్సీ గ్రామ ప్రజలు అందరు అప్రమతంగా ఉండాలని, ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఎటువంటి కాలువలు మరియు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని మరియు రాత్రి సమయంలో ప్రయాణాలు చేయకూడదని ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ ఆఫీసర్, యం. సూర్యతేజ సూచించారు. వేలేరుపాడు మండలం లోని పెద్దవాగు ప్రాజెక్ట్ యొక్క పూర్తి నీటి సామర్థ్యంతో నిండి ప్రవహిస్తున్న కారణంగా పెద్దవాగు ప్రాజెక్ట్ పరివాహ ప్రాంత ప్రజలు అందరు అప్రమతంగా ఉండవలసినది గాను మరియు అందరు సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసినదిగా ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఏ.కె.ఆర్.పురం వారు సూచించినారు. ప్రస్తుత వరదలు దృష్ట్యా ఐ.టి.డి.వి., కె.ఆర్.పురం నందు కంట్రోల్ రూమ్ ను (24x7) ఏర్పాటు చేయడం జరిగినది. వరద ప్రాంతాల లోని ప్రజలు సహాయము కొరకు ఈ కార్యలంలోని కంట్రోల్ రూమ్ నెం. 08821-232221 ను సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

## ఉధృతంగా పొంగుతున్న గుండేటి వాగు నిలిచిపోయిన రాకపోకలు



కుక్కునూరు-ప్రభాతవార్త: ఎగువ ప్రాంతం లో కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం గుండేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కుక్కునూరు మండల కేంద్రంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు పరివాక ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భారీ వర్షాలకు ప్రజలు వాగులు వంకలు వైపు వెళ్లవద్దని కుక్కునూరు సిఐ శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.

## జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త :మండలం లోని ఆర్డీవో కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు ను గురువారం ఏర్పాటు చేశారు. అలాగే ముంపు ప్రాంతాల ప్రజలు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సమాచారం తెలియజేయవలెను పత్రిక ద్వారా ప్రకటన తెలియజేశారు. ఫోన్ నెంబర్ :8309705048 వర్షాలు,వరదల నేపథ్యంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం లో ఫోన్ నెంబర్ తో 8309705048 కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో కె.అద్దయ్య తెలిపారు. మూడు షిఫ్టుల్లో పని చేసేలా సిబ్బందిని నియమించామన్నారు. ప్రజలు వారి ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉంటే కంట్రోల్ రూమ్కు సమాచారం అందించాలని సూచించారు.

## వీఆర్వోలను టార్గెట్ ల పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదు

పెనుమంట్ర, జూలై-18, ప్రభాతవార్త: సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు విషయంలో ఉన్న లోపాలను రెవిన్యూ మంత్రి దృష్టికి, సీసీఎల్ఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటికీ వీఆర్వోలను టార్గెట్ల పేరుతో అధికారులు ఇబ్బంది పెడుతున్నారని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు అన్నారు. గురువారం పెనుమంట్రలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ కౌలు కార్డులకు సంబంధించి, గతంలో ఉన్న టార్గెట్లు పెంచి వేసి ఇప్పుడు మరల కౌలు రైతుల కార్డులపై కూడా టార్గెట్లు ఫిక్స్ చేసి రోజు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. అప్పట్లో గత ప్రభుత్వం సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు పేరుతో ఇంటింటికి వెళ్లి అధికారులను ఎన్నికల ప్రచారానికి ఉపయోగిస్తున్నారని, అప్పట్లో ఓ పేపర్ లో రాయడం జరిగిందన్నారు. దీంతో ఈ కార్యక్రమం నిలుపుదల చేయడం జరిగిందన్నారు. మరల ఇప్పుడు గత 15 రోజుల నుండి అప్పట్లో వీఆర్వో లాగిన్ కు పంపిన సర్టిఫికెట్స్ అన్ని వెంటనే క్లియర్ చేయాలని అని మరలా అదే అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. పెద్ద పెద్ద గ్రామాలకు అయితే కొన్ని వందల టార్గెట్లు పెట్టి కౌలు కార్డులు ఇవ్వాలని టార్గెట్లు పెట్టి డేటా కొట్టాలని ఇబ్బందులు పెట్టడం వల్ల తప్పని పరిస్థితుల్లో మా చేత తప్పులు చేయించడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో వీఆర్వోలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు.

# అధికావర్షాలు ముప్పు పొంచి ఉంది...

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.




భీమవరం జులై 18 ప్రభతవార్త :జిల్లాలో బుధవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వాతావరణ సూచనల మేరకు మరి రెండు రోజులు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గుడిసెలు, షెడ్స్ లో నివసిస్తున్న ప్రజలు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందని, మున్సిపల్, ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో శానిటేషన్, బ్లీచింగ్, శుద్ధిచేసిన త్రాగునీరు సరఫరాకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డయేరియా, డెంగు, టైఫాయిడ్ వంటి వ్యాధులు వంటివి విస్తరించకుండా ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరం మేరకు మందులు అందించాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. డ్రైన్స్ లో నీటిపారుదలకు ఆటంకాలు లేకుండా వెంటనే అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు కాలవగట్లు, డ్రైన్స్, గోదావరి గట్టులు పర్యవేక్షించాలని, గండ్లు పడే అవకాశం ఉంటే ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అధికారులందరూ అందుబాటులో ఉండాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాలైన చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, లింగపాలెం మండలాల అధికారులను గురువారంఎమ్మెమ్యే సొంగా రోషన్కుమార్ అప్రమత్తం చేశారు. వాతావరణం అనుకూలించే వరకు నాలుగు మండలాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతీ అధికారి ఎక్కడైతే ఉద్యోగం చేస్తున్నారో అక్కడే నివాసం ఉండి ప్రజలకు 24 గంటలు సేవలందించాలన్నారు. ఎమ్మెల్యే రోషన్కుమార్ ఎప్పటికప్పుడు నాలుగు మండలాల్లోని అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి గ్రామాల్లో పరిస్థితి అడిగి తెలుసుకుంటున్నారు.

## జనసేన సభ్యత్వాలను నమోదు ప్రారంభం - చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నాయకర్





ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో గత ఏడాది జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వివిద ప్రమాదాలకు గురైన బాధితులకు తోట మణికంఠ రూ.27,147 , రచ్చపోతుల నాగ ప్రవీణ్ కు రూ.42,500 , కాసా ఏసురాజు కు రూ.15,077,కందులపాటి సాయి కి రూ.27375 రూపాయల ప్రమాద భీమ చెక్కులను గురువారం నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో 18- 07-2024 నుంచి 28-07-2024 వరకు నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు వీరమహిళలకు క్రియాశీలక సభ్యత్వం వారి కుటుంబాలకు ఎంతో క్షేమదాయకమన్నారు.క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జన సైనికులు నాయకులకు కార్యకర్తలకు వీరమహిళలకు రూ.ఐదు లక్షలు ఇన్సూరెన్స్ తో పాటు ఏదైనా ప్రమాదం సంభవిస్తే హాస్పిటల్ ఖర్చులకు రూ.ఏభైవేల రూపాయలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం జనసేన టీడీపీ బీజేపీ నాయకులు జనసైనికులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు

ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# ఎమ్మెల్యే సుభాష్ బేటి



నరసాపురం ప్రభాతవార్త :రామచంద్రపురం శాసన సభ్యులు మరియు లేబర్, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ %ం% ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు ఈ రోజు నరసాపురం ఎమ్మెల్యే కార్యలయానికి విచ్చెసారు. ఈ సందర్భంగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆయనను సాధనంగా ఆహ్వానించి నియోజకర్గంలో పలు సమస్యలు గురించి చర్చించి వినతి పత్రం అందించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలాని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు విరమహిళలు తదితరులు పాల్గొన్నారు

# మిస్సింగ్ ఎంపీడీవో కుటుంబాన్ని

## పరామర్శించిన మాధవ నాయుడు



ప్రభాతవార్త నరసాపురం : కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం, కానురు మహాదేవపురం కాలనీ లో నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్, దేవినేని ఉమా తో కలిసి నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు.పరామర్శించారు. వెంకటరమణ చాలా క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేశారని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో అధికారంలో ఉన్న నరసాపురం మాజీ ఎమ్మెల్యే వల్ల వారు చేసిన తప్పులు క్రింది స్థాయి అధికారుల మీదకు నెట్టివేయడం వారిని బాధ్యులు చేయటం వల్ల నిజాయితీ నిబద్ధతగా ఉన్న ఇటువంటి అధికారులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నరసాపురం రేవు పాటదారుడు చెల్లించవలసిన రూ. 55 లక్షలు చెల్లించకుండా ఎంపీడీఓ వెంకటరమణ ను మానసికంగానే కాకుండా బెదిరింపు లతో ఇబ్బంది పెట్టారని కుటుంబ సభ్యులు వాపోయారని అన్నారు. ఎంపీడీవో అదృశ్యం కేసు విచారణ వేగవంతం చేసి, ఎంపీడీవో అదృశ్యానికి కారకులైనవారిని సమగ్రమైన ఎంక్వైరీ వేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

# పని ప్రదేశం లో మహిళను వేధిస్తే కఠిన చర్యలు.



అత్తిలి – జులై 18 ( ప్రభాత వార్త ): పని ప్రదేశంలో మహిళను వేధిస్తే లైంగిక వేధింపుల చట్టం క్రింద చర్యలు తీసికుంటామని ఐసిడి ఎస్ తణుకు ప్రాజెక్ట్ అధికారి బి. ప్రమోద కుమారి తెలిపారు. అత్తిలి మండలం తిరుపతిపురం గ్రామం లోగల ఏ విఆర్ మెరైన్స్ లో మిషన్ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు .మహిళలకు గల హెల్ప్లైన్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి వంద రోజుల కార్యక్రమం ను జయప్రదం చేయాలని కోరారు. మహిళా సంరక్షక కార్యదర్శి రాగసుధ , అంగన్వాడీ కార్యకర్త పార్వతి , లలితకుమారి , చంద్రిక , మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పెనుమదం టీడీపీ నాయకులు మంత్రి నిమ్మలకు ఘనస్వాగతం



పోదూరు, జులై 17,ప్రభాత వార్త : పెనుమదంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం రాష్ట్ర జనవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి ఘన స్వాగతం పలికారు. మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత పెనుమదం రావడంపై నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు దుశ్శాలువ కప్పి, పూలమాలలు, పుష్పగుచ్ఛలతో సత్కరించారు. బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి పెనుమదం గ్రామం అండగా నిలిచిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి మరవలేనన్నారు. నాయకులు, కార్యకర్తలే నా బలమని పేర్కొన్నారు. పెనుమదం నాయకులు, కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదన్నారు. కార్యక్రమంలో సర్పంచి తానేటి బాబురావు తెదేపా గ్రామ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, తెదేపా గ్రామ కార్యదర్శి నూటికుర్తి శ్యాంబాబు, తెదేపా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు దేవరపు దొరబాబు, తెదేపా సీనియర్ నాయకులు తంగెళ్ల సత్యనారాయణ, బోసుపాముల నాగరాజు, గెద్దాడ రాంబాబు, జక్కంశెట్టి నాగరాజు,, చదలవాడ బాబూరావు, కొల్లు రామారావు, ఆళ్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



తణుకు రూరల్: ప్రభాత వార్త :తణుకు ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారాలు గురించి చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు, అనంతరం రహదారులు & భావనాల శాఖా అధికారులతో విస్తృత చర్చలు జరిపి నియోజకవర్గంలో గల ఆర్ &బి రహదారులు అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు రూపొందించి సత్వర చర్యలు తీసుకోవలని ఆర్&బి అధికారులకు నిర్దేశించారు. తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలలో గల వర్షాలకు ధ్వంసమైన రహదారులుకు సత్వర మరమ్మత్తులు చేయవలసిందిగా అదేశించారు. అనంతరం గృహ నిర్మాణశాఖ అధికారులతో కూడా సమీక్షా సమావేశం నిర్వహించి తణుకు నియోజకవర్గం లో ఇళ్ళు లేని వారికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఇవ్వాలని, గత వైసీపీ ప్రభుత్వం లో మంజూరు చేసిన ఇళ్లకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్న వాటిని త్వరగా పరిష్కరించి వారికి బిల్లులు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు వినతిపత్రం



తణుకు రూరల్, ప్రభాతవార్త, :జూలై 18 : ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సంబధిత సిబ్బంది, యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కు అందజేశారు.కార్మికులకు రావల్సిన పి.ఎఫ్ సొమ్ము వారి ఖాతాల్లో జమ చేయకుండా కార్మికులకు ద్రోహం చేస్తున్న 'ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేటు లిమిటెడ్' కాంట్రాక్టు ఏజన్సీని బ్లాక్ లిస్టులో పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని ఏపీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. 150 పడకల తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి కనుగుణంగా పారిశుధ్య కార్మికులను నియమించి పనిభారం తగ్గించాలని కోరారు. అదేవిధంగా రెండు నెలల వేతన బకాయిలు చెల్లించాలని ప్రతీ నెలా సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ కార్యదర్శి డి.పుష్పలత, మార్లపూడి వెంకటలక్ష్మి, పి.విజయలక్ష్మి, పి.రేణుక, వై.రత్నం, ఎం.బేబి, ఎన్.లక్ష్మి, డి.చిన్నా, వి.సూరమ్మ, డి.సాయికుమారి, వి.లక్ష్మి, ఎన్.చింతాలు, టి.భారతి, డి.ప్రసన్నకుమారి, మంగమ్మ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఓమౌజయా యంగ్ స్టార్స్

కైకలూరు జూలై 18 (ప్రభాతవార్త): ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఎస్.ఏ) స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కైకలూరులోని వెలమపేట మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి, సంస్థ వ్యవస్థాపకులు ఎస్.పి.మ్యాస్ట్రో వారి మార్గదర్శకత్వంలో, యువతకోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తిరుమలరిషి, సభ్యులు వంశీ, హుస్సేన్ బాషా, సలహాదారు సత్యనారాయణ, వార్డ్ సభ్యులు గాలి బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దానం ప్రసాద్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగం పై అవగాహన ర్యాలీ.




అత్తిలి – జులై 18 ప్రభాత వార్త ): ప్రతి ఒక్కరికీ హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించే కార్యక్రమములో భాగంగా హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదాలతో తణుకు మున్సిపల్ ఆఫీసు నుండి ర్యాలీ ని నిర్వహించారు. వాహనం నడుపు వారు వెనుక వున్నవారు కూడా హెల్మెట్ ధరించాలని తణుకు జడ్జి ఏ. వి. నాగరాజు అన్నారు. ప్రతి రోజూ ఎన్నో వందల ప్రమాదాలు జరుగుతున్నాయని, కేవలం హెల్మెట్ దరించకపోవటం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారు ఎక్కువ మంది అని తెలిపారు. కారు డ్రైవింగ్ చేసే వారు సీట్ బెల్ట్, బైక్ డ్రైవ్ చేసే వారు హెల్మెట్ ఉపయోగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి వుండి, డ్రైవింగ్ లైసెన్స్ బండి ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తెలియని వారికి హెల్మెట్ వాడకం గురించి తెలియ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కృష్ణ సత్య లత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నాగరాజు సీనియర్ న్యాయవాది కౌరు వేంకటేశ్వర రావు, న్యాయవాది అజయ్ కుమార్, తణుకు టౌన్ ఇన్స్పెక్టర్ యమ్. నాగరాజు, రూరల్ ఇన్స్పెక్టర్ జి. వి వి. నాగేశ్వరరావు,ట్రాఫిక్ ఎస్ ఐ. జానా సతీష్ కోర్టు లైజెన్ ఎస్. కృష్ణ మూర్తి, కోర్టు సూపరింటెండెంట్ లు, ఉద్యోగులు, ఆటోఫీల్డ్ డ్రైవర్లు, పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హెల్మెట్ పై అవగాహన ర్యాలీ



భీమవరం జులై 18 ప్రభాతవార్త : "హెల్మెట్ ధరిస్తే ప్రయాణం సురక్షితమని, ద్విచక్ర వాహనదారులు బండి నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలనీ, లేనిచో ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే అవకాశాలు ఉన్నాయని, వారిపై ఆధారపడ్డవారు అన్యాయమైపోతారనీ, అంతే కాకుండా హెల్మెట్ లేని ప్రయాణం చట్టరీత్యా నేరమనీ, హైకోర్టు ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలుగురువారం హెల్మెట్ పై అవగాహన కల్పించుటకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని" భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ 3 జిల్లా జడ్జి డి . సత్యవతి అన్నారు. హెల్మెట్ పై అవగాహన కల్పించుటకు వన్ –కె –వాక్ జువ్వలపాలెం రోడ్డులో శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ నుండి బయలుదేరి పెద్ద వంతెన వద్ద ఉన్న డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమం లో అదనపు జిల్లా జడ్జి తో పాటు పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం .సోమశేఖర్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) బి . అప్పలస్వామి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి . సురేష్ బాబు, 2వ అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీ డి .ధనరాజు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె .వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ఎ . ప్రసన్న కుమార్, ఉచిత న్యాయవాదులు, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కో కన్వీనర్ నరహరి శెట్టి కృష్ణ, టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి, శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ సి సి విద్యార్థులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొని జయప్రదం చేసారు.

## వరదలో చిక్కుకున్న వారిపై ఎమ్మెల్యే ఆరా



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలంలోని గుబ్బల మంగమ్మ వారిని దర్శించేందుకు వెళ్ళిన భక్తులు 100 మంది వరదలో చిక్కుకుపోవడంతో వారి పరిస్థితిపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురువారం జనసేన మండల అధ్యక్షుడు బుచ్చిరాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి పూర్తి సదుపాయాలు కల్పించాలని సూచించారు. భోజన సదుపాయం,మంచినీరు,షెల్టర్ ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోవాలన్నారు.

## పోలవరం మండలంలో పీవో పర్యటన

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** పోలవరం మండలంలోని వివిధ గ్రామాల్లో కేఆర్.పురం ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజ గురువారం పర్యటించారు. దీనిలో భాగంగా జిల్లెళ్ళగూడెం, మనుగోపుల గ్రామాలను సందర్శించి, ప్రజలతో ముఖాముఖీ నిర్వమించారు. మరో 48 గంటలు వర్షాలు పడే అవకాశం ఉందని, వాగులు పొంగే అవకాశంఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ను సందర్శించారు. వేలేరుపాడు మండలంలో పెదవాగు ప్రాజెక్టు నిండి ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని పీవో సూర్యతేజ తెలిపారు. కేఆర్.పురం ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల కోసం 08821–232221ను సంప్రదించాలని కోరారు.

## కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేకంగా అలంకరణ



కాళ్ల జూలై 18(ప్రభాతవార్త): తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలు స్వామివారి దర్శించుకున్నారు. దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. గోవింద నామస్మరణతో మార్మోగింది. ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అంటూ స్వామివారి నామ స్మరణ చేస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామివారి నామ సంకీర్తన (భజన), భీమవరం శ్రీ రామచంద్ర జీయర్ స్వామి శిష్యులుచే సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు చినఅమిరం వారిచే సహస్ర దీపాలంకరణ సేవ, అష్టోత్తర శతనామార్చన, ఊంజల్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.అరుణ్ కుమార్ సౌకర్యాలు కల్పించారు.

## ఎమ్మెల్యే ఆరిమిల్లిని కలిసిన ఏడిఆర్ డా. శ్రీనివాస్



పెనుమంట్ర–ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.టి.శ్రీనివాస్ తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ను ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాస్ పరిశోధనా స్థానంలో జరిగే పరిశోధనా వివరాలు, ఇతర కార్యక్రమాల గురించి ఆరిమిల్లికి వివరించారు. గత జూన్ లో 1750 క్వింటాళ్ళ ఎం.టి.యు 1318 ఫౌండేషన్ విత్తనాన్ని రైతులకు అందించామని తెలిపారు. అంతేకాక ఎంటియు–3626, ఎంటియు–1224, ఎంటియు–1262, ఎంటియు–1310, ఎంటియు–1271, స్వర్ణ వంటి రకాలను కూడా రైతులకు అందించామని తెలిపారు. రాబోయే శత వసంత వేడుకలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు. శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పరిశోధనా స్థానం లో కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అంతేకాక మారుతున్న పరిస్థితులకు అనువైన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించవలసిన బాధ్యత శాస్త్రవేత్తల పై ఉన్నదని తెలిపారు. విపత్కర పరిస్థితులలో గ్రామాలలో పర్యటించి రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించాలని కోరారు. వీలు చూసుకొని పరిశోధనా స్థానాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు.

## జన సేన కార్యకర్త వైద్యం నిమిత్తం ఎమ్మెల్యే సహాయం.



అత్తిలి – జులై 18 ( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం సూరంపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త మాదాసు తులసి దుర్గా ధనసాయి ఆరోగ్య అవసరాల నిమిత్తం 10 వేల రూపాయలు తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అందజేశారు. ఇటీవల అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న ధనసాయి ఆరోగ్య అవసరాల నిమిత్తం 10 వేల రూపాయలు క్యాంపు కార్యాలయంలో అందించారు. వారి వెంట నాయకులు జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ తోనే ప్రాణరక్షణ జిల్లా అదనపు జడ్జి శైలజ



నూజివీడు, జూలై18 ప్రభాతవార్త: ద్విచక్ర వాహన చోధకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , అవగాహన కల్పిస్తూ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్ పర్సన్ 15వ అదనపు జిల్లా జడ్జి ఏ. నాగ శైలజ అన్నారు. గురువారం నూజివీడు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోర్టు ఆవరణములో జరిగిన కార్యక్రమంలో 15వ అదనపు జిల్లా జడ్జి ఏ. నాగ శైలజ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడం వలన ప్రాణాపాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు హెల్మెట్ ధరించాలని, లేనియెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో అనుకోని విధంగా ప్రమాదం సంభవిస్తే హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. వాహన చోదకులు బయటకు వెళ్లేటప్పుడు తమపై ఆధారపడిన కుటుంబాలను జ్ఞప్తికి తెచ్చుకోవాలని, రోడ్డుపై జరగబోయే ప్రమాదాలను ముందుగా ఊహించి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. తాజాగా హైకోర్టు వారి ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. కొద్దిపాటి అజాగ్రత్త చివరికి ప్రాణాలు కోల్పోయేలా చేస్తుందని అన్నారు. కుటుంబ యజమాని లేకపోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందరి క్షేమం కోసం అన్ని ప్రభుత్వ శాఖలు, కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు కలసి వాహన చోదకులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే నూజివీడు పట్టణంలో న్యాయవాదులంతా కలసి హెల్మెట్ ధారణపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్కే పెదఖాసిం, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కే హరిబాబు, ఫస్ట్ క్లాస్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు, సెకండ్ క్లాస్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం శివ పార్వతి, స్పెషల్ మెజిస్ట్రేట్ వీ కృష్ణమూర్తి, నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి సత్య ప్రకాష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం తోనే అన్నా క్యాంటీన్ - మంత్రి రామానాయుడు

## పాలకొల్లులో ఐదేళ్లుగా కొనసాగుతున్న భోజనాలు




పాలకొల్లు ప్రభాతవార్త: జగన్ అధికారంలోకి రాగానే పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను అర్ధాంతరంగా రద్దు చేశాడని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గురువారం దాతల సహకారంతో ఆయన ఐదేళ్లుగా కొనసాగిస్తున్న అన్నా క్యాంటీన్ ఉచిత భోజనాలను రోగులు, వారి బంధువులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ మూసివేసిన రోజున వచ్చిన పేద ప్రజలు ఉసురుమని ఉండగా హెూటల్ నుంచి భోజనాలు తెచ్చి పెట్టడం జరిగిందని వారి కళ్ళల్లో కనిపించిన ఆనందం చూశాను అన్నారు. కష్టమైన సరే పాలకొల్లులో అన్న క్యాంటీన్ కొనసాగించాలని పిలుపు ఇవ్వగా దాతల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఆనాటి నుంచి ఇప్పటివరకు పేదల ఆకలి బాధ తీర్చేలా భోజనాలు పెడుతున్నామని మొదట్లో అన్న క్యాంటీన్ వద్ద మొదలుపెట్టిన ఆ తర్వాత మొబైల్ వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పెడుతున్నమని మంత్రి రామానాయుడు చెప్పారు. ఆనాడు టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆకలి తీర్చేందుకు రూ 15 రూపాయలకే రెండు పూటల భోజనం, ఉదయం టిఫిన్ అందించేలా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మళ్లీ పేదలకు ఆకల బాధ తీర్చేలా వచ్చే ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తాను స్వయంగా భోజనాలు వడ్డించడం వ్యక్తిగతంగా ఆనందంగా ఉందన్నారు.

## కైకలూరులో ప్రారంభమైన జనసేన సభ్యత్వాల నమోదు



కైకలూరు జులై 18 (ప్రభాతవార్త) : జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో పెద్ద మసీద్ సెంటర్ వద్ద కైకలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు బెల్లపు కొండ వెంకన్న బాబు ఆధ్వర్యంలో జులై 18 నుండి 28 వరకు జరగనున్న 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వెంకన్న బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలందరూ ఈ క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించుకొని కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు. జనసైనికులు అందరూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఏబీబీఎస్ స్టేట్ వైట్ ప్రెసిడెంట్ హ్యూమన్ రైట్స్ సెల్ మెంబెర్ ఉచ్చుల సుజాత మాట్లాడుతూ జనసేన పార్టీలో ఉంటూ క్రమశిక్షణ దాటి ప్రవర్తించిన వారిని హై కమాండ్ దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పార్టీకి చెడ్డ పేరు తెచ్చిన వారిని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం సభ్యత్వాలు నమోదు చేసే వారిని ప్రోత్సహించేందుకు వెంకన్న బాబు ఎక్కువ సభ్యత్వాలు చేసే వాలంటీర్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారు.ప్రథమ బహుమతి రూ 7777లు,ద్వితీయ బహుమతి రూ 5555లు, తృతీయ బహుమతి రూ 3333 లు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల అధ్యక్షులు ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, జనసేన నాయకులు మైగాపుల రామాంజనేయులు, ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు, చెన్నం శెట్టి నందకిషోర్, వేల్పూరి నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నారుమడిలో నీరు ఎక్కువగా ఉంచకండి



చాట్రాయి, జులై 18, ప్రభాతవార్త : రాబోయే రెండు రోజుల్లో వర్షాలు అధికంగా పడతాయని వాతావరణ శాఖ సూచిస్తునందున నారుమడులలో నీరు అధికంగా ఉండకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. నీరు అధికంగా ఉంటే కాలువ ద్వారా బయటికిపంపాలని నారుమడి మూడు నాలుగు రోజుల కన్నా వేట మునిగి ఉంటే గాలి తగిలేలా చేసుకుని ఐదు సెంట్లు నార్మాడికి ఒక కేజీ యూరియా మరియు ఒక కేజీ పొటాషియం వేసుకోవడం ద్వారా మారుమడికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన తెలిపారు. తెగుళ్ళ బారిన పడకుండా ఒక లీటర్ నీటికి ఒక గ్రాము కార్బన్డిజం మరియు మాంకో జబ్ పిచికారి చేసుకోవాలని చెప్పారు. వరి నాట్లు వేసి పిలక దశలో ముంపుకు గురైనట్లయితే నీటిని బయటికి పంపి పై పాటుగా ఒక ఎకరానికి 20 కిలోలు యూరియా మరియు 20 కిలోలు పొటాష్ వేయడం ద్వారా మొక్కలు ముంపు ప్రభావం నుండి తట్టుకుంటాయని చెప్పారు. అంతేకాక వరి నాట్లు వేసేటప్పుడు వరి నారు కట్టలను మొదట ఉండే కొనలను పెంచడం ద్వారా కాండం తొలుచు పురుగు లార్వాలను తప్పించుకోవచ్చు అని మరియు క్లోరిఫైరీ ఫాస్ ఒక లీటర్ నీటిలో మూడు ఎం.ఎల్ ముంచి నాటిన యెడల పురుగుల నుండి పంటను రక్షించుకోవచ్చు అని ఈ ప్రభావం 15 నుండి 20 రోజులు పంటను కాపాడుతుందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా సందేహాలు ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# జనసేన పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం



చాట్రాయి,జులై 18, ప్రభాతవార్త : జనసేన పార్టీని బలోపేతం చేయటమే లక్ష్యంగా క్రియాశీల సభ్యత్వలకు శ్రీకారం చుట్టినట్లు జనసేన మండల ఉపాధ్యక్షులు తుమ్మల జగన్ చెప్పారు. గురువారం చాట్రాయిలో సభ్యత్వ కార్యక్రమాల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే 5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని జన సైనికులు దీనిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జనసేన సభ్యత కార్యక్రమాలుగురువారం నుండి ప్రారంభమయ్యాయని ఈ నెల 28 వరకు కొనసాగుతాయని ఆయన చెప్పారు.మండలంలో అన్ని గ్రామాలలో జనసైనికులు పర్యటించి అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగే విధంగా వ్యూహరచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తగరం సురేష్, దుర్గాప్రసాద్, ఆకాష్, పి జగన్, కే రాము, సవరం రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్మికులకు స్థలం కేటాయించేందుకు ఎమ్మెల్యే అంగీకారం.



అత్తిలి – జులై 18 ( ప్రభాత వార్త ):తణుకు పట్టణంలోని పాత ఇనుము స్క్రాఫ్ లోడింగ్ కార్మికులకు స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. కార్మికుల కు అవసరమ్మైన స్థలం లేకపోవడంతో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కప్పల వెంకన్న సెంటర్ వేల్పూర్ రోడ్ లో పని వచ్చేవరకు రోడ్లపై షాపుల వద్ద కూర్చుంటున్నామని కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. లారీ వచ్చిన వెంటనే లారీపై వెళ్ళాలని అప్పుడు తమ సైకిళ్ళు, మోటార్ సైకిల్ ఎక్కడ పెట్టాలో తెలియడం లేదని తెలిపారు. కూర్చోవడానికి స్థలం కూడా లేదని ఎమ్మెల్యే రాధాకృష్ణ కి చెప్పారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి స్థలం ఇప్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# మిషన్ శక్తి పై అవగాహన కార్యక్రమం.



ఉండి. జులై18. ప్రభాతవార్త.:వందరోజుల మిషన్ శక్తి పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు పరిధిలోని కోలమూరు సెక్టర్ పరిధిలో అంగన్వాడి కేంద్రంలో మిషన్ శక్తి పై వందరోజుల అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ వాణి విజయరత్నం సూపర్వైజర్ కె వెంకట నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జూన్ 21 నుండి అక్టోబర్ 4 వరకు అంగన్వాడి కేంద్రాలలో మిషన్ శక్తిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలింతలు గర్భిణీలు తమ పిల్లలు పుట్టిన 21 రోజుల్లోపు పుట్టినరోజు సర్టిఫికెట్లు తీసుకొని ఆధార్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని ప్రదర్శించేలా చూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆట వస్తువులతో విద్య నేర్పించి వారి మేధాశక్తి పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను విలేజ్ వైద్యం ద్వారా పరిష్కరించటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, బాలింతలు, గర్భిణీలు, పాల్గొన్నారు.

# 100డేస్ స్పెషల్ ఎవెరనెస్ ప్రోగ్రామ్

కాళ్ల , జూలై18 (ప్రభాతవార్త) : బిడ్డ పుట్టిన 21 రోజుల్లో పుట్టిన తేదీ సర్టిఫికెట్ తీసుకుని ఆధార్ నమోదుచేయించుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ సూర్యకుమారి అన్నారు. మండలంలోని పెదఅమిరంలో 100డేస్ స్పెషల్ ఎవెరనెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య కుమారి మాట్లాడుతూ ఆకివీడు ప్రాజెక్ట్, కాళ్ళ సెక్టార్ పరిధిలోని నిర్వహిస్తున్న మిషన్ శక్తి 100డేస్ స్పెషల్ ఎవెరనెస్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. పిల్లలు ప్రతి ఒక్కరిలో వున్న నైపుణ్యాలను ప్రదర్శించేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## దారి మళ్ళిన నాడు - నేడు నిధులు విడుదల చేసి పనులు పునఃప్రారంభం చేయాలి - డి ఆర్.ఓ.కు తోట గంగ రాజు వినతి



భీమవరం జులై 18 ప్రభాతవార్త : భీమవరం మండలం తుందుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు నాలుగు అదనపు తరగతి గదులు నిర్మాణం నిమిత్తం నాడు-నేడు పథకం లో 48 లక్షల రూపాయిలు మంజూరు అయ్యి, పాఠశాల విద్యా కమిటీ నేతృత్వంలో వర్క్ కమిటీ చేపట్టిన నిర్మాణం పనులు నత్తడకన జరుగుతుండగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో మంజూరు అయ్యిన నిధులు మండలంలో ఇతర పాఠశాలలకు మళ్లించడం వలన నిర్మాణ పనులు ఆగిపోయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి సదరు నిధులను వెంటనే విడుదల చేసి, నిర్మాణ పనులను పునః ప్రారంబించాలని నేడు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట గంగ రాజు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ జె.ఉదయ్ భాస్కర్ కు వినతిపత్రం ఇవ్వగా వారు సమగ్ర శిక్షా అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరసవల్లి మణికంఠ పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

### ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి



పెనుమంట్ర, జూలై-18, ప్రభాతవార్త: పార్టీలకుఅతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షులు కర్రీ వెంకటనారాయణ రెడ్డి( వాసు రెడ్డి) మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను కోరారు. గురువారం ఉదయం పోడూరు మండలం కొమ్ము చిక్కాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఎంపికైన సందర్భంగా పితాని సత్యనారాయణను పెనుమంట్ర మండలం ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అభినందించారు. ఎన్నికల్లో ఎవరి పార్టీకి వారు ఓట్లు వేస్తారని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిదులను కలుపుకుంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నది తన లక్ష్యమని పితాని సత్యనారాయణ వివరించారు. ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు సేవ చేసేందుకు ఎంపిక కాపడ్డారని, ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్రమండల పరిషత్ అధ్యక్షుడు కర్రి వెంకటనారాయణ రెడ్డి, (వాసు) మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాసం శెట్టి కిరణ్ ఈది అనిత పెనుమంట్ర ఎంపీటీసీ చింతపల్లి మంగాదేవి నెలమూరు ఎంపీటీసీ నాగరాజు లక్ష్మి, జుత్తిగ ఎంపీటీసీ మండ్రు శాంతి కుమారి, ఆలమూరు ఎంపీటీసీ పలివెల ఆశలత, సత్యవరం ఎంపీటీసీ గెద్దం ఈశ్వరుడు, సర్పంచులు వనుం సూర్యనారాయణ, తమనంపూడి వీర్రెడ్డి, ముదునూరి నాగరాజు, గూడూరి దేవేంద్రుడు, కాకర రాజేశ్వరరావు, బుర్ర రవికుమార్ కుచ్చర్లపాటి మంగ తాయారు, కొవ్వూరి మధువాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు



పోడూరు, జూలై-18, ప్రభాతవార్త: విద్య సమాజంలో ఏ వ్యక్తినైనా ఉన్నతమైన స్థానానికి చేర్చుతుందని జిన్నూరు డీసీసీబీ మాజీ డైరెక్టర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు, తెదేపా సీనియర్ నాయకులు దేవళ్ల ప్రసాద్ అన్నారు. గురువారం జిన్నూరుకు చెందిన 'మన కోసం మనం' స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జిన్నూరు పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం దాత దేవళ్ల ప్రసాద్ రూ.10.00 వేల ఆర్థిక సాయంతో విద్యార్థులకు రాత పుస్తకాలు, విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అనువైన మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ఉన్నచోటనే విద్యను అభ్యసించి తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉజ్వల భవితకు విద్య ఎంతో అవసరమని, ప్రతివిద్యార్థి చిన్నతనం నుంచి లక్ష్యంతో పట్టుదలతో చదవాలని అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న పేదలకు, విద్యాభివృద్ధికి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రసాద్ అభినందించారు. సంస్థ అధ్యక్షులు పడాల పెద్దిరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతిఒక్కరిని ఆదుకోవాలని దాత దేవళ్ల ప్రసాద్ సాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కలిశెట్టి కనకారావు, కలిశెట్టి లక్ష్మి, పడాల కృష్ణవేణి, సిద్ధార్థ, ఉదయ్, కేతలి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టండి: ఎమ్మెల్యే ఆరిమిల్లి.




అత్తిలి – జులై 18 ( ప్రభాత వార్త ):తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ క్యాపు కార్యాలయం లో పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి నియోజకవర్గం లో ని సమస్యలు వాటి పరిష్కారాల పై చర్చించారు. నీటి పారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్స్ తో ను, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. రహదారులు అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు రూపొందించి సత్వర చర్యలు తీసుకోవలని అధికారుల ను ఆదేశించారు. . తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలలో గల రహదారులుకు సత్వరం మరమ్మత్తులు చేయవలసిందిగా అదేశించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తణుకు నియోజకవర్గం లో ఇళ్ళు లేని వారికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఇవ్వాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం లో మంజూరు చేసిన ఇళ్లకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్న వాటిని త్వరగా పరిష్కరించి వారికి బిల్లులు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఏలూరు జిల్లా ప్రజలకు ఎంపీ విజ్ఞప్తి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్కుమార్ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లాలో అత్యధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అందరినీ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఎం.పీ మహేష్కుమార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. వేలేరుపాడు పెదవాగులో కొట్టుకుపోయిన వారి ఆచూకీ కోసం అవసరమైతే హెలీకాప్టర్‌ను వాడాలని అధికారులకు సూచించారు. వైరల్ ఫీవర్స్, ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అత్యవసర పరిస్థితులు దృష్ట్యా వైద్యులను, శానిటరీ డిపార్ట్మెంట్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ఏలూరు ఎం.పీ మహేష్కుమార్ అత్యవసర సమయంలో ఈ కింద నెంబర్లను సంప్రదించాలని సూచించారు. 9885519299, వరద సహాయ నంబరు 1800 233 1077ను సంప్రదించాలని ఎంపీ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గజ్జరపు సత్య సురేష్ కుమార్ కు మాతృవియోగం



పోడూరు, జులై 18,ప్రభాతవార్త: పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు, ఆంధ్రప్రభ రిపోర్టర్ గజ్జరపు సత్య సురేష్ కుమార్ మాతృమూర్తి గజ్జరపు కళ్యాణి (83) గురువారం మృతి చెందారు. నేడు ఉదయం 8 గంటలకు 17వ వార్డు ముఖ దారమ్మ గుడి సమీపంలో చిత్రాయి చెరువు గట్టు నుండి అంతిమ సంస్కారం నిర్వహిస్తారని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ తెలిపారు. కళ్యాణి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, పాలకొల్లు ప్రెస్ క్లబ్ తరఫున సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు తెలిపారు.



# నేను ఒక రైతు బిడ్డనే! రైతు కష్టం నాకు తెలుసు

## మంత్రి రామానాయుడు



పోడూరు, జూలై-17, ప్రభాతవార్త: నేను ఒక రైతు బిడ్డనేనని, రైతు కుటుంబంలో నుండి వచ్చిన వాడినని, రైతుల కష్టం తనకు తెలుసని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం రావిపాడు గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ పెన్మేత్స విజయలక్ష్మి రంగరాజు ఆధ్వర్యంలో మంత్రి రామానాయుడు చేతుల మీదుగా నాలుగు గ్రామాలను కలిపే ఆర్ అండ్ బి రోడ్డుకు రూ. 289.45 లక్షల పనులకు, మరో రూ.10.00 లక్షలతో రావిపాడు ఇండ్ల కాలనీల వద్ద సిసి రోడ్డుకు పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి డా.రమానాయుడు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం, పారిశ్రామిక రంగం, రహదారులు, శాంతిభద్రతలు బాగుండాలన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ, ఈ రోజు యన్ డి ఏ ప్రభుత్వం అభివృద్ధికి స్వీకారం చుట్టామన్నారు. రైతు సంక్షేమానికి, రైతు లాభ సాటి వ్యవసాయం అందించుటకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రధాన ఏజెండా అన్నారు. సివిల్ సప్లై కార్పోరేషన్ చూపించి జగన్ రూ. 36.00 వేలు కోట్లు అప్పులు తీసుకుని రైతులకు చెల్లించకుండా ప్రక్కదారి పట్టించాడని మంత్రి అన్నారు. రాష్ట్రంలో డ్రైన్స్, కాలువల్లో గుర్రపు డెక్క, తూడు తొలగించు టకు 960 పనులకు రూ.90.00 కోట్లు కేటాయించి, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఆనాడు ప్రధానమంత్రి ఆటల్ బిహార్ వాజపేయి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలసి రాష్ట్రంలో ఆరు లైన్లు, నాలుగు లైన్లు జాతీయ రహదారులకు శ్రీకారం చుట్టి, రాష్ట్రంలో జాతీయ రహదారులకు ఎంతో కృషి చేశారని అన్నారు. విశాఖ పట్నం ప్రయాణం ఆనాడు ఒక్క రోజు పట్టేదని, జాతీయ రహదారుల అభివృద్ధి వలన ఈ రోజు కేవలం కొన్ని గంటలు సమయంలోనే చేరుకుంటున్నామని అన్నారు.

## మండా జన్మదినం సందర్భంగా నిరుపేదలకు పౌష్టికాహార పంపిణీ



పెనుమంట్ర, జూలై-18, ప్రభాతవార్త: కల్మషం లేని అనాధ పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారికి పౌష్టికాహారం . అందజేయడం మరింత సంతోషాన్ని ఇచ్చిందని మండా ప్రసాద్ అన్నారు. గురువారం మండల తెలుగుయువత అధ్యక్షులు స్థానిక పెనుగొండ 9వ వార్డ్ మెంబర్ మండా ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు పెనుగొండ మానవత సంస్థ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పేదలకు సుమారు రూ.10.00 వేలు విలువైన పౌష్టికాహార ప్యాకెట్ లను ఎన్.ఆర్ కే విల్లా నందు జరిగిన సమావేశం లో పంపిణి చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ విజయ రామ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ మస్తాన్,

# ప్రతీ వ్యక్తి హెల్మెట్ ధరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం జంగారెడ్డిగూడెంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్.కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో హెల్మెట్ ఉపయోగాలను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి హెల్మెట్ ఉపయోగాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రయాణంచేసే ప్రతీ వ్యక్తి హెల్మెట్ ధరించేటట్లుగా చైతన్యపర్చాలని సూచించారు. న్యాయవాదులు, కోర్టుస ఇబ్బంది, పోలీస్ సీఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సీఐ రాజేష్ హెల్మెట్ ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద జరిగిన అవగాహన సదస్సులో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సీఐ పి.రాజేష్, ఎంఈవో బి.రాముడు, బార్ అసోసియేషన్ పధ్రాన కార్యదర్శి విత్తనాల రాజు, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

# నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు.

## ఇళ్లలోని కి చేరిన వర్షపు నీరు.. నీట మునిగిన వరి నాట్లు.





ఉండి. జులై18.ప్రభాత వార్త : గత రెండు రోజుల గా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీటి మునిగాయి. గ్రామాలలో డ్రైన్లు పొంగి రోడ్లపైకి మురికి నీరు చేరుతుంది. ఎడతెరిపి లేని వర్షానికి డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయి. పల్లపు ప్రాంతాల్లో ఇళ్లల్లోనికి నీరు చేరి ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో సీసీ రోడ్లు నీటిలో నాన్తున్నాయి. వాహనాల రాకపోకులకు తీవ్రవాటంకం కలిగిస్తున్నాయి. మరోపక్క మురుగు డ్రైన్లు బిగేసుకుపోవడంతో వరి నాట్లు నీట మునిగాయి . నీట మునిగిన వరి నాట్ల చూసిన రైతులు గుండె చెరువు అవుతుంది. ఇదేమి వర్షం రా బాబు అంటూ లబోదిబోమంటూ ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఉప్పులూరు, పాందువ, ఎండగండి, కోలమూరు, ఉండి, ఆరేడు, ఉనుదురు, గ్రామాలలో వరి నాట్లు ఆకుమడులు నీటి మునిగి దర్శనమిస్తున్నాయి. ఎప్పుడు వర్షం తెరిపిస్తుందని రైతన్నలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలు ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేయటమే కాకుండా రైతులు పాలిట శాపంగా మారాయి.

## ప్రజల ప్రాణరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం - ఆర్డీవో అద్దయ్య

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్‌లోని 10 మండలాల్లోని ప్రజల ప్రాణరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీవో కే.అద్దయ్య తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు. వేలేరుపాడు మండలం కోయ మాధవరం, అల్లూరి నగర్ మధ్యలో ప్రమాదవశాత్తు వరదలో కొట్టుకుపోయిన ఐదుగురు సురక్షితంగా ఉన్నారన్నారు. తెలంగాణా రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నారాయణపురం కట్ట మైసన్నగుడి వద్ద వరదలో చిక్కుకుపోయిన 30 మందిని హెలీకాప్టర్ సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారని, వారంతా క్షేమంగా ఉన్నారన్నారు. తెలంగాణా రాష్ట్ర అధికారులకు జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ అధికారులు కూడా సహకరిస్తున్నారన్నారు. పెదవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఈ డివిజన్‌లోని వేలేరుపాడు మండలంలోని 11 గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని తెలిపారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వరద ప్రాంతాలను సందర్శిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారన్నారు. వరదలు, వర్షాలు తగ్గిన తర్వాత పంట నష్టంపై అంచనాలు వేస్తామన్నారు.

# ఏజెన్సీలో పొంగిన వాగులు వంకలు, సహాయ చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి,



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : గత రాత్రి నుండి ఏలూరు ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలకు ఒక్కసారిగా వాగులు వంకలు ఉగ్రరూపం దాల్చాయి. ఏజెన్సీ మండలాలైన బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో వాగులన్ని పొంగి పొర్లడంతో రాకపోకలు ఒక్కసారిగా స్తంభించాయి. దీంతో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వరద సహాయక చర్యల్లో పాల్గొని బాధితులు ధైర్యం చెబుతూ బాసటగా నిలిచారు. ఇది ఇలా ఉంటే తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం నారాయణపురం మైసమ్మ ఆలయం వద్ద ఉన్నా వాగులో చిక్కుకున్న వారిని ఎమ్మెల్యే బాలరాజు సంఘటన స్థలానికి చేరుకుని హెలికాప్టర్ సాయంతో రక్షించారు. అంతేకాకుండా వేలేరుపాడు మండలం కోయ మాదారం వద్ద కారు కొట్టుకుపోయిన సంఘటనలో రుద్రం కోటకు చెందిన ఐదుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో ఎక్కడ ఎలాంటి ప్రాణా నష్టం జరగకుండా అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ సహాయక చర్యలు చేపట్టింది.

**ప్రజలు అప్రమత్తంగా ఉండండి-ఎమ్మెల్యే చిర్రి:-**



ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కురుస్తున్న తరుణంలో ప్రజలు ఇంటికే పరిమితం కావాలని, ప్రయాణాలు మానుకోవాలని సూచించారు. ప్రజలకు కూటమి శ్రేణులు బాసటగా నిలవాలని కోరారు. ప్రమాదకరంగా పొంగే వాగులు వద్ద పహార కాయాలన్నారు. ప్రజలు అధైర్య పడద్దని బాలరాజు తెలిపారు. ఐటిపిఓ పివో సూర్య తేజ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా శుక్రవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించబడిందని, ఎవరు కాలువలు కల్వర్టులు దాట వద్దన్నారు. ప్రయాణాల సైతం వాయిదా వేసుకోవాలని కోరారు.

# ఈ కాలంలో వ్యాధులను ఎదుర్కోవాలంటే !



కాలం మారుతున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంలపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు,కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు-చేర్పులు చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాల గురించి తెలుసుకుందాం..

**.రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు!........** వర్షాకాలంలో తీగ జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి,కాకర, బీరకాయలతోపాటు క్యారట్, చిలగడదుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవనీనన జీర్ణాశయలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో ఆపటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు-చిరుధాన్యాలు...** వర్షాకాలంలో రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు..వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో లభించే సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు.



ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు.

**పప్పుల్లో పోషకాలెన్నో...** కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో-ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తాయి. ఇక వీటిలో మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారు చేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి



అప్పడాలు.. ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు తోడ్పడతాయి.

**వాడిన నూనె వద్దు ....** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా



కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిగా బజ్జీలు, పకోడీలు లాంటివి తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాలు తయారీకి వాడకూడదు. మన తీసుకునే ఆహారంలో విటమిన్‘డి’ అత్యవసర కొవ్వులుండేలా చేసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులురక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడానికి తోడ్పడతాయి.

# కాలుష్య బ్యాగ్‌లకు ప్రత్యామ్నాయం

**టిక్.. టిక్..టిక్.. టైంబాంబ్! ఎక్కడో లేదు. మీ చేతుల్లోనే ఉంది! అదిరిపడినా.. ఎలా అని ఆశ్చర్యపోయినా వాస్తవం అదే. అది మరేదో కాదు..నిత్యావసరాల కోసం మనం ఉపయోగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్. ఎన్నో కాలుష్యాలకు కారణమవుతోన్న వీటికి ప్రత్యామ్నాయం ఆలోచించి పెడుతున్నారీ మహిళలు..**

అది కలహారి ఎడారి. అక్కడ ఓ తెగ నివాసం ఉంటోంది. ఓ రోజు వాళ్లకి గాల్లో వెళ్తునన విమానం నుంచి కోలా బాటిల్ ఒకటి కింద పడి దొరుకుతుంది. అక్కడున్న జంతువులు, ఎడారి చెట్ల మాదిరిగానే ఇది కూడా దేవుడిచ్చిన ప్రసాదం అనుకుని జాగ్రత్తగా చూసుకుంటారు ఆ తెగ ప్రజలు. తర్వాతనతర్వాత ఆ సీసాతో వాళ్లలో కలహం రాజుకుంటుంది. అది భగవంతుడే ఇచ్చినా సరే తన జాతికి హాని చేసే ఆ సీసా వద్దనుకుని దూరంగా పారేసి వస్తాడు ఆ తెగ నాయకుడు. ‘గాడ్స్ మస్ట్ బి క్రేజీ’ అనే పాత ఇంగ్లిష్ సినిమా కథ ఇది. ప్లాస్టిక్‌తో వచ్చే సమస్యలన్నీ మనకి తెలిసినా మనం మాత్రం వాళ్లలా వదిలించుకోకుండా ఇంకా వాటిని పట్టుకుని వేలాడుతున్నాం. కానీ ఈ మహిళలు మాత్రం ప్రత్యామ్నాయాలు చూపిస్తున్నారు.

**గుర్రపు డెక్కతో.....** చెరువులు, కాలువల నిండా అల్లుకునే కలుపుమొక్క గుర్రపు డెక్క గురించీ, అది వ్యసాయానికి చేసే నష్టం గురించి తెలియని వారుండరు. వాటితోనే అందమైన బ్యాగులు తయారు చేస్తున్నారు నరతిసూర్‌లోని కిడ్స్ (కొట్టాపురం ఇంటగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ) అనే సంస్థకు చెందిన 600 మంది మహిళలు. అలప్పుళ జిల్లాలోని నీలమ్‌పూర్ పంచాయతీకి చెందిన వీళ్లు ఎన్నో ఏళ్లుగా గుర్రపు డెక్కల సేకరణనే వృత్తిగా ఎంచుకున్నారు. వీటని ఎండబెట్టి కిలో పది రూపాయలకు అమ్ముతున్నారు. మొగలి, తాటాకులనీ సేకరిస్తుంటారు. వీటిని తమిళనాడుకు చెందిన మహిళలు అందమైన బ్యాగులుగా మారుస్తున్నారు. కొవిడ్ సమయంలోనూ ఈ బ్యాగులకు డిమాండ్ తగ్గలేదు. మరోపక్క గుర్రపుడెక్క తొలగింపుతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులనూ అడ్డుకుంటున్నారు. అలాగే ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లోనూ బ్యాక్‌టు బాస్కెట్, హైప్యాక్ వంటి సంస్థలు గుర్రపుడెక్కతోనే సంచులని తయారుచేస్తున్నాయి. ప్యాకింగ్‌లోనూ వీటిని వాడుతున్నారు.

**పసుపు బ్యాగు ఉద్యమం...** ఇప్పుడంటే ప్లాస్టిక్ సింగిల్ యూజ్ బ్యాగులు వాడుతున్నాం కానీ. గతంలో బయటకు వెళ్లేటప్పుడు చేతిలో ఒక సంచీ పెట్టుకుని వెళ్లేవాళ్లం. తమిళనాడులో అయితే తప్పనిసరిగా ఓ పసుపు సంచీ వెంటబెట్టుకుని వెళ్లేవారు. తిరిగి ఆ పద్ధతి వస్తే ప్లాస్టిక్‌ని తగ్గించుకోవచ్చని తమిళనాడులో ‘మీండుమ్ మంజాపై’ ఉద్యమం లేవనెత్తారు ఐఎఎస్ అధికారిణి సుప్రియాసాహు. బీచ్‌ల దగ్గర ప్రత్యేకంగా వీటికోసం కియోస్‌లనీ ఏర్పాటు చేశారు. కాయిన్ వేస్తే సంచి చేతికొస్తుంది.



సుప్రియాసాహు.

**వైరు బ్యాగులతో..** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు లేని రోజుల్లో మనలో చాలామంది వైరు బుట్టలు అల్లేవారు. ఎక్కడికెళ్లినా అది చేతిలో ఉండేది. ఇప్పుడా వైరు బుట్టలే మళ్లీ ఫ్యాషన్ అయ్యాయి. తమిళనాడుకు చెందిన అత్తాకోడళ్లు సరస్వతీ, అబీలు స్థానిక మహిళలకు ఉపాధినిస్తూ.. ఈ వైరు బుట్టల్ని సారస్ పేరుతో దేశవ్యాప్తంగా విక్రయిస్తున్నారు. బలంగా, ఎక్కువ కాలం మన్నే ఈ బుట్టలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.



అబీ

**కరువు నేర్పిన పాఠంతో...** చిత్తూరులోని చిన్న గ్రామం పాలగుట్టపల్లె. గతంలో ఆ ఊరు ఎక్కడుందో గూడుల్‌లో వెతికినా దొరికేది కాదు. అలాంటిది ఇప్పుడు పాలగుట్టపల్లె గురించి నలుగురికీ తెలిసిందంటే కారణం అక్కడ వస్త్రంతో చేసే సంచుల వల్లే. కొన్నేళ్ల క్రితం అక్కడ కరవు వల్ల వ్యవసాయంలో నష్టాలు పలకరించాయి. మరో దారిలేని అతివలు తమకు తెలిసిన కుట్టుపనినే ఉపాధిగా మార్చుకుని బ్యాగులు కుట్టడం ప్రారంభించారు. వాళ్లు కుట్టే టొటే, కాన్వాస్ బ్యాగులకి ఎంత పేరు వచ్చిందంటే ఆ ఊరి పేరుతోనే పాలగుట్టపల్లె బ్యాగులని పిలవడం మొదలు





పెట్టారు. సస్టెయినబుల్ మెటీరియల్‌తో తయారుచేసిన ఈ బ్యాగులు బాగా మన్నుతాయి. కాయగూరల మార్కెట్‌కి వెళ్లినప్పుడు కొత్తిమీరకో కవరు, కాకరకాయలకో కవరు అని కాకుండా అన్నింటినీ విడివిడిగా వేసుకోవడానికి వీలుగా ఆరు కంపాంట్‌మెంట్లున్న కాన్వాస్ బ్యాగులు దొరుకుతున్నాయి. వీటిని వాడితే ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గించుకోవచ్చు.

**చెలి చిట్కా** జామాకులను మెత్తగా నూరి కట్టుటవలన కీళ్లనొప్పులు తగ్గుతాయి



పొద్దున్నే బ్రెడ్ టోస్ట్, అనే ఆమ్లెట్, ఆపైనపొరటు.. ఇలా ఏది చేయాలన్నా గుడ్లే కదా కావాలి. కానీ కేక్స్ లాంటి వాటిల్లో తెల్ల సొన వరకే అవసరం. అలాంటప్పుడు పచ్చసొనను చితకకుండా

## పచ్చసొనను వేరుచేస్తుంది

వేరుచేయడం కొంచెం కష్టమైన వ్యవహారమే. ఆ శ్రమను తగ్గించడానికే ‘యోక్ సెపరేటర్’ వచ్చింది. రెండు అరల టిఫన్ డబ్బాలా ఉంటుందీ పరికరం. పై డబ్బా మధ్యలో క్రాకర్ టూల్ ఉంది. కొనదేలి ఉన్న దాని మీద గుడ్డు పగలగొడితే చాలు తెల్లసొన కిందికి జారి, యోక్



మిగులుతుంది. ఇలా ఒక్కోసారి ఐదింటిని విడగొటవచ్చు. గుడ్లు ఉపయోగించే ప్రతి ఇంట్లో ఉండాల్సిన సాధనం ఇది.

# మొక్కలకు సాయమిద్దాం !

తోట, బాల్కనీలో మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి ఎరువులెలా వేస్తామో, అవి సవ్యంగా ఎదిగేలా చేయడానికి సాయాన్నీ ఇవ్వాలి. ఇందుకోసం మార్కెట్‌లో పలురకాల ‘గార్డెన్ స్టేక్స్’ లభ్యమవుతున్నాయి.



**రింగ్ ఏర్పాటుతో..** ఇనుము లేదా ప్లాస్టిక్‌తో తయారయ్యే ఈ స్టేక్స్ పొడవుగా ఉండి చివరలో రింగ్ ఉంటుంది. అవుట్‌డోర్ క్రోటన్స్, లిల్లీజాతి మొక్కలు, ఇండోర్ స్నేక్ ప్లాంట్ వంటివి నిటారుగా పెరగడానికి ఇవి సాయపడతాయి. మొక్క చివర్లో పూసే పూల కంకులు, చిగుర్లను స్టేక్‌కు చివర ఉన్న రింగ్‌లో సర్దితే పక్కకు వాలవు. అవసరమైనప్పుడు దీని పొడవును పెంచుకోవచ్చు కూడా. అలా మొక్క ఎదిగేకొద్దీ ఇది సాయపడుతుంది. అలాగే తీగజాతి పూలమొక్కలు తొట్టె నుంచి ఒకే ఎత్తులో పెరిగేలా చేయడానికి కంచెలా ఉండే స్టాండులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. దీంతో పూలతోపాటు మొక్క దీని లోపలే పెరుగుతూ చూడముచ్చటగా ఉంటుంది. ఇదేరకమైన స్టేక్స్‌ను టొమాటో మొక్కను పెంచుతున్న తొట్టెకూ అమర్చొచ్చు.



**ఇండోర్‌లో...** మనీప్లాంట్ వంటి ఇండోర్ మొక్కలకు ఆసరా ఇవ్వడానికి ఇనుము, ప్లాస్టిక్ లేదా వెదురుతో తయారయ్యే స్టేక్స్ వస్తున్నాయి. గుండ్రని, జిగ్‌జాగ్, తేనెపట్టు తదితర డిజైన్లలో ఉంటాయివి. ఈటిని తొట్టెలో గుచ్చి మొక్క తీగలను అనుసంధానం చేస్తే చాలు. మొక్క అందంగా అల్లుకుంటూ పెరుగుతుంది. దాని ఎదుగుదలా సరైన రీతిలో సాగుతుంది. అలాగే పెద్ద పెద్ద ఆకులున్న క్రోటన్ మొక్కకు కాండాలవద్ద గుండ్రని రింగ్‌లాంటిది అమర్చొచ్చు. దీనివల్ల ఆకులన్నీ దగ్గరగా ఉండి చక్కగా పెరుగుతాయి. ఇండోర్‌ప్లాంట్స్‌లో తీగజాతి





మొక్కలను గోడపై అందంగా పెంచడానికి బ్రాస్ చెయిన్ దొరుకుతోంది. గది గోడలకు పైనుంచి ఈ గొలుసును వేలాడదీసి, దీనికి మొక్కను అటాచ్ చేస్తే చాలు. ఇంట్లో కావాల్సినచోట మొక్క అందంగా పాకుతుంది. వీటితోపాటు మెటల్ ప్లాంట్ ట్రెల్లీస్ ఇప్పుడు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. గులాబీ, మల్లె, మనీప్లాంట్, టొమాటో వంటి మొక్కలన్నింటికీ, వీటిని ఉపయోగించుకోవచ్చు.

# కొత్తిమీరలో ఎన్నో సుగుణాలు ..

**కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు. ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎందులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికి మంచిదే. కొత్తిమీర తినడం వల్ల ఎన్ని లాభాలు చేకూరతాయో తెలుసుకుందాం.**

కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం,



మెగ్నీషియం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని ఎ-విటమిన్ కళ్లకు మేలుచేస్తే, సి-విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇ-విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఓస్టియోపొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తవు. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్లజబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు కాలేయానికి, ఊపరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీనివల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరుపును రాన్వివు. క్యాన్సర్‌ను మాత్రం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తరచూ తిందాం, ఆరోగ్యంగా ఉందాం.

## పారేయక.. ఫ్యాషన్ చేద్దాం !

ఆన్‌లైన్ ఆకట్టుకు నేలా డ్రెస్ కనిపిస్తే చాలు. క్లాత్ మార్కెట్‌కి వెళ్లి ఆ వస్త్రాన్ని వెతికేయడం.. అలాంటి తరహాదే సొంతంగా డిజైన్ చేయించుకోవడం.. ఈ తరం అమ్మాయిలు అనుసరిస్తున్న మార్గమే ఇది! మన కొలతలకు సరిపడా వస్త్రాన్నే తీసుకుంటాం. కానీ.. కటింగ్‌లో ఎంతోకొంత వస్త్రం మిగులుతూనే ఉంటుంది. చాలావరకూ అది అయ్యేది చెత్తపాలే! మన కొత్త డ్రెస్ మురిపెం భూమిపై ఎంత వృథాకి కారణమవుతోందో కదా! దాన్ని





తగ్గించాలన్న ఆలోచన ఉంటే దానికి మార్గం చూపే బ్యాగులే ఇవి. ఇవన్నీ వస్త్రంతో రూపొందించినవే. వీటి స్ఫూర్తితో మీరూ క్లచ్, ట్వీడ్ పర్స్, హ్యాండ్‌బ్యాడ్, బటువా.. ఇలా ఎన్నో తయారు చేయించుకోవచ్చు. వాటికి కావాల్సిన బకెల్స్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వాటిని తెచ్చుకుంటే నచ్చిన బ్యాగు సిద్ధమై పోతుంది. డ్రెస్సుకు తగ్గ మ్యాచింగ్ బ్యాగును వెతుక్కోవాల్సిన పనీ ఉండదు. ఆ మాకంత ఓపిక, సమయం ఎక్కడిదీ అంటారు. ఆన్‌లైన్‌లో భిన్న వస్త్రాలతో రూపొందించిన బ్యాగులు దొరుకుతున్నాయి. వాటిని తెచ్చుకుంటే సరి. వీటిలో చాలావరకూ మిగిలిన వస్త్రాలతో రూపొందించినవేనట! అలానూ వృథా అరికట్టొచ్చు. వస్త్రాలవి కాబట్టి ఎక్కువ కాలమూ మన్నుతాయి. ఏమంటారు?



# కన్యకా పరమేశ్వరీదేవి

వాసవీకన్యక వివాహ విషయంలో చర్చ జరుగునప్పుడు ఆమె సభాసదులను జూచి, దైవ స్వరూపులైన తండ్రులారా! ప్రియసోదరులారా! వివాహ విషయమున వ్యక్తికి గల స్వాతంత్ర్యమును హరించు అధికారం ఎవ్వరికిని లేదు. నా హృదయము పరాంబిక పాదార్చనకు సమర్పితము. నేను వివాహమనే వాంఛించుటలేదు. బ్రహ్మచారిణిగ నుండుటకు నిశ్చయించుకొన్న దానను, అని పలికినది. దీన్ని బట్టి చూస్తే చాలామంది అనుకునేట్టు విష్ణువర్ధన మహారాజు క్షత్రియుడు కాబట్టి, తాను వైశ్యకులానికి చెందినది కాబట్టి ఆయనను వివాహము చేసుకోవటానికి ఆమె నిరాకరించలేదు. కులాన్ని పరిగణించి వారి వివాహానికి ఇతరులు అభ్యంతరం తెలిపి ఉండవచ్చు కానీ వాసవి తిరస్కరించినది వివాహాన్నే గానీ కులాన్ని కాదు. ఒక వేళ ఏదీ ఒక వైశ్యుడే ముందుకు వచ్చి నిన్ను వివాహము చేసికొంటానని వాసవితో చెప్పి ఉంటే కూడా ఆమె తిరస్కరించి ఉండేది. సాక్షాత్తు ఆదిపరాశక్తే వాసవి కాబట్టి ఆమెకు కుల, మత భేదాలుంటా యనుకోవటంలో వ్యక్తి స్వేచ్ఛను హరించే అధికారము ఎవరికీ లేదన్నది వాసవీదేవి అభిప్రాయము. దాని గమనించాలి. బలాత్కారముగా వాసవిని తీసుకెళ్ళి వివాహమాడుతానని విష్ణువర్ధన మహారాజు చెప్పి పంపితే ఆ రాజుతో తలపడి యుద్ధం చేయటానికి సిద్ధపడ్డారు ఆమె సోదరుడు విరూపాక్షుడు, మరి కొందరు యువకులు వాసవీ కన్యక వారితో ఆర్యులారా! దుష్టత్వమును శిక్షించు నెపముతో యుద్ధములను వరించి దారుణ మారణ కాండలు జరిపి ప్రపంచమున ఈర్ష్యా ద్వేషములను భయంకర రక్త దాహమును పెంచిరేకాని యుద్ధోన్మాదులు యిప్పటివరకు సాధించిన ఫలితము లేమియున్నవి? ఒక్కరి స్వార్థమునకై లెక్కకు మికినకలియైన వారు బలియై పోవుట, ఎక్కడ చూచినను భీతి, అశాంతి ఆక్రందనలు నిండి పోవుటయే కదా. ఏ విజేతయైనను విగత జీవులైన సైనికులను మరలా నబ్రతికించగలడా? నా రక్షణకై రణము జరుగుటకు నేను అంగీకరింపను. శాంత్య హింసలకు ఆలవాటమైన వైశ్యజాతికి యీ దారణ రణాసక్తి వాంఛనీయ ముకాదు. మీరందరుశాంతింపుడు అని గంభీరముగా పలికెను.

ఆధ్యాత్మికం

**రాచమడుగు శ్రీనివాసులు**

# పాలక్ కట్‌లెట్ ..

రోజూ చేసే మామూలు వంటలతో పాటు కొన్నిసార్లు వంటల ప్రోగ్రాములు చూసి. కొన్ని మార్పులతో ప్రయోగాలు చేస్తుంటాను. అలా పాలక్ కట్‌లెట్ ప్రయత్నించాను. మా వాళ్లందరికీ చాలా నచ్చింది. ఎలా చేయాలంటే.. ముందుగా పాలకూర, కొత్తిమీర ఒక్కో కట్ట చొప్పున తీసుకుని.. కడిగి, తరగాలి. ఒక పాత్రలో కప్పున్నర శనగపిండి, అర కప్పు బియ్యప్పిండి, తగినంత



ఉప్పు వేసి.. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ.. ఉండలు కట్టకుండా పకోడీ పిండిలా కలపాలి. అందులో పావు చెంచా గరం మసాలా, అర చెంచా పసుపు, ఒక చెంచా కారం, ఇంకో చెంచా ధనియాల పొడి, రెండు స్పూన్ల నువ్వులు వేసి బాగా కలిపి.. పక్కనుంచుకోవాలి.కడాయి అయితే పిండి అడుగంటుతుంది కనుక నాన్‌స్టికన ప్యాన్‌లో రెండు చెంచాల నూనె కాగనిచ్చి. నావు చెంచా ఇంగువ, చెంచా జీలకర్ర, చెంచా పచ్చిమర్చి ముద్ర వేసి వేయించాలి. అవి దోరగా వేగి..కమ్మటి వాసన వస్తున్నప్పుడు పాలకూర, కొత్తిమీర తరుగు వేయాలి. వాటిలో ఉన్న చెమ్మ ఇంకిపోయి.. పచ్చివాసన పోయే వరకూ వేగనివ్వాలి. అందులో శనగపిండిని జతచేసి కలియతిప్పుతూ వేయించాలి. చక్కగా వేగిందనుకున్నాక.. దించేయాలి. ఈ మిశ్రమాన్ని నేతితో గ్రీస్ చేసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. పైన కొన్ని నువ్వులు, కాసిని చిల్లీ ఫ్లేక్స్ చల్లి.. నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి. చల్లారిన తర్వాత తింటుంటే. అద్భుతం అనకుండా ఉండలేరు.




## ప్రక్షాళన దిశగా పాక్

### వరల్డ్‌కప్ ఘోర ప్రదర్శనతో జట్టులో మార్పులు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024లో ఘోర ప్రదర్శనతో తీవ్ర అవమానాల పాలైన పాకిస్థాన్ జట్టుకు ఇప్పుడు మరో ఎదురు దెబ్బ ఎదురైంది. పాకిస్థాన్ క్రికెట్ జట్టును ప్రక్షాళన చేసే దిశగా పాక్ క్రికెట్ బోర్డు అడుగులు వేస్తోంది. ఇప్పటిక తమ జట్టు చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్, సెలక్టర్ అబ్దుల్ రజాక్‌పై వేటు వేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తదుపరి ఇప్పుడు జట్టు కెప్పెన్సీ మార్పుపై దృష్టి కేంద్రీకరించింది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు పాకిస్థాన్ జట్టు పగ్గాలను తిరిగి చేపట్టిన బాబర్ అజాం, మరోసారి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీలో జట్టును విజయవంతంగా నడిపించడంలో విఫల్యం చెందాడు. ఈ మెగా టోర్నీ గ్రూప్ స్టేజిలోనే పాక్ ఇంటి ముఖం పట్టింది. ఈ క్రమంలో బాబర్‌ను పాక్ కెప్టెన్సీ నుండి తప్పించాలని పాక్ దేశ మాజీ క్రికెటర్ల నుండి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ జాబితాలోకి తాజాగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సల్మాన్ ఒట్ చేరాడు. పరిమితి ఓవర్లలో పాకిస్థాన్ కెప్టెన్సీ స్టార్ బ్యాటర్ షాన్ మసూద్‌కు అప్పగించాలని ఒట్ ఆదేశ క్రికెట్ బోర్డుకు సూచించాడు కాగా మసూద్ ప్రస్తుతం టెస్టుల్లో పాక్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.

మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ కాస్త గందరగోళంలో కొట్టుమిట్లాడుతోంది. జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నప్పటకీ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నారు. బాబర్‌కు కెప్టెన్సీ స్కిల్స్ పెద్దగా లేవు. ఫీల్డ్‌లో వ్యూహాలు రచించడంలో తరచూ విఫలమవుతున్నాడు. పాకిస్థాన్ తిరిగి విన్నింగ్ ట్రాక్‌లోకి రావాలంటే జట్టు కెప్టెన్సీని మార్చడం ఒక్కటే మార్గమని చెబుతున్నారు.

# పతకాల వేటలో భారత్ రెజ్లర్స్

### ఒలింపిక్స్ 2008 నుండి పతకాల సందడి

**ఢిల్లీ:** త్వరలో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో రెజర్లు పతకాలను సాధించి పెడతారనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి కూడా మనకు రెజ్లింగ్స్‌తో కచ్చితంగా మెడల్స్ వస్తాయనే భారీ అంచనాలున్న క్రీడల్లో ఒకటిగా ఉంది. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో అమన్ సెహ్రావత్, వినేశ్ ఫోగట్, అంతిమ్ ఫంగల్, అన్షు మాలిక్, నిషా దహియా, రీతికా హుడాతో కూడిన ఆరుగురు రెజ్లర్లు పతకం సాధనకై పట్టుదలతో ఉన్నారు. మరోవైపు గత రెండేళ్లుగా భారత్ రెజ్లింగ్‌లో జరిగిన రచ్చ రెజ్లర్లకు మానసికంగా దెబ్బతీసిన నేపథ్యంలో బాక్సర్లు పతకాలను ఎంత వరకూ సాధిస్తారనేదానిపై ఒకింత అనుమానాలు కూడా ఉన్నాయి. ఇక ఈ ఒపింక్స్‌లో భారత్ నుండి కోటా దక్కించుకున్న ఏకైక పురుష రెజ్లర్ అమన్ సెహ్రావత్ 50 కిలోల ఫ్రిస్టయిల్ విభాగంలో బరిలోకి దిగుతున్నాడు. గత ఒలింపిక్స్ మెడలిస్ట్ రవి దహియా స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు. సామర్థ్యం, ఓర్పు కలిగిన అమన్ ఆరు నిముషాల పాటు బౌట్‌లో నిలిచాడంటే అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు. అయితే వ్యూహాల అమలు, టెక్నిక్‌లో లోపంతో కాస్త ఇబ్బంది ఎదుర్కొంటుంటాడు. అలాగే భారత్ అత్యుత్తమ రెజ్లరలలో ఒకరిగా ఉండే వినేశ్ ఫోగట్ బలం ఆమె డిఫెన్స్‌తో పాటు, అంతే సమానంగా దూకుడుగా విరుచుకుపడే తత్వం ఉంది. ఈ ఏడాది ఆమె ఆశర్యకంగా తన బరువు విభాగాన్ని 53 కిలోల నుండి 50 కిలోలకు కుదించుకుంది. ఇది ఆమెకు పెద్ద సవాల్. గత ఏడాది రెజ్లర్ల పోరాటాన్ని ముందుండి నడిపించిన ఫోగట్‌కు తన కెరీర్ ముగింపు దశకు చేరుకుందన్న వార్తలు వినిపించినా, తర్వాత తనకు తాను మెరుగుపరచుకుని ఒలింపిక్స్ కోసం సిద్ధమైంది. అలాగే అన్షు మాలిక్ విషయానికి వస్తే జూనియర్ స్థాయిలో సంచలన విజయాలతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన తర్వాత దానిన్ని కొనసాగించ లేకపోయింది. గాయాలు ఆమెను తరచూ వేధించాయి. బౌట్ మొదలవగానే ప్రత్యర్థులపై దూకుడుగా అటాక్ చేయడం అన్షు బలం. అయితే ఒలింపిక్స్‌కు ముందే ఆమె భుజం గాయంతో బాధపడినట్లు ప్రచారం జరిగినా దాన్ని కొట్టిపారేసింది. ఇక ఫైర్ బ్రాండ్ రెజ్లర్‌గా గుర్తింపు దక్కించుకున్న యువ చిచ్చర పిడుగు అంతిమ్ ఫంగల్ భారత్ నుండి పారిస్ కోటా దక్కించుకున్న తలి రెజ్లర్. అంతిమ్ అతి పెద్ద బలం చుకుకుదనం,



ప్రత్యర్థుల పట్టు నుండి తేలికగా తప్పించుకోవడం, సహజ లక్షణమైన దూకుడు. అయితే గాయం కారణంగా ఆమె ఆసియా క్రీడలతో పాటు, గత ఏడాది ముగిసిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొన లేదు. అలాగే అంచనాలు లేకున్నా నిషా దహియా పారిస్ బెర్తును దక్కించుకుంది. నిషా దూకుడైన ఆట శైలికి పెట్టింది పేరు. బౌట్‌లో బెరుకు లేకుండా ఉండటం కలిసొచ్చిన అంశం.

అయితే భారీ ఈవెంట్స్‌లో మాత్రం నిలకడగా రాణించ లేకపోవడం బలహీనతగా చెప్పవచ్చు. బౌట్ మొదలైనప్పుడు దూకుడుగా ఉండే నిషా ఆ తర్వాత పట్టు కోల్పోతూ గతంలో చాలా మ్యాచ్‌లను చేజార్చుకుంది. బౌట్ చిరికి చేరుకునే సమయానికి ప్రత్యర్థికి పాయింట్లు సమర్పించుకుంటుంది. కాగా ప్రత్యర్థుల ఎత్తును చిత్తు చేస్తూ వారిని ఓడించడం మరో రెజ్లర్ రితికా హుడాకు వెన్నతో పెట్టిన విద్య. అనుభవజ్ఞులైన రెజ్లర్లను సైతం తన పట్టులో బంధిచేస్తుంది. పవర్, టెక్నిక్స్ పుష్కలంగా ఉన్న రితికాకు బౌట్ చివరి నిముషాల్లో పాయింట్లు సాధించే అలవాటు ఉంది.

# ప్రారంభానికి ముందే పారిస్ ఒలింపిక్స్ పోటీలు

**ఢిల్లీ:** ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్-2024లో సత్తా చాటేదుకు భారత్ సిద్ధమైంది. టోక్యో 2020 ఒలింపిక్స్‌తో పోలిస్తే ఈ సారి భారత్ మరిన్ని ఎక్కువ పతకాలను సాధిస్తుందనే ఆశాభావంతో ఉంది. టోక్యో 2020లో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా స్వర్ణం సహా ఏడు పతకాలతో భారత్ చారిత్రాత్మక మైలు రాయిని సాధించింది. ఇక భారత్ తరపున 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ పోటీల షెడ్యూల్‌ను తాజాగా ప్రకటించింది. ఈ నెల 26న అధికారికంగా ఒలింపిక్స్ ప్రారంభం కానున్నప్పటికీ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్లలో అర్చర్లు పోటీ పడటంతో భారత్ పోరు ఒక రోజు ముందుగానే ప్రారంభం కానుంది. ఈ నెల 25న అర్చరీ విభాగంలో మహిళ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్, పురుషుల వ్యక్తిగత ర్యాకింగ్ రౌండ్ ప్రారంభం కానుంది. 26వ తేదీన పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు, 27న హాకీలో భారత్-న్యూజిలాండ్ మధ్య పోటీ, అలాగే బ్యాడ్మింటన్‌లో పురుషుల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, పురుషుల డబుల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల డబుల్స్ గ్రూప్ స్టేజ్, బాక్సింగ్‌లో ప్రిలిమ్స రౌండ్ ఆఫ్ 32 రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్స హిట్స్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫై, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మోడల్ మ్యాచ్‌లు, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫై, టేబుల్ టెన్నిస్‌లో పురుషుల, మహిళల సింగిల్స్ ప్రిలిమ్స్, రౌండ్ ఆఫ్ 64 టెన్నిస్-1 రౌండ్ మ్యాచ్‌లు-పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, 28వ తేదీన అర్చరీలో మహిళల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ, రోయింగ్‌లో పురుషుల సింగిల్ స్కల్స్ పెవెచేజ్ రౌండ్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఉమెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల ఫైనల్, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఉమెన్స్ ఫైనల్, స్విమ్మింగ్‌లో పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ హీట్స్, పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ సెమీ ఫైనల్, మహిళల 200 మీటర్ల ప్రిస్టైల్ హీట్స్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ సెమీ ఫైనల్, ఈనెల 29వ తేదీన అర్చరీ పురుషుల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ ఇలా అగస్టు 11వ తేదీ వరకూ వివిధ పోటీల్లో భారత్ పాల్గొన నుంది.





### ఐసిసి ఉమెన్స్ టి 20ల్లో..

## హర్మన్ ప్రీత్, షెఫాలి మెరుగైన ర్యాంకింగ్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ 20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, ఓపెనర్ షెఫాలీ వర్మ ర్యాంకులు మరింత మెరుగయ్యాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ టీ 20 ర్యాంకింగ్స్‌లో హర్మన్ ప్రీత్ 12వ స్థానానికి, షెఫాలీ వర్మ 15వ స్థానానికి చేరుకుంది. హర్మన్ ప్రీత్ కౌర్ 613 రేటింగ్ పాయింట్లు ఉండగా, మూడు స్థానాలు ఎగబాకి 12వ స్థానానికి చేరుకుంది. షెఫాలీ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 605 రేటింగ్ పాయింట్లతో 15వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కేర్, ఇంగ్లండ్‌కు చెందిన డానీ వ్యాట్‌లతో కలిసి షెఫాలీ 15వ స్థానంలో ఉంది. ఇక టీమిండియా మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన 5వ స్థానంలో కొనసాగుతోంది. టాప్-10 ర్యాంకుల్లో కేవలం టీమిండియా క్రీడాకారిణుల్లో స్మృతి మంధాన ఉన్నది. బౌలర్ల జాబితాలో వెటరన్ దీప్తి శర్మ 3వ స్థానంలో కొనసాగుతోంది. రాధా యాదవ్ 8 స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి, పూజా వస్త్రాకర్ 6 స్థానాలు ఎగబాకి 23వ ర్యాంక్‌కు, శ్రేయాంక పాటిల్ 9 స్థానాలు ఎగబాకి 60వ ర్యాంక్‌కు చేరుకున్నది. ఇక ఇంగ్లండ్ స్పిన్నర్ సారా గ్లైన్ 768 పాయింట్లతో కెరీర్‌లో 2వ స్థానంలో ఉంది.

## వరల్డ్ కప్‌కు ఇంగ్లండ్ మహిళా టీమ్ రెడీ

### న్యూజిలాండ్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లిషు జట్టు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా క్రికెట్‌జట్టు దుమ్ము రేపింది. సొంతగడ్డపై ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ఐదో టీ 20లోనూ విజయం సాధించింది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. తద్వారా 5-0తో వైట్ వాష్ చేసి ఇంగ్లండ్ సత్తా చాటింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆఖరి టీ20లో టాస్‌గెలిచిన న్యూజిలాండ్ మహిళా జట్టు తొలుత బౌలింగ్ చేసింది. పర్యాటక జట్టు అహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. హీదర్ నైట్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ 31 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన కారణంగా ఈ మేరకు స్కోరు చేయగలిగింది. మిగిలిన వాళ్లలో ఇలిస్ కాప్సీ 25 పరుగులు, చార్లీ డీన్ 24 పరుగులతో రాణించారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్‌కు శుభారంభం లభించ లేదు ఓపెనర్లు సుజీ బేట్స 16 పరుగులు, జార్జియా ప్లిమర్ 8 పరుగులు చేసి విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ అమేలియా కెర్ 42 పరుగుల ఇన్నింగ్స్‌తో చక్కదిద్దగా, బ్రూక్ హాలిడే 25 పరుగులతో ఆమెకు సహకారం అందించింది. అయితే మిగిలిన వాళ్లెవరూ బ్యాట్ ఝుళిపించ లేకపోయారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులకే పరిమితమైన న్యూజిలాండ్ జట్టు ఇంగ్లండ్ చేతిలో ఓడి క్వీన్‌స్వీప్‌నకు గురైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, సారా గ్లెన్ ప్లేయర్ ఆఫన ది సిరీస్ అవార్డును అందుకుంది. కాగా ఈ ఏడాది అక్టోబరు నెలలో బంగ్లాదేశ్ వేదికగా ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వుమెన్స్ టీ 20 వరల్డ్ కప్-2024 జరగనుంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌పై ఇలాంటి విజయం తమకు మంచి బూస్ట్‌ను ఇచ్చిందిన ఇంగ్లండ్ జట్టు భావిస్తున్నట్లు ఈ సందర్భంగా కెప్టెన్ నైట్ పేర్కొంది. మెగా టోర్నీకి ముందు అజేయంగా నిలవాలని భావించామని, దూకుడైన ఆటతో ఆ కలను నెరవేర్చుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్‌కు సన్నాహకాల్లో భాగంగా ముందుగా తాము అబుదాబికి వెళతామని, అక్కడి నుండి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు పేర్కొంది. కాగా గత నెల 26వ తేదీన ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ మహిళా జట్టు వన్డే సిరీస్‌ను కూడా 0-3తో ఆతిధ్య జట్టుకు కోల్పోయింది. అక్కడా కూడా వైట్‌వాష్ ఎదుర్కొంది.

# తగ్గనున్న కీలక వడ్డీరేట్లు!

**వాషింగ్టన్, జులై 18:** బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆగస్టు 1న బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కీలక వడ్డీరేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రెండు శాతం దరిదాపుల్లో స్థిరంగా ఉంటున్న నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 2021 జులైలో బ్రిటన్‌లో చివరిసారిగా ద్రవ్యోల్బణం రెండుశాతంగా నమోదైంది. కానీ క్రమంగా అది పెరుగుతూ 2022 నాటికి 11 శాతానికి చేరింది. దాంతో కీలక వడ్డీరేట్లను పెంచుతూ వచ్చారు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో క్రూడాయిల్ ధర పెరగడంతో వడ్డీరేట్లలో మార్పులు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ఖర్చులూ అధికమయ్యాయి. అయితే కొంతకాలం నుంచి క్రమంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతూ వస్తోంది. ప్రస్తుతం బ్రిటన్ ద్రవ్యోల్బణం 2శాతానికి దరిదాపుల్లోకి రావడంతో ఆగస్టు 1న వడ్డీరేట్లను తగ్గిస్తారని నిపుణులు భావిస్తున్నారు. బ్రిటన్‌లో 5.25శాతం వడ్డీరేటు ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు చైర్మన్ జెరోమ్ ఫావెల్ మీడియాతో మాట్లాడుతూ, యుఎస్‌లో కీలకవడ్డీరేట్లను పెంచే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. అయితే తగ్గిస్తారా? అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వడ్డీ రేట్లను తగ్గించాలంటే మరికొన్ని నివేదికలు అవసరమన్నారు. జులైలో 30-31న జరిగే ఫెడ్ సమావేశంలో దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని మార్కెట్ భావిస్తుంది.



# తెలంగాణలో విన్‌ఫాస్ట్ కంపెనీ పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, జులై 18:** తెలంగాణలో పెట్టుబడులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. అనేక సంస్థలతో చర్చలు జరుపుతోంది. సిఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ పర్యటన సందర్భంగా పలు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. ఆ తర్వాత కూడా చాలా కంపెనీలతో ప్రభుత్వం చర్యలు జరుపుతోంది. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆసక్తి చూపుతోంది. బుధవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో విన్‌ఫాస్ట్ కంపెనీ భారత సిఇఒ ఫామ్ సాన్హ చౌ నేతృత్వం లోని ప్రతినిధుల బృందం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశం అయింది. హైదరాబాద్‌లో పెట్టుబడులపై వారు చర్చించారు. ప్రభుత్వ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, అర్బన్ మొబిలిటీలో సొల్యూషన్స్, భవిష్యత్‌లో నగరాల అభివృద్ధిపై మంత్రి వారితో మాట్లాడినట్లు తెలిసింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని శ్రీధర్ బాబు అన్నారు. వచ్చే 15 యేళ్లలో తెలంగాణ జనాభాలో సగం జనాభాకు హైదరాబాద్ నిలయంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేయడా నికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశ్వ సనీయమైన భాగస్వాముల కోసం చూస్తున్నట్లు చెప్పారు. తాము హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు విన్‌ఫాస్ట్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. విన్‌ఫాస్ట్ ఇటీవలే తమిళనాడు లో ఎలక్ట్రిక్‌వాహనాల ఉత్పత్తి సంస్థను రూ.4వేల కోట్ల పెట్టుబడులతో ప్రారంభించిన విషయం విదితమే. తదుపరి విస్తరణలో భాగంగా తెలంగాణపై సంస్థ దృష్టిసా రించింది.



# 'నజారా'కు రూ.1,120 కోట్ల నోటీసులు!

**ముంబై, జులై 18:** ఇప్పటికే జిఎస్‌టి విధింపుతో గేమింగ్ కంపెనీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా నజారా టెక్నాలజీస్ కంపెనీకి చెందిన రెండు అనుబంధ సంస్థలు నోటీసులు అందుకున్నాయి. రూ.1,120 కోట్ల జిఎస్‌టి బకాయిల చెల్లింపునకు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జిఎస్‌టి డిమాండ్ నోటీసును స్వీకరించడం గురించి కంపెనీ తెలియ చేసింది. తమ రెండు అనుబంధ సంస్థలైన ఓపెన్ ప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హలాప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమి టెడ్‌లకు ఈ నోటీసు అందిందని కంపెనీ తెలిపింది. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇతో రెగ్యులేటరీ ఫైలింగ్‌లలో, కంపెనీ తన అనుబంధ సంస్థ ఓపెన్‌ప్లే టెక్నాలజీస్ 2017-18 నుంచి 2022-23 కాలానికి సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, కోల్‌కతా నుంచి 845.72 కోట్ల రూపా యల జిఎస్‌టి రీఫండ్‌ను అందుకుంది. కంపెనీకి చెందిన ఇతర అనుబంధ సంస్థ హాలాప్లే టెక్నాలజీస్ కూడా అదే కాలానికి రూ.274.21 కోట్ల జిఎస్‌టి బకాయిల కోసం కోల్‌కతాలోని జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ నుంచి నోటీసును అందుకుంది. రెండు అనుబంధ సంస్థలు తమ న్యాయ సలహాదారులు, పన్ను సలహాదారులతో భవిష్యత్తు చర్యలకు సంబంధించి నోటీసుపై చర్చిస్తున్నాయని కంపెనీ తన బిఎస్‌ఇ ఫైలింగ్‌లో తెలిపింది.




# ఆర్థికవృద్ధికి మేక్ ఇన్ ఇండియా..

**న్యూఢిల్లీ, జులై 18:** అంతర్జాతీయ వేదికపై భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మేక్ ఇన్ ఇండియా చొరవ అనన్య సామన్యమని, ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. స్థానిక ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎలా ప్రభావం చూపుతున్నాయో అని చెప్పే విషయాన్ని మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దీనిని మోడీ రీ పోస్ట్ చేశారు. మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో ఫోటో షేర్ చేస్తూ, లోకల్ క్రాఫ్ట్ నుంచి గ్లోబల్ ఇంపాక్ట్ వరకు మేడ్ ఇన్ ఇండియా సక్సెస్ స్టోరీ అని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఉత్పత్తులు అద్భుతమైన ఆదరణ పొందుతున్నాయి. సైకిల్స్ నుంచి డిజిటల్ చెల్లింపుల వరకు ఇండియా వేగంగా దూసుకెళ్తోంది అంటూ ట్వీట్ చేసింది. మేక్ ఇన్ ఇండియా అనేది భారతదేశంలో ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి, సమీకరించడానికి పెట్టుబడులను ప్రోత్సహించడానికి కంపెనీలను రూపొందించడానికి, ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే ప్రారంభమైన ఓ చొరవ. ఈ కార్యక్రమం ఉద్యోగ కల్ప, నైపుణ్య పెరుగుదల కోసం 25 ఆర్థిక రంగాలను లక్ష్యంగా చేసుకుంది. అంతే కాకుండా భారతదేశాన్ని ప్రపంచ రూపకల్పన, ఉత్పత్తుల ఎగుమతులకు కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రారంభమైంది. 2014లో ప్రారంభమైన మేక్ ఇన్ ఇండియా తయారీ రంగం వృద్ధిరేటును సంవత్సరానికి 12 శాతం నుంచి 14శాతానికి పెంచడం. 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో మిలియన్ల అదనపు ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడం వంటి వాటిని లక్ష్యంగా పెట్టుకుంది. అనుకున్న విధంగానే తయారీ రంగంలో భారత్‌వేగంగా దూసుకుపోతోంది. దీన్ని మోడీ ప్రశంసించారు. ఒకప్పుడు ఇండియా 80శాతం మొబైల్ ఫోన్లను ఇతర దేశాల నుంచి దిగుతి చేసుకునేది. ఇప్పుడు 99.9శాతం మన దేశంలోనే తయారవుతున్నాయి. యూకే, ఆస్ట్రేలియా, ఇటలీ, సౌత్ ఆఫ్రికా మొదలైన దేశాలకు మేడ్ ఇన్ ఇండియా ఫోన్స్ ఎగుమతి అవుతున్నాయి. రక్షణ రంగాలకు సంబంధించిన ఉత్పత్తులు, స్పేస్, ఎలక్ట్రిక్ వెహికల్ సెక్టార్, సెమీ కండక్టర్ మొదలైన రంగాలలో గణనీయమైన పెట్టుబడులు సమకూరుతున్నాయి. బీహార్ రాష్ట్రంలో తయారైన బూట్లు, రష్యన్ ఆర్మీ ఉపయోగిస్తోంది. ఇది కూడా మేక్ ఇన్ ఇండియా చొరవతో భాగమే. గతేడాది బీహార్ ఏకంగా 10 లక్షల కంటే ఎక్కువ జతల బూట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.